whether the Government propose to direct the authorities to give preference in the selection of seats in the Teachers' Training Schools, to the candidates who are working as untrained teachers in the Andhra area ?

Sri P V. G Raju :- There is no such proposals; but untrained teachers already in service are generally given preference over fresh candidates in the matter of selection for training in Teachers' Training Schools.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ట్రయినింగ్ పొందకుండా టీచర్స్‌గా పని చేస్తున్నవారికి ట్రయినింగ్ స్కూల్స్‌లో సీట్స్ ఇచ్చే విషయంలో ప్రిఫరెన్స్ చూపటంలేదు. ప్రిఫరెన్స్ చూపిస్తారా?

Shri P V G Raju —I do not know what the hon Member is trying to say. I have made a categorical statement and the hon. Member is in agreement with my statement. Therefore, there is no question of any supplementary

(శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో ట్రయినింగ్ పొందని వారికి టీచర్ జాబ్స్ ఇవ్వటంలేదు. కనీసం ట్రయినింగ్ పొంది—శిక్షణ వారికైనా టీచర్ ఉద్యోగాలు ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

Shri P. V. G Raju —I will have to read out the answer to the question The question is whether the Government propose to direct the authorities to give preference in the selection of seats in the Teachers' Training Schools to the candidates who are working as untrained teachers in the Andhra area, which is a very general question to which I have answered there is no such proposal, but untrained teachers already in service are generally given preference over fresh candidates in the matter of selection for training in Teachers' Training Schools. That means teachers who are untrained but are working are given preference in selection against the candidates who have not yet had teaching experience. That is the position.

Mr Speaker :—I am not allowing any more supplementaries to the other questions. The hon Ministers will please read the answers.

PRIMARY HEALTH CENTRE AT AMMANABROLU VILLAGE

673—

*740 Q —*Sri S Singaraih* (Ammanabrolu) —Will the hon Minister for Health and Medical be pleased to sate

(*a*) whether it is fact that Medical Officer has not been appointep in the Primary Health Centre at Ammanabrolu village, Guntur district though it is eight months since the said centre had been brought into existence and though representations have been made in this regard by a medical practitioner of this village to the Assistant Director of Medical Services on 28th October 1961, and

(*b*) if so, the action taken by the Government thereon ?

[The Minister for Revenue deputised the Minister for Health and Medical and answered the questions] N P .The Minister for Revenue (*Sri N Ramachandra Reddy*) —(*a*) The answer is in the affirmative·

(*b*) Due to acute shortage of Medical Graduates, the post could not be filled up. However the Medical Officer, P H Centre, Karisipadu was placed in full additional charge of the post of Medical Officer, P H Centre, Ammanabrolu since 15th February 1962 Recently six Medical Officers have been posted to the office of the District Medical Officer, Guntur for three weeks training and on completion of it, one of them will be posted to P. H Centre, Ammanabrolu.

DISPENSARY AT KUPPAM

674—

*1100 Q —*Sri A. P. Vajravelu Chetti* —Will the hon. Minister for Health and Medical be pleased to state

(*a*) when the dispensary at Kuppam in Chittoor district was taken over by the Government ;

(*b*) when the Government propose to take over the new hospital buildings at Kuppam, and

(*c*) whether the Government propose to make the Government dispensary at Kuppam a full-fledged Government hospital during 1962-63 ?

Sri N. Ramachandra Reddy –(*a*) The dispensary at Kuppam in Chittoor district was provincialised and taken over by Government on 1st May 1960 ;

(*b*) An operation theatre and two wards have been constructed by the Kuppam Hospital Development Committee. No reqeuest has yet been received for taking them over by Government ;

(*c*) The matter is under consideration.

APPOINTMENT OF ADVOACTES AS MUNICIPAL PROSECUTORS

675—

*1320 Q.—*Sri G C. Kondaiah* —Will the hon. Minister for Health and Medical be pleased to state:

(*a*) whether the Government propose to appoint advocates as municipal prosecutors for effective implementation of the provisions contained in the Prevention of Food Adulteration Act and other Municipal Acts in all municipalities; and

(*b*) whether the Government propose to establish the testing laboratories in all municiplities to test the food articles and to find out the percentage of adulteration?

Sri N. Ramachandra Reddy (*a*) No.

(*b*) No.

NEW BUILDINGS FOR THE GOVERNMENT HOSPITAL AT NELLORE

676—

*1567 Q.—*Sri S Vemayya* —Will the hon. Minister for Health and Medical be pleased to state·

(*a*) whether the scheme for constructing a new building for the Government hospital at Nellore has been sanctioned; and

(*b*) if so, when the said work will be taken up?

Sri N. Ramachandra Reddy:—(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

ENHANCEMENT OF WAGES TO THE WORKERS OF CERAMIC FACTORY, GUDUR.

677—

*1159 Q.—*Sri S. Vemayya*:-Will the hon. Minister for Industries be pleased to state:

(*a*) whether the Government are in receipt of the memorandum dated 2-5-1962 from the Ceramic workers of Gudur, Nellore district regarding the enhancement of their wages; and

(*b*) if so, the action taken thereon?

The Minister for Industries (*Sri M.N. Lakshminarasayya*):-(*a*) Yes, Sir.

(*b*) Necessary action has been taken by the Government on some of the demands and some are under examination.

ANDHRA PRADESH GOVERNMENT PRESS EMPLOYEES' UNION

678—

*1230 Q —*Sarvasri Tenneti Viswanatham and Vavilala Gopalakrishnaiah* —Will the hon. Minister for Industries be pleased to state:

(*a*) whether the Andhra Pradesh Government Press Employees' Union presented a petition to the Chief Minister on 21-4-1962; and

(*b*) if so, what are the chief requests made by them; and

(*c*) the action taken by the Government on the same?

Sri M N. Lakshminarasayya —(*a*) Yes, Sir.

(*b*) The requests are.

1 To grant shift allowance

2. Expediting of Integration of services

3. Revision of pay scales

4. To take speedy steps for re-organisation of press

5. To undertake Industrial Housing Scheme for workers and

6 Application of communal G O regularly

(*c*) The matter is under examination.

EXCISE CONTRACTS TO THE TAPPERS' CO-OPERATIVE SOCIETIES

679—

*1519 Q.—*Sri A. Ramachandra Reddy*:—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state:

whether the Government propose to give excise contracts to the Tappers' Co-operative Societies during 1962-63 on a fixed price instead of holding auction?

The Minister for Excise and Prohibition (*Sri M.R. Appa Rao*):— The shops which were under Tappers' Co-operative Societies last year will be continued this year subject to an increase of 6¼% in rentals.

In addition it has been decided to give 300 fresh sendhi shops to Tappers' Co-operative Societies this year. The rental in these fresh leases would be average of the last 3 years

PROTECTED WATER SUPPLY TO AMALAPURAM

680—

*1576 Q —*Sri K. Suryanarayana* [Put by Sri K. Ramachandra Reddy]: Will the hon. Minister for Municipal Administration be pleased to state;

(*a*) whether any representation has been received from Amalapuram Municipality for permission to approach the Life Insurance Corporation of India for a loan of Rs. 10 62 lakhs for implementing the protected water-supply scheme; and

(*b*) if so, the action taken thereon by the Government?

The Minister for Municipal Administration (*Sri A. Venkataramayya*) :-

(*a*) Yes, Sir;

(*b*) orders have been issued permitting the Amalapuram Municipal Council to approach the Life Insurance Corporation.

(ఎ) అవును.

(బి) అమలాపురం పురపాలక సంఘంవారికి L. I. C. వారితో సంప్రదించుటకు అనుమతించుచూ ఉత్తరువులు జారీ చేయబడినవి.

Mr. Speaker .—Question and answer are over.

BUSINESS OF THE HOUSE.

(శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి)·— Question time లో labour కు సంబంధించినవి అన్నీ చివరకు వస్తున్నాయి. ముఖ్యమైన Subject అయినప్పటికీ Supplementaries కు అవకాశం లేకుండా పోతున్నది. కనుక యిక ముందు ఏదైనా ఏర్పాటు చేస్తారా? ప్రతిసారి ఊరికే పోతున్నాయి

Mr. Speaker —They have followed some order, according to the seniority or something like that. If you avoid supplementaries in the beginning, you can put more supplementaries later. We cannot help it.

(శ్రీ డాక్టర్ ఎన్. లక్ష్మినరసయ్య.— నిజంగానే కొన్ని important questions ఆఖరులో వస్తున్నాయి. గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీగురించి వాళ్ళకు information యివ్వవలసిఉంది.

Mr. Speaker ·—If the Member is very much interested, the information can be furnished to him. So far as the House is concerned, we are following some order and we continue to follow that order.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

Rules and Amendments to the Andhra Pradesh Panchayat Samithies and Zilla Parishad Act, 1959.

The Minister for Planning and Panchayati Raj (*Dr M. Chenna Reddy*).- Mr. Speaker, Sir. I beg to lay on the Table under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithies and Zilla Parishads Act 1959, a copy of the rules and amendments made in

exercise of the powers conferred by sub-section (1) of section 69 of the said Act and notified in the following issues of the *Andhra Pradesh Gazette*:

Rules issue in G.O. Ms No. and date.	Date of the Gazette
1. G.O Ms No. 241, Planning and Local Administration Department, dated 19th February 1962.	Rules Supplement to Part I, dated 22nd March 1962.
2. G.O Ms No. 393, Planning and Local Administration Department, dated 22nd March 1962.	Rules Supplement to Part I, dated 31st May 1962.
3. G.O. Ms. No. 597, Planning and Local Administration Department, dated 1st May 1962.	Rules Supplement to Part I, dated 24th May 1962
4. G.O. Ms. No. 598, Planning and Local Administration Department, dated 1st May 1962.	Rules Supplement to Part I, dated 31st May 1962.
5. G.O. Ms. No. 636, Planning and Local Administration Department, dated 8th May 1962	Rules Supplement to Part I, dated 24th May 1962.
6. G.O Ms. No. 648, Planning and Local Administration Department, dated 11th May 1962	Rules Supplement to Part I, dated 31st May 1962
7. G O Ms No 667, Planning and Local Administration Department, dated 16th Way 1962.	Rules Supplement to Part I, dated 31st May 1962.
8 G O Ms. No 669, Planning and Local Administration Department, dated 16th May 1962.	Rules Supplement to Part I, dated 31st May 1962.

Mr Speaker. Papers laid on the Table.

GOVERNMENT BILLS

The Andhra Pradesh (Telangana Area) Gram Panchayats (Amendment) Bill, 1962

Mr. Speaker.–Now Dr. M Chenna Reddy, Minister for Planning and Panchayati Raj, will move that the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats (Amendment) Bill, 1962, as reported by the Regional Committee, be read a second time.

Dr. M. Chenna Reddy.–Mr. Speaker, Sir, I beg to move: "That the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats (Amendment)

Bill, 1962, as reported by the Regional Committee, be read a second time.

Mr. Speaker.–Motion moved

డాక్టర్ యమ్ చెన్నారెడ్డి — అధ్యక్షా, మొదటి reading సందర్భంలో చర్చలు జరిగినాయి రీజినల్ కమిటీవారు ఈ బిల్లును సంపూర్ణంగా ఆమోదించినారు. ఇది చాల చిన్నవిషయం. 1964 జులై వరకు ఆంధ్ర ప్రాంతంలో పంచాయితీకమిటీలయొక్క కాలపరిమితిని పెంచాము. తెలంగాణా Act వేరుగా ఉన్నది దానిలోకూడ ఈ సవరణచేసి మనం ఏకగ్రీవంగా అంగీకరించి రీజినల్ కమిటీకి పంపించాము. అక్కడకూడ యిది ఆమోదం పొందినది. ఇది రెండవ reading కొరకు House ఎదుట ప్రవేశపెడుతున్నాను.

Mr Speaker –The question is:

"That the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats (Amendment) Bill, 1962, as reported by the Regional Committee, be read a second time"

The motion was adopted

Clause 2

Mr. Speaker.–The question is:

That Clause 2 do stand part of the Bill.

The motion was adopted

Clause 2 was added to the Bill.

Clause 1 *and Preamble.*

Mr. Speaker –The question is

That Clause 1 and Premable do stand part of the Bill

The motion was adopted

Clause 1 and Preamble were added to the Bill

Dr. M. Chenna Reddy.–Mr Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats (Amendment) Bill, 1962, be read a third time"

Mr. Speaker –Motion moved.

(Pause)

Mr. Speaker –The question is:

That the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats (Anemdnet) Bill, 1962, be read a third time.

The motion was adopted

*THE ANDHRA PRADESH VILLAGE PANCHYATS BILL, 1962.

Dr. M Chenna Reddy :–Sir, I beg to move:

"That the Andhra Pradesh Village Panchayats Bill, 1962, be read a first time"

Mr. Speaker :–Motion moved.

డాక్టర్ యం. చెన్నా రెడ్డి:— అధ్యక్షా, గ్రామ పంచాయితీల సమన్వయ శాసనంచేయవలయుననే ఉద్దేశం రాష్ట్రప్రభుత్వానికి గత రెండు సంవత్సరాలుగా వున్నది. గత పర్యాయం శాసనసభముందు ఒక డ్రాఫ్టు బిల్లును ప్రవేశపెట్టడం, తరువాత దానిపై జాయింట్ సెలక్టుకమిటీవారు తమ నివేదికను సమర్పించడం కూడ జరిగినది; ఎన్నికలు ఒరిగి, తిరిగి శాసనసభ కొత్తగా ఏర్పాటు అయిన సందర్భంగా కొత్తగా యిప్పుడు యీ సమన్వయిపు బిల్లును ప్రవేశపెట్టవలసి వస్తున్నది. సెలక్టు కమిటీలో అన్ని విషయాలు వివరంగా చర్చించబడినవి. ఆనేక విషయాలపై నిర్ణయాలు తీసుకొనడంకూడ జరిగినది. ఇది చాలా ముఖ్యమైన సమస్యలకు సంబంధించినది. మన అవసరాలను, అనుభవాలను, దైనందినం ఎదుర్కొనే యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని అనేక మార్పులను చేసుకోవాలనే ఆలోచన యిక్కడ వున్న గౌరవసభ్యులకు వున్నదనే పంగతి ప్రభుత్వానికి తెలుసు ఇదివరకుకూడ దీనిపై వివరంగా చర్చ జరిగింది. అంతేగాక, వివిధ రాజకీయపార్టీ నాయకులతో యీ సభలోను, బయటకూడ సంప్రదించి యిప్పుడు యిది ప్రవేశపెట్టడం జరుగుతున్నదని నేను మనవిజేస్తున్నాను. అయితే, యీ సమయములోకూడ తిరిగి మళ్లీ జాయింట్ సెలెక్టు కమిటీని ఏర్పాటుచేసుకొని వివరంగా చర్చించుకుంటే మంచిదనే ఆలోచనకూడ ప్రభుత్వానికి వుండి, యిప్పుడు ప్రవేశపెడుతున్నదని, వివరాలు తిరిగి చర్చించుకునే అవకాశం సెలెక్టు కమిటీలో వున్నదని మనవిచేస్తున్నాను.

నేను యీ సందర్భములో ఎక్కువసమయము తీసుకొనదలచుకొనడంలేదు. ముఖ్యమైన వివరాలను క్లుప్తముగా తెలియజేసి వివరాలను జాగ్రత్తగా చర్చించడానికి సభముందు ప్రతిపాదిస్తాను. ఈదళలో ముఖ్యమైన కొన్ని మార్పులను మాత్రం చెబితే సరిపోతుందని నేను అనుకుంటున్నాను. 500 జనాభాకు తక్కువగాకుండా వున్నచోట ఒక పంచాయితీకమిటీ ఏర్పాటు చేసుకొవడానికి తీర్మానం చేసుకున్నాము. తెలంగాణాలో అయిదువేల నుండి పదిహేనువేల వరకు జనాభాను ప్రాతిపదికగా చేసుకొని కౌన్సిమిటీలు ఏర్పాటు చేసుకొని వ్యవహరించడం జరుగుతున్నది ఇప్పుడు యీ ఇంటిగ్రేటెడ్ బిల్లు ప్రకారం వారుకూడా పంచాయితీ కమిటీలను ఏర్పాటుచేసుకొనడానికి అవకాశం వుంటుంది. అట్లాగే కొన్ని కొన్ని ప్రాంతాలలో, ఇండస్ట్రియల్, లేబర్ ఏరియాస్‌లో, కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ వున్న ప్రాంతాలలో, పోర్ట్ రిసార్ట్స్ వున్న ప్రాంతాలలో కౌన్ సిల్స్ ఏర్పాటు చేసుకొనడానికికూడా అవకాశం కల్పించబడింది. దీనితోబాటుగా సంవత్సరానికి రెండుపర్యాయాలు గ్రామాభేషమై వివరాలన్నీ చర్చించుకొనడానికిగాను ప్రతి గ్రామములో ఒక గ్రామసభ ఏర్పాటు చేసుకొనడానికి అవకాశం కల్పించబడుతున్నది. వారు పంచాయితీ పరిపాలనను

యితర లెక్కలు మొదలగు వివరాలు పరిశీలించడానికి అవకాశముంటుంది. అంతేగాక, వీటి సభ్యత్వ సంఖ్య 7 నుండి 17 వరకు వుండవచ్చును తెలంగాణా ప్రాంతములో పంచాయితీ ఎన్నికలు సీక్రెట్ బాలట్ పద్ధతిపై జరుగుతున్నవి ఆంధ్రప్రాంతములో ఆ విధముగా కాకుండా ఓపెన్ బాలట్ పద్ధతిలో జరుగుతున్నవి అంతా కోరినచోట మాత్రము సీక్రెట్ బాలట్ పద్ధతిలో జరుగుతున్నవి యిప్పుడు అన్నిప్రాంతాలలోసీక్రెట్ బాలట్ పద్ధతిలోనే ఎన్నికలు జరుగవలయునని యిందులో ఒక సవరణచేర్చబడినది.తరువాత రిజర్వేషన్ ఆఫ్ సీట్స్ విషయమున్నది.ఏ గ్రామములోనయినా షెడ్యూల్సు కులాలు,షెడ్యూల్సు ట్రైబ్స్ సంఖ్య యాభైకు మించివుంటేఅక్కడ రిజర్వేషన్ ఏర్పాటు చేయవచ్చునన్నాము అట్లాగే స్త్రీలకొరకు కూడ కనీసం ఏడుగురు సభ్యులు వుంటే అందులోఒక స్త్రీ ప్రతినిధి, తొమ్మిది మంది కంటె ఎక్కువగా వుంటే ఇద్దరు ప్రతి నిధులు వుండాలని నిర్ణయించడం జరిగింది. ఇక, వార్డుల విభజనలో వుద్దేశపూర్వకంగా చేస్తున్నారనే విధమైన ఆరోపణలు, అనుమానాలు అక్కడక్కడ వెలిబుచ్చడం జరుగుతున్నది. ఆ అభిప్రాయం కలుగకుండా చేయడం కొరకు ఇకనుండి వోటర్సు లిస్టు తీసుకుని అందులోని వోటర్సు సంఖ్యను బట్టి యాభై నుండి వందవరకు ఒక వార్డు అనో వంద నుండి రెండు వందల వరకు ఒక వార్డు అనో ఒక క్లియర్ డిమార్కేషన్ చేసుకుంటూ వెళ్లడం జరుగుతుంది. టర్మ్ ఆఫ్ ఆఫీస్ మూడు సంవత్సరాల నుండి అయిదు సంవత్సరాలు వుంటే బాగుంటుందనే దానిని గూర్చి ఇది వరకే వివరంగా మనవి జేయడం జరిగింది. ఆది కూడా ఇందులో చేర్చబడింది. ఇంక, ఫుల్ టైమ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం విషయమున్నది. ఇప్పుడు ఆంధ్ర ప్రాంతములో అయిదు వేల జనాభా, పది వేల ఆదాయం వున్న చోట్ల ఫుల్ టైమ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ను నియమించుకొనడానికి అవకాశమున్నది. మిగతా పంచాయితీలో కూడ యీవిధంగా ఏర్పాటు చేసుకొనడానికి అవకాశం లేకపోతే రెండు మూడు పంచాయితీలను గ్రూప్ చేసి వాటికి సంబంధించి ఒక ఎగ్జిక్యూటివ్ అఫీసరును ఏర్పాటు చేసుకొనడానికి యిందులో అవకాశం కల్పించబడింది. తరువాత ప్రతి సంవత్సరం తప్పనిసరిగా పంచాయితీలు తమ అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులను పంచాయితీ సమితులకు అందజేయడం, వారు జిల్లా పరిషత్తులకు అందజేయడం, జిల్లా పరిషత్తు వాటిని కన్సాలిడేట్ చేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది వాటిలో మార్పులకు సంబంధించి కమిషనర్ కుగాని, జిల్లా కలెక్టరుకుగాని అధికారాలు యివ్వబడతాయి అధ్యక్షుని, ఉపాధ్యక్షుని తొలగించే వాటికి సంబంధించిన అధికారాలు కూడా యిందులో యివ్వబడివున్నాయి. తెలంగాణా ప్రాంతములో విశ్వాసరాహిత్య తీర్మానము తీసుకురావడానికి అవకాశముంది ఆంధ్ర ప్రాంతములో అది లేదు. అధ్యక్షుని తొలగించడం గాని, పంచాయితీ కమిటీని సూపర్ సీడ్ చేయడంగాని జరుగుతూ వచ్చింది. అట్లాగాక అక్కడకూడా విశ్వాస తీర్మానము తీసుకురావడం ద్వారా అధ్యక్షుని తొలగించడానికి అవకాశమేర్పడుతుంది

ఇంక రిజర్వు గాని అడవులను పంచాయితీలకు అప్పగించే విషయమున్నది. ఇంతకు ముందువున్న అనుభవాన్ని బట్టి యీ అధికారాలను విస్తృతం చేసి

పంచాయితీ కమిటీలు మరింత బలంగా పనిచేయడానికి అవకాశం కల్పించవలయు ననే కోరిక పంచాయితీ కమిటీలలో పనిచేస్తున్న గౌరవ సభ్యులందరికీ వున్నదనే సంగతి గుర్తించి అది కూడా యిందులో చేర్చడం జరిగింది. నేషనల్ హైవేస్ స్టేట్ హైవేస్ రోడ్స్ పోగా మిగతా రోడ్లకు సంబంధించిన కంట్రోల్ వుండ డానికిగాను పంచాయితీలకు అధికారాలు యివ్వబడుతున్నవి.

మైనర్ ఇరిగేషన్, టాంక్స్, ఫిషరీస్ మొదలగు వ్యవహారాలకు సంబం ధించిన అధికారాలుకూడా పంచాయితీలకు అప్పగించడం జరుగుతున్నది. పోరంబోక్స్, గ్రేజింగ్ లాండ్స్, థ్రెషింగ్ ఫ్లోర్స్, బరియల్ గ్రౌండ్స్, కార్ స్టాండ్స్ వీటికి సంబంధించిన అధికారాలుకూడా పంచాయితీలకు యివ్వవలయుననే ఆలోచన వుంది. టాక్సెస్ గూర్చికూడా యిందులో వుదహరించడం జరిగింది. దానికి సంబంధించిన వివరాలు చాలా యివ్వడం జరిగింది. వాటినన్నింటినీ తిరిగి యిప్పుడు చదివి నేను సభయొక్క కాలాన్ని ఎక్కువగా తీసుకొనదలచుకొనడం లేదు. ఆ వివరాలు అవన్నీ చాలా వివరంగా యివ్వబడ్డాయి. గౌరవ సభ్యులు వాటిని పరిశీలించవచ్చును

ఇంక, కన్సిలియేషన్ బోర్డుల విషయమున్నది. పార్టీల మధ్య తగాదా లనుతగ్గించడానికిగాను వీటిని ఏర్పాటు చేసుకొనడానికి అవకాశం యివ్వబడు తున్నది న్యాయపంచాయితీలనుగూర్చి యీసభలో సభ్యులు వివరంగాచెప్పారు. మూడుకు తగ్గకుండా, అయిదుకు మించకుండా పంచాయితీలను గ్రూప్ చేసి న్యాయపంచాయితీలు ఏర్పాటుచేసుకొని, పరిపాలనను సుఖప్రదం చేసుకొనడానికి అవకాశం కల్పించబడుతున్నది. న్యాయపంచాయితీలక్రిందకు ఏ అంశాలు వస్తాయనేదానికి సంబంధించి అయిదారు ఐటమ్స్ ఇందులో యివ్వడం జరిగింది. వాటిని తిరిగి నేను యిప్పుడు చదవదలచుకొనడంలేదు నేను మొదటనే మనవి జేసినట్లుగా ఎక్కువ వివరాలను మనం సెలక్టు కమిటీ దశలో ఆలోచించడానికి వీలయివుంటుంది.

నేను యింకొక్క విషయం చెప్పి ముగిస్తాను. పంచాయతి కమిటి ప్రసి డెంటు ఎన్నిక డైరెక్టు ఎలక్షనుగా వుండాలనే అభిప్రాయంకూడ యిందులో చేర్చినట్లు చెప్పబడ్డది. డైరెక్టు ఎలక్షనులలో 9 మంది మెంబర్సులో 8 మంది ఒక విధంగా రావలసినవారు రావచ్చు, ప్రసిడెంటు అయ్యే 9 వ వారు వేరుగారావచ్చు. అందువల్ల డెటుడే అభయిర్సులో ప్రాక్టికల్‌గా యిబ్బందులు వస్తాయని ఆలోచన చేసి ఇప్పుడున్న పద్ధతిలోనే ఎలక్షనుల వుండాలని వున్నది. సెలక్టు కమిటీలో యీవిషయం కూడ వివరంగా ఆలోచించడానికి అవకాశం దొరుకుతుందని మనవి చేస్తూ యీ బిల్లును మొదటి రీడింగు కొరకు ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker –I am informed that the copies of the Bill have been culated to the members. It has also been included in the agenda.

(శ్రీ) పి. వి. రమణ: (కొండకర్ల).– అధ్యక్షా, పంచాయతీలకు సంబం ధించిన ఇంట్రొడ్యూస్డ్ బిల్లు అసెంబ్లీ ముందుకు వచ్చింది. ఇదివరకే ఒకసారి

ఆలోచించాము. ఈ బిల్లులో మరికొన్ని పెచ్చు మార్పులు వస్తాయని ఊహిం చాము గ్రామాలలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులలో అభివృద్ధులు కావాలన్నా, ప్రణాళిక సక్రమంగా నిర్వహింపబడాలన్నా కూడ పంచాయతీలే ముఖ్యమైన ఆధారం భారత రాజ్యాంగం 40 వ ఆర్టికలులో కూడ పంచాయతీలు మొదటి గవర్నింగ్ యూనిట్స్‌గా తయారు కావాలని ఉద్దేశించడం జరిగింది. 1950 సంవత్సరంలో వచ్చిన చట్టానికి పూర్వం లోకల్ బోర్డ్సు ఆక్టు వుండేది ఆ చట్టంక్రింద కొన్ని గ్రామాలలో పంచాయతీలు ఏర్పడ్డాయి. 1950 వ చట్టం ప్రకారం రాష్ట్రంలో యించుమించు అన్నిగ్రామాలలో కూడ పంచాయతీలు ఏర్పాటైనాయి. ఈ 12 సంవత్సరాల మన పంచాయతి పరిపాలన అనుభవం దృష్ట్యా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా పరిపాలన జరగడానికి వీలుగా వుండే పద్ధతిలో యీ బిల్లు వస్తుందని అనుకున్నాము కాని, యీ బిల్లు మాత్రం ఆవిధంగా రాలేదని స్పష్టంగా కనబడుతోంది వచ్చినంత మేరకైనా సమగ్రంగా వుందా అంటే అది కూడ లేదు సుమారు సెక్షనులు, సబ్-సెక్షనులు కలిపి 70 సెక్షన్సులో ప్రిస్క్రైబ్డ్ అనే పదం ఉపయోగించి రూల్సుగానో, రెగ్యులేషనుగానో, నోటిఫికేషన్సుగానో-ఏదో ఒక విధంగా చేయ డానికి ప్రభుత్వంవారు అవకాశం వుంచుకున్నారు. 70 సెక్షనులలో యీవిధంగా వేగ్‌గా వుంచడం సరైనది కాదు. సెలక్టు కమిటీ స్టేజిలోనైనా వీటికి ప్రొవిజన్సు పొందుపర్చడం చాలఅవసరమని మనవిచేస్తున్నాను.

(Mr Deputy Speaker in the Chair)

ఈనాడు పంచాయతీల ఆర్థిక పరిస్థితి చాల హీనంగా వుంది. మన రాష్ట్రంలో సంవత్సరానికి 200 రూపాయల ఆదాయం కూడ రాని పంచాయతీలు చాల వున్నాయి. పంచాయతీల ఆర్థిక పరిస్థితిని బాగుపర్చడానికి ప్రత్యేకమైన సూచనలు యీబిల్లులో కనబర్చారా అంటే ఏమీ లేదు. పెచ్చు పన్నులు విధించ డానికి అధికారాలు మినహాయిస్తే ఆర్థికపరిస్థితులు బాగుపర్చడానికి కావలసిన సూచనలు యీ బిల్లులో అంతగా లేవు ఇదివరకు చట్టం ప్రకారం ఆచరణలో వున్న లోపాలే యీబిల్లులోకూడ వుంచడం జరిగింది. నిర్వచనములకు సంబంధించి, పంచాయతీవారు ఏ బిల్డింగునైనా హాట్ అని తీర్మానించినట్లయితే అది హాట్‌గానే వుంటుంది గాని సరైన పద్ధతిలో లేదు. ప్రయివేటు రోడ్డు, పబ్లిక్ రోడ్డులకు సంబంధించిన విషయాలలో కూడ సక్రమంగా లేకపోవడం వల్ల అనేక సందర్భా లలో కోర్టులకు కూడ వెళ్లడం జరుగుతోంది. అనేక రకాల తీర్పులు వస్తున్నాయి. వీటిని దృష్టిలో వుంచుకొని అయినా తగు మార్పులు చేయవలసిన అవసరం వున్నది. 500 జనాభా వున్నగ్రామానికి ఒక పంచాయతీ ఏర్పాటుచేయవచ్చునని వున్నది. ఇదివరకు చట్టంలోకూడ యీవిధంగానే వున్నది. దీనివల్ల జరిగేది ఏమంటే-ఒక గ్రామంలో జనాభా పెచ్చుగా వున్నట్లయితే, ఆ గ్రామాన్ని ముక్కలుచేసి కొన్ని పంచాయతీలుగా ఏర్పాటుచేసే అవకాశం, అధికారం ప్రభుత్వం చేతిలోకి వస్తోంది ప్రభుత్వ పక్షంలో వున్నవారు. గెలవడానికి అవ కాశాలు లేనప్పుడు ఆ పంచాయతీని విడగొట్టి రెండు, మూడు పంచాయతీలుగా

చేసే అవకాశం ప్రభుత్వానికి కలుగజేయడానికే అది దారి తీస్తుంది. అట్లాగాక, ఒక రెవిన్యూ గ్రామానికి ఒక పంచాయతీ వుండేపద్ధతిలో చేస్తే మంచిది. కాని ప్రభుత్వం విచక్షణ చూపించి అవసరాన్ని బట్టి పంచాయతీలను విడగొట్టే అవకాశం వుంచుకోడం సరైనదికాదు. ఇదివరకు పంచాయతీ చట్టం ప్రకారం ఒక గ్రామంలో పంచాయతీ నిర్మాణం జరుగుటకు గెజిటులో వేస్తారు. తరువాత ఎలక్షనులు జరుపుతారు. కొన్నికారణాలవల్ల ఎలక్షనులు జరుగకపోతే గెజిటులో పడిన తేదీనుంచి పన్నులు వేయాలిఅంటే..... ఎలక్షనులు జరిగి, పంచాయతి బోర్డు రాకపోతే పన్నులు విధించేది ఎవరు? వసూలు చేసేది ఎవరు? చేసే పద్ధతి ఏమిటి? ఇటువంటి చిక్కాకులున్నాయి. వీటిని అధిగమించే అవకాశం లేదు. వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం యీబిల్లులో కూడ సూచనలు చేయలేదు.

గ్రామ సభ ఏర్పాటు చేస్తామనేది ఒకమంచి సూచనగానే వున్నది. కాని, దీనికి నోటీసు ఏ విధంగా యివ్వాలి. అక్కడవచ్చిన అభిప్రాయాలు రికార్డు చేయాలా, ఓటింగు తీసుకోవాలా? దీనికి సంబంధించి ఏమీలేదు. వాటికి ఎంత విలువ యివ్వాలనే విషయం యీబిల్లులో స్పష్టంగా లేదు. గ్రామ సభ అంటే ఒక బహిరంగ సభ పెట్టి ఆ meeting లో వారందరి అభిప్రాయాలు చెప్పాలనడం తప్ప, వాటిమీద పంచాయతీకి ఏవిధమైన దృష్టి వుండాలో వివరంగా లేదు. ఎన్నికలకు సంబంధించి యీబిల్లులో కొంతమార్పు తెచ్చారు. పాత చట్టం ప్రకారం వార్డుల విభజన లేక ఎన్నికలలో ప్రజలకు చాల అన్యాయాలు జరిగాయి. ప్రభుత్వంమీద అధికార్లమీద ఒత్తిడి తెచ్చి ఎన్నికలు ఆపిన ఉదాహరణలున్నాయి ఎలక్షనులముందు యితర గ్రామస్తులనుకూడ ఆ గ్రామంలో ఓటర్సు లిస్టులో చేర్చి, మెజారిటీ లేకపోతే మెజారిటీ తెచ్చుకొని ఎలక్షనులు జరిపిన సంఘటనలు అనేకం వున్నాయి. ఈ బిల్లులో నియోజక వర్గాల విభజన, రహస్య పద్ధతిన ఎన్నికలు జరుపడం కొత్తగా తేవడం ముదావహంగా వుంది. అయితే ఆర్డినరీ వెకెన్సీస్ వచ్చినపుడు మూడు నెలలకొకసారి ఎన్నికలు జరపాలనేది వున్నది. కాని, అట్లా జరగలేదు. జరగకపోతే ప్రభుత్వం ఏమీ చేయదు. ఈ బిల్లులోకూడ దానినట్లాగే వదిలేశారు. ఇక, రాజీనామా విషయం వున్నది. ఏ సభ్యుడైనా రాజీనామా చేసినట్లు సర్పంచికి యివ్వమంటున్నారు. రాజీనామా చేయకపోయినప్పటికీ, చేసినట్లుగానే no confidence motion మున్నగునవి వచ్చినపుడు, దుర్వినియోగం చేసిన సంఘటనలున్నాయని మంత్రిగారే ఒప్పుకొన్నారు. అయినా ఈ బిల్లులో కూడ అట్లాగే వుంచారు. excutive officers కు వున్న అధికారాలు తగ్గించాలని ఎన్నో సెమినార్లలో సూచించడం జరిగింది. కాని, యిందులో పెద్ద మార్పేమీ లేదు. ఉద్యోగులను నియమించడం, శిక్షించడం, బర్తరఫ్ చేయడం మున్నగు అధికారాలు ప్రెసిడెంటుకిచ్చారు. వారిచేత పనిచేయించవలసినది executive officer ఉన్నారు. ఇది ఎట్లా సమన్వయం అవుతుంది నాకు అర్థం కావడం లేదు.

ప్రెసిడెంటు ఎమర్జన్సీలో కొన్ని పనులు చేయాలని కొన్ని పవర్సు యిచ్చారు. చేయవలసిన పనులకు ఎక్జిక్యుటివ్ ఆఫీసర్ డబ్బు యివ్వకపోతే ఏమి చేయాలో స్పష్టంగా లేదు. అలాంటి పరిస్థితి వస్తే ప్రభుత్వానికి తెలియ జేయాలని మాత్రమే వున్నది. అధ్యక్షులను తొలిగించే విషయంలోకూడ యిప్పటి చట్టంలోవున్న అధికారాలనే ప్రభుత్వం తమ చేతిలో వుంచుకుంది. చిన్నతప్పులు చేసినా తమపఱానికి చెందకపోతే తొలగించిన సంఘటనలు ఎన్నో వున్నాయి. కావాలంటే చెప్పగలము. డబ్బు దుర్వినియోగంచేసి, అక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వ పఱానికిచెందితే చర్య తీసుకోకపోవడం, డిపార్టుమెంటు చర్య తీసుకున్నప్పటికీ ప్రభుత్వం stay యిచ్చిగాని, యింకొక విధంగాగాని రద్దు చేస్తోంది ఇటువంటి అధికారం ప్రభుత్వం వుంచుకోవడం సరిగాలేదని మనవి చేస్తున్నాను. పోరంబోకుల విషయంలో ఇప్పుడు ఏ పద్ధతిఉన్నదో అదే పద్ధతిని ఈ బిల్లులోకూడా తీసుకువచ్చారు రివెన్యూడిపార్టుమెంటు పద్ధతులకు వాటికి సమన్వయం లేకపోవడంవల్ల అవి ఏమాత్రం అమలు జరగడంలేదు. శ్రమదానం, ఆక్ట్రాయ్ మొదలైనవి బలవంతంగా రుద్దే పద్ధతి న్యాయమైనది కాదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో పంచాయతీలపై ఎన్నికల ఖర్చులు, ఆడిట్ ఖర్చులు రుద్దే పద్ధతి సక్రమంగా లేదు. సెలక్టుకమిటీ స్టేజిలోనైనా ఈలోపాలను సరిచేయ డానికి ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను

(శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) —అధ్యక్షా, ఈ బిల్లును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. పాతచట్టంలోకంటే ఇందులో అనేక మార్పులు తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని తమద్వారా అభినందించక తప్పదు. పోరం బోకులు, చెరువులు, చిన్నచిన్న unreserved forests మొదలైనవి పంచాయితీలకు ఇస్తామని ఇదివరకుమాదిరే ఇప్పుడూ ఉంది. కాని ఏ పంచాయితీకికూడా ఆ గ్రామంలోని పోరంబోకులను చెరువులను సరిగా ఇవ్వడం లేదు. అందువల్ల పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లు, మెంబర్లు చాలా నిరుత్సాహ పడుతున్నారు. ప్రభుత్వంవారు మైనర్ ఇరిగేషన్ మొదలైన పనిపాటలెన్నో చేయిస్తున్నారు. ఇతర కంట్రాక్టర్ల చేసినందువల్ల గ్రామాలలోని చెరువులు బాగా లేక అనేక ఇబ్బందులకు గ్రామస్థులు గురిఅవుతున్నారు. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన డబ్బును పంచాయితీలకు ఇచ్చి పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు, సభ్యులుద్వారానే మైనర్ ఇరిగేషన్ పనులు చేయించాలని మనవి చేస్తున్నాను. లాండ్ ఎసెస్ మెంట్‌లో కొద్దిగా ఇపుడు ఇస్తున్నారు. ఇండ్ల పన్నులు హెచ్చుగా వేస్తున్నారని అనేకమైన అలజడులు గ్రామాలలో వస్తున్నాయి. భూములకు శిస్తులు, వాణిజ్యపంటలకు పన్నులు కడుతున్నారు. అనేకమైన పన్నులు ప్రజలమీద పడుతున్నాయి. చిన్నగ్రామాలలో పూరింటికి రెండు మూడు రూపాయలు పన్ను వేస్తున్నారు. ఎందుకంటే ప్రెసిడెంటు ఆదాయం లేదు అంటున్నాడు, ఇండ్లపై పన్నులను కొద్ది లెవెల్‌లో తీసుకుని ఇపుడు ఇచ్చే ఔక్సుకంటే మరికొంత హెచ్చుగా పంచాతీలకు ఇచ్చినట్లయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తొమ్మిదిమంది సభ్యులున్నచోట ఇద్దరు స్త్రీలను co-opt

చేసుకుంటారనిఅన్నారు. పడుగురువుంటే ఒకరిని coopt చేసుకుంటారని అన్నారు. హరిజనులకు ప్రాతి నిధ్యం ఇవ్వడంలో చాలా అన్యాయం జరుగుతోంది. ఇరవై ఇండ్లున్న హరిజన పేటవున్నాకూడా ఒక హరిజనమెంబరు పంచాయితీ బోర్డులో లేకుండా పోతున్నాడు అలాంటప్పుడు హరిజనులు మెజార్టీగా ఉన్నచోట ఎట్లా ఉన్నా మైనార్టీగా ఉన్నచోట తప్పనిసరిగా హరిజనమెంబరు వుండేట్లు ఇందులో ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. ఆదాయంలో 15% హరిజనులకు ఖర్చుచేయాలని ప్రభుత్వంవారి ఉద్దేశం, ఆ విధంగా గ్రామాల్లోని హరిజన పేటలలో సంవత్సరానికి కనీసం ఒకరోడ్డు వేయించడానికి ఒక ఇల్లు కట్టడానికి కావలసిన డబ్బు పంచాయితీలలో ఖర్చుపెట్టించేట్లు చూస్తారని ప్రార్థిస్తున్నాను. 500 జనాభావున్న గ్రామాలను వెంటనే విడుదల చేయడానికి ప్రభుత్వం తగిన ఆర్డర్లు ఇవ్వాలి, నా పరియాలోకి కౌసల్యపురం, మాపరుదోన, వీరనారాయణ పురం గ్రామాలనుంచి రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం పంచాయితీలుగా విడుదల చేయాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. నాలుగు మాసాలక్రితం దరఖాస్తులు పెట్టారు. ఇంతవరకు కనీసం అక్కడ విచారణకూడా జరగలేదు. కాగితం ముట్టినట్లయినా రాలేదని అక్కడి ప్రజలు చాలా నిరుత్సాహ పడుతున్నారు. మూడు గ్రామాలను వెంటనే విడుదలచేసి పంచాయితీలమ ఏర్పాటుచేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. పంచాయితీసమితులను జిల్లా పరిషత్తులను ఎలాగూ అయిదు సంవత్సరాలు పొడిగిస్తున్నారు. చాలా సంతోషం ఈ ఎన్నిక వచ్చేముందుగా కనీసం ఆరుమాసాలైనా వాటిని I. A. S. ఆఫీసర్లు చక్కచేసేటట్లుచేసి తరువాత ఎన్నికలు జరపాలని కోరుతున్నాను. గ్రామ లెవెలులో పంచాయితీలకు సంబంధించినంతవరకు ఏ విధమైన అధికారాలు లేవని అంటున్నారు. ఇపుడున్న అధికారంకాక ఇంకాకొచ్చు అధికారం వాటికి ఇవ్వాలి. శిస్తుల వసూలు చేయడంలో కొంత జాగు జరుగుతుంది. అందులో కొంత తినేయడంకూడా జరుగుతోంది. కాబట్టి ఈ శిస్తు వసూలుచేయడంలో పంచాయతీకి అధికారం ఇచ్చి పంచాయతీ ప్రసిడెంటు, గ్రామ మునసబు, కరణాలు కలిసి వసూలుచేసి అందులో కనీసం మూడవవంతు అయినా గ్రామ లెవెల్లులో ఉండిపోయేట్లుచేసి ప్రభుత్వం గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం) :— అధ్యక్షా, ఈ పంచాయతీ బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. పంచాయతీ రాజ్యంగా ఏర్పడినప్పటినుంచి గ్రామాభివృద్ధి గాంచడం చాలా ముఖ్యమైన విషయం. పంచాయతీ రాజ్యం స్థాపించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పంచాయతీ ఏరియాలలో రోడ్ల నిర్మాణంలో కొంత జాప్యం జరుగుతోంది. బంటుపిల్లి నుంచి దేవిపట్నానికి మట్టిరోడ్డు వేసారు. నాలుగైదు సంవత్సరాలైనట్టి. అలాగే గుల్లనుంచి గరికవలసకు మట్టిరోడ్డు వేసారు. ప్రజలు శ్రమదానంతో ఎంతో ఉత్సాహంతో నిర్మాణం చేసుకున్నారు. ఇంతవరకు మెటలింగ్ జరిపించ లేదు. వర్షాలు మూలంగా కొట్టుకుపోతున్నాయి. దీర్ఘకాలం అయిపోతూండటం

వల్ల ప్రజలు ఉత్సాహంగా చేస్తున్నా పనులు పూర్తిగా నిరర్థకం అయి పోతున్నాయి. దానిని చురుకుగా జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. 500 మంది జనాభావున్న గ్రామాలలో పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పంచాయతీ ఏరియాలలో అంటరాని తనం నిర్మూలనం చేయడానికి ఒక మంచి ఆలోచన చేయాలని కోరుతున్నాను. హరిజనుల ఇండ్ల స్థలాలకు అస్పృశ్యతా నివారణకు ఆర్గనైజింగ్ బోర్డులను వేసి వర్కర్లను కమిటీలమ వేయడంవల్ల అంతా యథాప్రకారంగా ఉండడమే జరుగు తోంది ఈ కార్యక్రమాన్ని పంచాయతీలకు అప్పగిస్తే హరిజనులు సవర్ణ హిందువులు కలిసి చేస్తే ఎక్కువగా అస్పృశ్యత నివారణ జరుగుతుందనే ఆశ నాకు ఉంది. మొదటి శాసనసభలో చెప్పాను. ఇంతవరకు ప్రభుత్వం దృష్టిలోనికి తీసుకోలేదు. ఇది మంచి పద్ధతి. హరిజన అస్పృశ్యతా నివారణకు ప్రత్యేకంగా ఉన్నధనాన్ని వారికి గ్రాంటుగా ఇస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాకు తెలిసిన పంచాయతి సమితులు మూడున్నాయి. వాటిద్వారా హరిజనులకు జరిగే కార్యక్రమం ఏమిటో తెలియకుండా ఉంది. పందులను కొనుక్కోనడానికి ఉచితముగా డబ్బు యిస్తామని అనడమేకాని కార్యరూపంలో జరగలేదు. మామిడితోటలు కొనుక్కోడానికి హరిజనుల ధనసహాయం చేస్తే 50% హరిజ నులకు ఉపాధి దొరుకుతుంది. పండ్ల వ్యాపారం చేసుకొని బ్రతుకగలరు. హరిజనులు తినుబండారాల వ్యాపారం చేసుకొనడానికి వీలులేదు. కనుక పండ్ల వ్యాపారం, పశువుల వ్యాపారం, పచ్చితోలు వ్యాపారం చేసుకొనడానికి వీలు ఏరియాలో పొనైటిలను ఏర్పాటుచేసి దీర్ఘకాల రుణాలు యిస్తే హరిజనుల ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది. అంటరానితనం పోవడానికి అవకాశం ఉంటుంది. ఆరోగ్య సూత్రాలను పాటించుతూ పరిశుభ్రతను కలిగి ఉంటే అంటరానితనం పోవడానికి అవకాశముంటుంది దానిగురించి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. పంచాయతీ ఏరియాలో మంచినీటి బావులను త్రవ్వివ్వస్తున్నారు. వారి ప్రాంతంలో చొరవాడపేట, గుర్ల మొదలగు గ్రామాలలో మూడు సంవత్సరాల క్రితం నూతులు తయారైనవి. డబ్బు గ్రాంటు కాలేదు. జిల్లా పరిషత్తులో అడిగితే డైరెక్టుగా ప్రభుత్వమే చూస్తున్నది. మా డగ్గరకాదంటున్నారు. హైదరాబాదులో ఉండిపోయింది అంటున్నారు. అందుచేత కాలాతీతం జరుగ నీయకుండా ప్రజలు సుముఖంగావచ్చి శ్రమచేసి నప్పుడు రెండు మాసాలలోగా డబ్బు వచ్చేటట్లుచేస్తే ఉత్సాహంగా ఉంటుంది. పంచాయతీ రాజ్యాన్ని అభివృద్ధిచేయడానికి అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె అప్పలనాయుడు (రేవిడి)—అధ్యక్షా పంచాయతీ ఇంటిగ్రేటెడ్ బిల్లును యీ సభలో ప్రవేశపెట్టిన డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారిని అభినందించక తప్పదు ఎందుచేతనంటే దేశంలో సుస్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని తద్వారా దేశకళ్యాణానికి పూనుకోవలసిన బాధ్యత పంచాయ తీలకు ఎంతయినా ఉన్నది. ఇట్టి పరిస్థితులలో పంచాయతీలకు చాల ఎక్కువ

అవకాశాన్ని ఆవేశాన్నియిచ్చి ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించగలదు కున్నందుకు చాల సంతోషం. కాని కొన్ని విషయాలు మాత్రం మనవి చేయ తీసుకుంటాను. గ్రామపంచాయతీ అన్నపదం ప్రకారం ప్రతి గ్రామానికి ఒక పంచాయతీని ఏర్పాటుచేయడం చాల అవసరం. బిల్లులో ప్రతి 500 జనాభాకు ఇక పంచాయతీని ఏర్పాటుచేస్తామాని చెప్పడం సంతోషం. ఒకే రెవిన్యూ గ్రామంలో కొన్ని గ్రామాలు ఉన్నప్పటికి ప్రత్యేకంగా అక్కడ ఉన్న ప్రజల కోరికపైన ప్రత్యేకమైన పంచాయతీ ఏర్పాటు చేయడం చాలన్యాయం. రెండు, మూడు గ్రామాలను ఒక గ్రుపుగా తయారుచేసి పంచాయతీగా ఏర్పాటు చేస్తే ఆయాగ్రామాలలో పెద్దలకు ఒకరి అభిప్రాయాలు మరొకరికి నచ్చక పోవడంచేత పంచాయతీ యొక్క పరిపాలనా సౌలభ్యం కుంటుపడుతుందని మనవి చేస్తున్నాను. అందుచేత ఏ గ్రామానికి ఆ గ్రామంలోని పెద్దలు ఆ గ్రామం యొక్క సౌభాగ్యం గురించి ఆలోచన చేసుకొనడానికి అవకాశం యివ్వడం చాల అవసరం అందుచేత అటువంటి నిర్ణయం తీసుకున్నందులకు సంతోషం పంచాయతీ ఎన్నికలను రహస్య పద్ధతిలో జరపవలసిన అవసరం ఎంతయినా ఉంది. ప్రత్యక్షమైన ఎన్నికలు జరిగితే గ్రామంలోని పలుకుబడిదారులు, పెత్తందారులు వారి పలుకుబడిని వినియోగించి ఎదుట కూర్చొని వారి యొక్క పెత్తనాన్ని చెలాయించి గ్రామపంచాయతీని చేపట్టడానికి అవకాశం కలుగుతుంది. ఆరకంగా కాకుండా రహస్య బ్యాలట్ పద్ధతిపైన ఎన్నికలు జరపడం ఎంతయినా అవసరం. పంచాయతీ అధ్యక్షుని మీద అవిశ్వాస తీర్మానం చాల ప్రమాదాసి దాయకమని నా అభిప్రాయం. ఎందుచేతనంటే బిల్లా పరిషత్తు పంచాయతీ సమితులు ఏర్పాటైన తరువాత ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు మీద ఎన్నికలయిన తరువాత మెంబర్లకు ఒక రకమైన అసంతృప్తి, ఈర్ష్య కలగడం జరుగుతున్నది. అటువంటి సందర్భంలో అవిశ్వాస తీర్మానానికి మనం అవకాశంయిస్తే ప్రతి గ్రామంలో ప్రతి ఆరు మాసాలకు, మూడు మాసాలకు ఒక్కొక్క అధ్యక్షుని మార్చవలసి ఉంటుందేమో ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను. పంచాయితీలకు గ్రామాలలో ఉన్న పోరంబోకు భూములను అప్పచెప్పడం మంచిదే, కొన్ని P.W.D. చెరువులను అప్పచెప్పకుండా రివిన్యూ డిపార్టుమెంటు వారే వాటిపైన అజమాయిషీ చేయడం జరుగుతోంది. చెరువుమీద వచ్చే ఆదాయం పంచాయితీలకు ఇస్తే పంచాతీలకు ఆర్థికంగా యింకా ఎక్కువ సౌకర్యములు కలగడానికి అవకాశం ఉంటుంది. చెరువులను జాగ్రత్తగా రక్షించుకోడానికి కూడా పంచాయితీలకు అవకాశం ఉంటుంది. గ్రామ సభలు ఏర్పాటుచేయడం చాల మంచిది, ఎందుచేతనంటే గ్రామసభయొక్క ప్రాముఖ్యత ఎంతయినా ఉంది. ప్రతి సంవత్సరం రెండు సార్లు సమావేశం కావాలని మంత్రిగారు తెలిపారు. ప్రతి సంవత్సరం నాలుగుసార్లు కలియడానికి అవకాశం కలుగజేస్తే ఆ గ్రామంలో ఉండే ఆర్థిక ఒనరులను సాధకబాధకాలను చర్చించడానికి తగిన ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అటువంటి అవకాశం కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. శేషావతారం(నరసాపురం) -అధ్యక్షా, ఆంధ్ర, తెలంగాణా పంచాయితీలకు సంబంధించిన సమన్వయ శాసనం మిక్కిలి ఆహ్వానించతగినది. చాల కాలంగా అందరము ఆశిస్తున్నటువంటి యీ బిల్లును నేను పూర్తిగా బలపరుచుచుంటున్నాను. పంచాయితీలకు పరిపాలన పరిస్థితులలో పంచాయితీలను గ్రామాలలోవుండే రివిన్యూ పోరంబోకులను, అడవులను సంక్రమింపచేస్తామనేమాట ఉంది. అయితే అనేక పోరంబోకులలో రైతులు లేదా యితరులు యిళ్ళస్థలాల నిమిత్తంకాని మరొక నిమిత్తంకాని ఆక్రమించుకున్నవాటి తగాదాలు ఉన్నాయి. అవి యింకా settle చేయబడడంలేదు. అంతేకాక రివిన్యూ సైట్సును అన్నిటినికొలిచి పంచాయితీలకు దఖలుపరచడం జరగడంలేదు దానికి కావలసిన ఖర్చులో జేడ వంతో పావలా వంతో భరించుకుంటామని పంచాయితీలు చెప్పుకొంటున్నప్పటికీ యింత వరకు రివిన్యూనుంచి సహకారం లేకపోవడంవల్ల యిచ్చిద్ధముని తేలకుండా అస్థిమితంగా రివిన్యూ పోరంబోకుల పరిస్థితులు ఉన్నాయి. వారికి కావలసిన సిబ్బంది లేకను తగినంతకాలం సరిపోకనో యీ యిబ్బంది జరుగుచున్నది అందు చేత యీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు మంత్రిగారు తప్పనిసరిగా రివిన్యూ పోరంబోకులను వగైరాలనన్నింటిని సంక్రమింపజేస్తానుని చెప్పడంతో సరిపోదు. దానిని అమలుపరచడానికి కావలసిన చర్యలకు సంపూర్ణముగా వివరంగా పరిశీలనచేసి దఖలుపరచే పద్ధతిలో ఆలోచించవలసినదిగా మరింత శీఘ్రస్థాయిలో వేగంగా సంక్రమింపచేయవలసినదని నేను కోరుతున్నాను. దీనిలో అనేక ముఖ్యవిషయాలు పొందుపరచబడినవి ఇవన్నీ ఆహ్వానించతగ్గవిగా వున్నవి. ప్రత్యేకముగా స్త్రీలకు ప్రాతినిధ్యము ఇవ్వడములోగాని, పంచాయితీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల తొలగింపు అవసరమని తోచినప్పుడు తొలగించడానికి వీలయిన క్లాజును పెట్టడముగాని ఈ విషయాలతో పంచాయితీ చట్టము ఎన్నిక చేయతగినదిగా వున్నది 5 సంవత్సరాల కాలపరిమితికి పెంచడము అందరు గుర్తించిన అవసరమే, 2, 3 గ్రామాలకు కలిపి ఒక పంచాయితీని ఏర్పాటు చేసుకొని అక్కడున్న తగాదాలను తీర్చుకొనడములోగాని, ఉమ్మడి విషయాలను ఆలోచించుకొనడములోగాని ఏర్పాటుచేసిన పద్ధతి మిక్కిలి ప్రశంసనీయము. గ్రామ పంచాయితీలో తగాదాలు ఉన్నప్పుడు ఆ గ్రామ పంచాయితీ ప్రెసిడెంటుగారే తీర్పరిగాకాకుండా చుట్టుప్రక్కల గ్రామాలలోవున్న పంచాయితీబోర్డుల అధ్యక్షులను ఆహ్వానించి ఆగ్రామ పంచాయితీ ప్రెసిడెంటు ప్రమక్తిలేకుండా తీర్పులు జరిపించడములాటి పద్ధతిని ప్రవేశపెట్టడము ప్రశంసనీయము ఇప్పుడే మా నరసాపురం పంచాయితీ సమితి బ్లాకులో ఈచట్టము లేకపోయినప్పటికి ఆచరిస్తూవున్నాము తద్వారా మంచిఫలితాలు కలిగినవి అనుభవపూర్వకముగా చెపుతున్న విషయమిది. పంచాయితీ అధ్యక్షులను తొలగించడము, వాటిని రద్దుచేయడములాటి విషయాలలో జిల్లా కలెక్టరుస్థాయిలో అధికారాలను సంక్రమింపచేయడం అక్కడ ఏదైన ప్రతిష్టంభన కల్గితే వెనువెంటనే తొలగించడానికి కావలసిన పరిస్థితులు ఈబిల్లు కలుగచేసినది. అనేకమైన క్లాజులు ఇంక చేర్చవలసినవి ప్రభుత్వమే ఉంచుకొన్నది అని కొందరు చెప్పారు. ఒక శాసనము మనము చేసుకొన్నప్పుడు

సంపూర్ణంగా సమగ్రముగా తయారవుతుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. అనుభవం సంపాదించిన తరువాత మనకు ఏ లోపాలు కనిపిస్తాయో అవి కూడా మనం సవరించుకోవచ్చు. ఈ అనుభవాలను పురస్కరించుకొని ముందు మంచిగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తాము. వాటిని గురించి చాలా వివరంగా చెప్పవలసిన అవసరం లేదు. నేను ఇప్పుడు చెప్పిన విషయాలను మళ్ళీ మరొకసారి పూర్వకమముగా బలపరుస్తూ, ఈ విషయాలు ప్రభుత్వం గమనించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :— అధ్యక్షా, ఆంధ్ర, తెలంగాణా చట్టాలను కలిపి సమన్వయ పర్చడాన్ని ప్రవేశపెట్టడం జరిగినది ఇదివరకు తెలంగాణాలో secret ballot వుండేది. ఆంధ్రలో లేదు. ఈ ముఖ్యమైన విషయాన్ని ఈ బిల్లులో పరిష్కరించారు. అయితే తెలంగాణాలోవున్న కొన్ని ముఖ్య విషయాలు ఇందులో లేవు. భూమిశిస్తులో నూటికి 15 వంతులు పంచాయితీలకు ఇవ్వాలని తెలంగాణా చట్టములోవున్నది. దీనిలో ఆ భాగాన్ని ఎత్తివేయడము జరిగినది. దీని వల్ల గ్రామ పంచాయితీలకు చాల నష్టము కలుగుతుంది. దానికి బదులు సమితి సమితి, జిల్లా పరిషత్తులు కొన్ని grants ఇస్తున్నవి. జనాభా ప్రాతిపదిక మీదుండా ప్రతి ఓటరుకు 25 నయాపైసలు వెనుకపడిన పంచాయితీలలో అయితే ఇంకొక 25 నయాపైసలు ఇవ్వడము జరుగుతోంది. ఈ లెక్క ప్రకారము 1000 ఓటర్లు వున్నట్లయితే రు. 500/—లు వస్తాయి. 5 వేల రూపాయల మాత్రమే జారీ వచ్చినప్పుడు అదే గ్రామానికి నూటికి 15 రూపాయల చొప్పున ఇచ్చినట్లయితే రు 750/—ల ఆదాయము దీని వల్ల వస్తుంది. అలాంటి అవకాశాన్ని ఎత్తివేశారు. సమితులద్వారా, పరిషత్తులద్వారా ఇస్తున్నాము కదా అని చెపుతున్నారు. మునుపు వున్న 15% కాకుండా 30% వరకు అయినా గ్రామాలకు రెవెన్యూలో నుంచి కేటాయిస్తే తప్ప గ్రామాలను బాగుచేసుకొనడానికి అవకాశము కలుగదు. ఇక్కడ ఈ విషయము అనేక సార్లు చెప్పడం జరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వము వారు land revenue లో నుంచి 30% గ్రామ పంచాయితీలకు ఇస్తున్నారు. ఇది వరకు 5000 జనాభా వరకు పంచాయితీ బోర్డులను ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు 500 నుంచి 15 వేల జనాభా వరకు ఏర్పాటు చేయబోతున్నారు. 5000 జనాభా దాటినపుడు Town Committees ఏర్పాటు చేసేవారు ఇప్పటి లెక్క ప్రకారము ఇవి రద్దు అయిపోతున్నవి. ఒక్కొక్క పంచాయితీ క్రింద 3,4 గ్రామాలు వున్నవి. అవి 4,5 మైళ్ళ దూరములో వున్నవి. 15 వేల జనాభా వరకు ఒక్కొక్క పంచాయితీ అన్నప్పుడు 4 వేలు, 5 వేలు, 6 వేలు జనాభా వున్న గ్రామాలన్నిటిని కలిపి ఒక పంచాయితీగా ఏర్పాటుచేసే ప్రమాదము లేకపోలేదు. ఈ విధముగా ఏర్పాటు చేసినపుడు 7,8 మైళ్ళ దూరము వరకు పోయే అవకాశము వుంది. 3 మైళ్ళ దూరము కంటె మించ కూడదనే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను ఇక నియోజక వర్గాల విభజన చేసేటప్పుడు ఒక నియోజక వర్గములో 500 మంది ఓటర్లు వుంటారు. మరొక నియోజక వర్గములో 250 వరకు ఓటర్లు

వున్న పరిస్థితులున్నవి. అట్లా కాకుండా ఓటర్లును సమానముగా విభజన చేసే పద్ధతి ఆలోచించాలి. పతందారుల సమస్య. వారు పంచాయితీలకు ఎన్నుకోబడుతున్నారు పతందారులు ఎవ్వరూ పంచాయితీ బోర్డులో సభ్యులుగా గాని అధ్యక్షులుగా గాని నిలబడకూడదని ఆర్డరు pass చేసినది. స్వయముగా పతందారులుగా పనిచేస్తే నిలబడకూడదు గాని వారి nominees పతందారులుగా వున్నపుడు నిలబడవచ్చునని వున్నది. దానిని బట్టి పతందారులందరు సర్ పంచ్‌లు అవుతున్నారు. తండ్రి పోలీసు పటేలు చేస్తూంటే కొడుకు సర్ పంచ్‌గా వుంటాడు. అలాంటిది లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను. గ్రామాలలో హరిజనులందరు బల్లగ్ ఈనాముదారులుగా వుంటారు. హిస్సేదారులుగా సెంటో, ఎంటో భూమిని కలిగివుంటారు. వీరు పంచాయితీ ఎన్నికలలో నిలబడకూడదని అనడము న్యాయము కాదు. కాబట్టి వారు నిలబడే అవకాశము కల్పించడము జరగాలి. ఇక, పన్నుల వ్యవహారానికి వచ్చినప్పుడు ఈనాడు గ్రామాలలో ప్రతి బండిపై పన్ను వేస్తున్నారు. కూరలు అమ్ముకొనేవారిపై వేస్తున్నారు. రైతులు ఉపయోగించుకొనే బండిపై, కూరలు అమ్ముకొనేవారిపై పన్ను వేయకూడదని వారికి ఉత్తరువులు పంపించాలి. ఇంకోటి వృత్తిపన్ను అని కల్లుగీసేవారిపై, నేసేవారిపై నుగ్గానికి ఇంత అని, గుమ్మరివారిపై, వసూలు చేయటం జరుగుతున్నది. వాటిని మినహాయించాలని కోరుతున్నాను ఇండ్ల పన్ను అని వాటి వాల్యుయేషన్ బట్టి రు. 0-4-0 నుండి రు. 25-0-0 వరకూ వేస్తున్నారు. చిన్న చిన్న గుడిసెలు వేసుకొన్నవారిపై కూడ రూపాయి, అర్ధ రూపాయి వసూలు చేస్తున్నారు. వాటినికూడ మినహాయించాలని కోరుతున్నాను. ఇక వాటిని వసూలు చేసినందుకు మాలిపటేల్‌కు రు. 6-25 న.పై. ఇవ్వవచ్చునని 75 వ సెక్షన్‌లో వుంది. ఇదివరకు ముష్టి వసూలు చేసేవాడు. వారికి వేతనం ఇస్తున్నాము. ఇప్పుడు అగను కాగ అదనంగా మరోవ్యక్తిని ఆ పనికి వినియోగించి సుమారు రు. 6-25 న.పై. అసలే ఆదాయం తక్కువ వున్నప్పుడు వారికి ఇవ్వటం సమంజసంగా లేదు ఇదివరకు వున్నవారే వసూలు చేసుకొనే టట్లు చేసి మాలిపటేల్ వసూలు చేసే పద్ధతి తీసివేస్తే మంచిదని మనవిచేస్తున్నాను. పోరంబోకులలోని చెట్లపై ప్రభుత్వం అధికారం ఇచ్చింది. తెలంగాణా గ్రామాలలో పోరంబోకుల తక్కువగా వున్నాయి. బంజరాయి భూములలో, ఖారిజ్ ఖాతా భూములలో ఈత చెట్లు, చింత చెట్లు వున్నాయి. వాటిమీద పంచాయితీలకు అధికారం ఇవ్వలేదు. కేవలం పోరంబోకులలో వున్న చెట్లమీదనే కాగ అన్నిటిపైనా ఇవ్వాలని కోరుతున్నాను. తెలంగాణాలో బంజరాయి, పోరంబోకు భూములలో వున్న కాడి, ఈత చెట్లను వ్యక్తంచార్లు అమ్ముకొని ఆదాయం తెచ్చుకొంటున్నారు. అలా కాగ వాటిని పంచాయితీలకు ఇస్తే ఆ ఆదాయం పంచాయితీలకు వస్తుంది కనుక అలా చేయాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

supersede చేసే అధికారం ఉండకూడదు. ఒకటి dissolve కాగానే, ఇంకొకటి కొత్తదాన్ని ఏర్పాటుచేయండి. రాష్ట్రం మొత్తంమీద ఒక Tribunal, రెండు Tribuuals ఏర్పాటుచేసి, ఒక పంచాయితీ dissolve చేయాలన్నప్పుడు, ఆ కేసు వాళ్లకు పంపించి, అది సరిగా function చేయలేదని రుజువుచేసి, వెంటనే అది సక్రమముగా పనిచేయడానికి ఏర్పాటు చేయాలి, అంతేకాదు, గవర్నమెంటు తీసుకొనే అధికారాలలో, సంవత్సరానికి మించకుండా కాలవ్యవధి పెంచడానికిని, తగ్గించడానికిని, కూడా అధికారులు కావాలంటున్నారు. బోలెడు powers ఉంటే, ఒక సంవత్సరం తగ్గించవలసిన అవసరం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. తరువాత resignation of members విషయంలో ఆ members స్వయముగా ప్రసిడెంటుకు resignation ఇచ్చినట్లయితే, ఆ మెంబరుయొక్క resignation ను accept చేయవచ్చు కాని cautions గా ఉంటే దానికోసం మళ్ళీ దానిని register చేసి confirmation తీసుకోవడం better ఏమోనని, లేకపోతే forgery చేస్తున్నాడనేటటువంటి ఆక్షేపణలు కూడా వస్తాయి. తరువాత house tax విషయంలో, ఒక సంవత్సరం చేసేటటువంటి పద్ధతిగా వారికి అధికారం ఇచ్చేవిధంగా ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను. పైగా ఆదాయం లోగడ సూచించినట్లుగా, ఈ transport విషయంలో, జిల్లాపరిషత్తులు, పంచాయితీసమితులు కూడా భాగాలు తీసుకొంటే, వాళ్లకు సౌకర్యం కలుగుతుంది. బోలెడంత ఆదాయం కూడా వాళ్లకు కలుగజేసినవాళ్లము అవుతాము. వాళ్లకు కూడా ఈ పంచాయితీలలో సార్వభౌమాధికారం మాకు ఉన్నదని అనుకోడానికి వీలు ఉంటుంది. తరువాత న్యాయ పంచాయితీలకు imprisonment ఇచ్చేటటువంటి అధికారం ఇచ్చే క్లాజు ఇందులోఉండడం మంచిదా అనేదాన్ని ఆలోచించాలి. ప్రస్తుతం imprisonment కు recommend చేయడమే ఉన్నది. కనుక ఈ imprisonment అధికారాన్ని తీసివేసి తక్కినవి ఉండేటట్లుచేస్తే బాగుంటుందని నేను అనుకొంటున్నాను. మొత్తంమీద, ఈ progressive bill ఒకటి తీసుకు వచ్చినందుకు, దానిని తయారుచేసినటువంటి సిబ్బందిని, ఈ ప్రభుత్వాన్ని, మంత్రిగారిని అభినందిస్తూ, నేను చెప్పినటువంటి సూచనలన్నింటిని చెన్నారెడ్డిగారు ఉత్తేజకరంగా ఏ ఉపన్యాసాన్ని అయితే చేశారో ఆ ఉపన్యాసాన్ని practice లో పెట్టడంకోసం ఆలోచన చేయవలెనని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ జి. చిన్న వెంకన్న (ఉరవకొండ) :—అధ్యక్షా, ఈ integrated Bill మొదటి రెండు Bills కంటె కొంత మెరుగుగా ఉన్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను అయితే ఈ వికేంద్రీకరణ అనేటటువంటిది ఈ గ్రామ పంచాయితీ పరిపాలనలో ఒక మూల స్తంభంవంటిది. అటువంటి ఈ పంచాయితీ చట్టములో చాలా సెక్షన్లు విశదంగా తెలపకుండా ఉండడం శోచనీయం. ఆ సెక్షన్లు అన్నిటినీ కనీసం Select Committee లో నైనా చర్చించి, వాటిని అందరికి అర్థం అయ్యే లాగున బిల్లులో పొందుపరచవలెనని కోరుతూ ఉన్నాను. తరువాత, పంచాయితీలలో మొట్టమొదటనుంచి Executive officer ఉంటూ వచ్చాడు. అతనికి సర్వాధికారాలు ఉండేవి. కాబట్టి ఈ decentralization లో కనీసం ఈ

executive officer ను Secretary గా ఉంచవలెనని, ఎన్నోమార్లు చెప్పడం జరిగింది, తీర్మానాలలోను, సమావేశాలలోను. అయితే, ఇప్పటికే Executive officer సర్వాధికారిగా ఉంటున్నాడు కాబట్టి, దాంట్లో కొంత amend చేయమని కోరుతున్నాను. ప్రెసిడెంటుగారి నోటీసును తీసుకొనిపోకుండా permission ఇవ్వకూడదు అనేది ఒకటి, final payment చేసేటప్పుడు అయినా ప్రెసిడెంటు నోటీసుకు తీసుకుపోకుండా చేయకూడదు అనేది రెండవది. తరువాత అన్ని temporary appointments చేసేటటువంటి అధికారము Executive officer కు గాకుండా, ప్రెసిడెంటుకే ఇచ్చి, అన్ని విషయాలలోను Executive officer పైన check చేయడానికి ప్రెసిడెంటుగారికి అధికారం ఉండేవిధంగా దీంట్లో పొందు పరచాలని కోరుతున్నాను. తరువాత wards విభజనలో, ఒకదాంట్లో 800 మంది voters ను పెట్టడము, ఒకదాంట్లో 100 మంది voters ను పెట్టడం ఈ విధంగా కాకుండా, అన్ని wards లోను voters సమానంగా ఉండేవిధంగా wards ను విభజించేటట్లు ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను. ఇకపోతే, taxation revision విషయంలో, ప్రెసిడెంటుకుగాని, సభ్యులకుగాని బొత్తిగా అధికారం లేదు. ఏ రివిజన్ ఆఫీసరో ఎక్కడనుంచో వస్తాడు, అతనికి ఆక్కడ ఉండే పరిస్థితులు, ఆదాయం పరిస్థితులు ఆ వ్యవహారం తెలియదు. ఎప్పుడో తాతలకాలంలో కట్టినటువంటి ఇళ్లు అవి అమ్ముకోంటెనేగాని చెల్లించే ఓపిక లేకుండా ఉండే పరిస్థితులు ఉంటాయి. అట్లాంటి పరిస్థితులలో ఈ Revision officer తనకు తోచినట్లు revision notices ఇస్తే, దానిపైన ప్రభ్మాండమైన రగడలు సంభవిస్తాయి Taxes revise చేసేటప్పుడు ఆఫీసర్సు యిష్టానుసారం చేస్తున్నారు. దానివల్ల చిక్కులు వస్తున్నవి. Revise చేసే taxes కు పంచాయితీ అప్రూవల్ అయిన తరువాత taxation notice యివ్వటానికి ప్రయత్నం చేయాలి. ఈ taxes వేసేటప్పుడు ఏమి ఆస్తులులేని వ్యవసాయ కూలీలమీద, పాయిఖానా ఊడ్చేవారికి, స్వీపర్సుకు వేయకుండా వారిని మినహాయిస్తే బాగుంటుంది. పంచాయితీలలో ఆదాయం తక్కువ ఉంటోంది. గ్రామాలలో ఎక్కువమంది కూలీలు ఉంటున్నారు. అందువలన పంచాయితీలకు, రెవిన్యూలో 30% అయినా యిస్తే ఆర్థికస్థోమత కలుగుతుంది. పొరంబోకులు, తోపులమీద పంచాయితీలకు సర్వాధికారాలు యివ్వాలి. గ్రామాల ప్రక్కన కొండలు ఉంటాయి. రాళ్లుకొట్టి ఇళ్లు కట్టటానికి, ఇతర కార్యక్రమాలకు, కంట్రాక్టర్సు తీసుకుపోతూంటారు. ఆ క్వారీస్ పైనకూడ పంచాయితీలకు సర్వాధికారాలు యిస్తే వారికి ఆర్థికస్థోమత ఏర్పడుతుంది.

ఈ బిల్లులో no-Confidence motion, Secret ballot ను provide చేశారు. No-Confidence motion కు 3/5 majority అనేది బాగుండలేదు. ఒక్క ఓటు మెజారిటీ పద్ధతి ఉంటే సరిపోతుంది. కొద్ది ఖర్చుతో తిరిగి ఎలెక్షన్సు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి single vote majority తో no-confidence motion pass అయ్యేట్లు పెట్టాలని నేను కోరుతున్నాను.

పంచాయితీలలో పన్నులు వసూలు చేయటం గురించి ఉన్నది. అది వారికి అలవాటు లేకుండ ఉన్నది. కొన్ని group of villages కలిపి Collection Agent ను పెట్టి వసూలుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మేజర్ పంచాయితీలలో Executive officer చేసే కరెస్పాండెన్సు ప్రెసిడెంటుకు ఏమీ తెలియదు. కొన్నివిషయాలు అడిగినా చెప్పరు. పంచాయితీ సమితులలో గవర్నమెంటుతో ఏ కరెస్పాండెన్సు చేసినా B D O. ఆ ప్రసిడెంటుద్వారా పంపుతారు. ఆ విధంగా major panchayat లో executive officers చేసే correspondence ప్రెసిడెంటు ద్వారా చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

గ్రామాలలోని చెరువులలో చేపలు రెవిన్యూవారు వేలం వేస్తున్నారు. అది పంచాయతీలకు యిప్పించి వారి ఆదాయాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

ఈ చట్టంలో ఉండే సెక్షన్సులన్నీ బిల్లులో సమగ్రంగా వచ్చేట్లుచేసి అందరికీ అర్థమయ్యే భాషలోవ్రాసి ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలిగేట్లు చేస్తారని, ఏ విధమైన అనుమానాలకు తావులేకుండ క్లాజులను రూపొందించాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ యస్. చిన అప్పలనాయుడు :—అధ్యక్షా, ప్లానింగు మినిస్టరుగారు ప్రవేశపెట్టిన పంచాయతీ బిల్లుసందర్భములో కొన్నిసూచనలు చేయదలచుకొన్నాను ఈ మధ్య ఒక పంచాయతీ సూపర్‌సెషన్ అయినతరువాత, ఆ పిరియిడ్ అయినతరువాతకూడ పాతబోర్డే తిరిగి function చేయాలని ఒక డెసిషన్ యిచ్చారు. కాని ఒకసారి సూపర్‌సీడ్ చేసినతరువాత అదేబోర్డు తిరిగి పని చేయుట అసందర్భముగా కనబడుతుంది కాబట్టి దానికి మార్పు చేయటానికి ఈ బిల్లులో అవకాశంకల్పించాలని కోరుతున్నాను.

గ్రామాలలో ఎక్కువ ఇళ్లు-పూరిగుడిసెలు, తాటికమ్మలతో వేసినవి ఉంటాయి. అందరుధనవంతులు. అయినప్పటికీ పంచాయితీలు నిలబడాలంటే పన్నులు వేయక తప్పుటలేదు. ఈ బిల్లులో అధికంగా పన్నులు వేయటానికి అవకాశం కల్పించారు. ఇళ్లమీద పన్ను వేసే సందర్భంలో అంత ఎక్కువ కంపల్సరీగా ఉండకూడదని నామనవి. ఈ సూచన పూరిగుడిసెలు, తాటికమ్మలతో వేసుకునే ఇళ్లకు మాత్రమే.

Commercial crops—bought and sold పైన పన్నువిధించే అధికారం పంచాయతీలకిచ్చారు అయితే ఏది Commercial crop అనేది notify చేయాలి. విశాఖపట్టణం జిల్లాలో జాగరీ Commercial crop అని notify చేశారు. కాని

కానిజాగీరీ అనేది Commercial crop కాదని, product అని నామనవి అందువల్ల చట్టంలో యివ్వబడ్డ అవకాశం అది. Product అనేదానికి వ్యతిరేకంగా కనిపిస్తోంది, అదిమార్పుచేయాలని కోరుతున్నాను.

సబ్బవరం పంచాయితీ సమితిలో తుమ్మపాల పంచాయితీ ఏరియాలో commercial crop పైన పన్ను విధించారు. దానిమీద కొంతమంది రైతుల వ్యతిరేకతనుబట్టి stay order గురించి ప్రభుత్వానికి ధరకాస్తు పెట్టుకొన్నారు. అందువల్ల పన్ను వేయవచ్చునని యిచ్చిన అధికారాన్ని రద్దుచేసుకొన్నారు. అది లేకుండా దానికి తగిన అవకాశం ఈబిల్లులో కల్పించాలి

పంచాయతీబోర్డులో వెహికల్స్‌పైన పన్ను వేస్తున్నారు. బళ్లమీద మున్సిపాలటీ వారుకూడ వేస్తున్నారు. అయితే పంచాయతీలలో రస్కువ పన్నువేస్తున్నందున మిగతా పెచ్చుపన్నులు మ్యూనిసిపాలిటీలో తిరిగి వసూలు చేస్తున్నారు ఈ విధంగా Local bodies ఒకే పెహూల్ మీద రెండు సార్లు పన్నువసూలుచేయుట అన్యాయం. ఒకసారి పంచాయితీలో పన్ను వేసిన తరువాత తిరిగి మ్యునిసిపాలిటీవారుకూడ వసూలు చేయకుండేది లేకుండ ఈ బిల్లులో చేర్చాలని మనవిచేస్తున్నాను

పంచాయితీలకు weights check చేయటానికి అధికారమున్నదని అన్నారు. అయితే weghts and measures లో తేడాఉంటే వారు ఏమిచర్యతీసుకోవాలి, ఏవిధముగా అధికార ఉన్నది అనేది బిల్లులో లేదు. అదిస్పష్టం చేయాలి.

ఇళ్లకు నెంబర్లు ఉన్నవి. ఇళ్లకు రంగులు వెల్ల వేసుకొంటారు. నెంబరు చెరిపితే ఇంటి యజమానికి నోటీసు యివ్వటానికి ప్రెసిడెంటుకు అధికారం ఉన్నది. అయితే ఇంటి యజమాని నిరాకరిస్తే ఏమిచర్య తీసుకోవాలనేది ఇందులో అనుమానాస్పదముగా ఉన్నది దానిని సవరించాలి. పంచాయితీలు ఎక్కువ పనులు చేయటానికి పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వచ్చినతరువాత contribution పద్ధతిలో చేయాలని ఉన్నది. పంచాయితీలకు ఎక్కువ రాబడి రావటానికి అవకాశం ఉన్నది. ఇందులో కొన్నిటికి అవకాశం కల్పించారు. అయితే రెవిన్యూ బోర్డునుంచి తప్పించి పోరంబోకులను కూడ పంచాయితీలకు handover చేసి వేలం వేసుకొని, కొబ్బరితోటలు వేసుకొని ఆదాయం పెంచుకొనటానికి పనులు చేసుకొనటానికి అవకాశం కలుగజేస్తారని కోరుతున్నాను. పంజాబ్ రాజస్థాన్‌లలో లాండ్ రెవిన్యూ నూటికి నూరుపాళ్లు పంచాయితీలకు ఇస్తున్నారు. మన రాష్ట్రములో అట్లు జరగటములేదు. ఇప్పుడు పంచాయితీలకు ప్రభుత్వం ఇస్తున్న గ్రాంటులకుతోడు, లాండ్ రెవిన్యూలో నూటికి ఐదు పాళ్లు వసూలుచేసుకొనే అధికారం వాటికి (పంచాయితీలకు) ఇస్తే బాగుంటుందని మనవిచేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ కె సూర్యనారాయణ (అమలాపురం) :— అధ్యక్షా, సమగ్రమైన పంచాయితీ బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వమువారు అభినందనీయులు. ఈ బిల్లు సమగ్రంగా ఉన్నదని సంతోషమా? లేక ఇందువల్ల గ్రామీణులకు అదనంగా సివిక్ ఫెసిలిటీస్ ఏమైనా ఎక్కువ అపుతున్నవా?—అన్నది ప్రస్తుత విచారణీయాంశము. ఈ బిల్లులో ఉన్న ప్రొవిజన్స్ పన్నులింకా అదనంగావేసి, ప్రజలను పీల్చి పిప్పిచేయటానికి అవకాశమిస్తున్నవికాని, గ్రామీణులకు ఇంకా అదనంగా సివిక్ ఎమినిటీస్ ఇవ్వటానికి అవకాశం కల్పించటంలేదు. ఒక్క సివిల్ అండ్ క్రిమినల్ జస్టిస్‌కు సంబంధించిన చాప్టర్స్ మినహాయించి, ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి డిస్ట్రిక్ట్ మునిసిపాలిటీస్ యాక్ట్‌లో ఉన్న ప్రొవిజన్స్‌యే ఇందులో కాపీచేసినట్లు కనుపిస్తున్నది ఉదాహరణకు ఒకటి మనవిచేస్తాను. అమలాపురం పంచాయితీబోర్డుగా ఉన్నప్పుడు దానియొక్క ఆదాయం 11 వేల రూపాయలు. దానిని గవర్నమెంట్ మునిసిపాలిటీగా డిక్లేర్ చేసిన తర్వాత, ప్రభుత్వముయొక్క వత్తిడివల్ల అక్కడ పన్నులు పెంచుకొంటూరావటంవల్ల దాని ఆదాయం మూడు లక్షలవరకు పెరగనలసినచ్చింది. పంచాయితీబోర్డుగా ఉన్నప్పుడు అక్కడి సివిక్ ఎమినిటీస్, రోడ్స్ పరిస్థితి, లైట్స్, శానిటేషన్ వసతులు ఏవిధంగా ఉన్నవో, అది మునిసిపాలిటీఅయి, ప్రజలనుండి మూడులక్షలు పన్నులుద్వారా వసూలు చేస్తున్నప్పుడు కూడ అదేవిధంగా ఉన్నవి ఆదాయంతో పాటు ప్రజల సౌకర్యాలు పెరిగినవా అంటే లేదు. అది పంచాయితీగా ఉన్నప్పుడు ఒక గుమాస్తాతో కాలక్షేపం చేసేవాళ్లం. అది మునిసిపాలిటీ అయిన తర్వాత సాలుకు లక్షా 80 వేల రూపాయలు జీతాలు ఇచ్చుకోవలసిన సిబ్బందిని ప్రభుత్వ వత్తిడివల్ల పెంచుకోవలసివచ్చింది. కాబట్టి ఇది ఒక విధంగా కొంతవరకు నిరుద్యోగ సమస్యను నివారించటానికి, ప్రజలపైన పన్నులు వేయటానికి తోడ్పడుతుందేమోగాని, గ్రామాలలో సివిక్ ఎమినిటీస్ ఇంప్రూవ్ చేయటానికి తోడ్పడే విధంగా లేదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులో చాలా లోపాలు ఉన్నవి. రెండు మూడు గ్రామాలను కలిపి ఒక పంచాయితీక్రింద ఏర్పరచాలని యీ బిల్లులో ఉంది. ఆవిధంగా చేసినట్లయితే—కొన్నిగ్రామాలవాళ్లు పన్నులిచ్చుకోవటంతప్ప, వారికి అందువల్ల కలిగే సదుపాయాలు లేకుండా—నోరు కలిగినవారిదే రాజ్యమన్నట్లు—నోరు కలిగినవారే ఆ డబ్బంతా తమ గ్రామంలో ఖర్చుపెట్టుకొనే అవకాశం ఉంటుందని చెబుతున్నాను. ప్రభుత్వం ఎలక్షన్స్ సందర్భంలో అడుగడుక్కి ఇంటర్‌ఫియర్ అవటానికి అవకాశం పుచ్చుకొన్నది. దానివల్ల పొలిటికల్ కన్‌సిడరేషన్స్‌తో అప్పుడప్పుడు కొన్నికొన్ని అన్యాయాలు జరగటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అటువంటి అన్యాయాలు జరగటానికి అవకాశాలు లేకుండా యీ బిల్లులో చేయాలని నా ఉద్దేశ్యము. ఒక గ్రామాన్ని రెండు పంచాయితీలక్రింద విడగొట్టటానికి కూడా అవకాశం కల్పించుకొన్నారు. అవి కంటిగ్యుయస్‌గా లేకపోయినట్లయితే విభజించుకొన్నా అర్థం ఉంటుందిగాని పొలిటికల్ కన్‌సిడరేషన్స్‌తోటి కంటిగ్యుయటీ ఉన్నప్పటికీ, దానితో నిమిత్తం లేకుండా ఆర్బిట్రరీగా విభజిస్తూ వస్తున్నారు. అటువంటి అధికారం ప్రభుత్వానికి ఉండటం శ్రేయస్సుకాదు. సెలక్ట్ కమిటీ స్టేజ్‌లో అయినా వాటిని గురించి

సమగ్రంగా విచారించి తగు సవరణలు చేస్తారని నేను ఆశిస్తున్నాను. పన్నులువేసే విషయంలో—పన్నులు వేసుకోవలసిన అవసరం ఉన్నదా లేదా అనే డిస్క్రిషన్ ఆ గ్రామీణులకు వదలిపెట్టకుండా ప్రభుత్వమే బలవంతంగా రుద్దటంకోసం యీ బిల్లులో ప్రొవిజన్స్ కల్పింపబడినవి అవసరమున్నట్లయితే పన్నులు ఆ గ్రామస్థులు వేసుకొంటారు, లేకపోతే వేసుకోరు. ఆ డిస్క్రిషన్ గ్రామస్థులకే వదలిపెట్టాలని ప్రభుత్వం వత్తిడి తీసుకురాకూడదని నా ఉద్దేశ్యము. పంచాయితీబోర్డు పంచాయితీ అధ్యక్షునిపై విశ్వాసరాహిత్యతీర్మానం తీసుకువచ్చే అవకాశం కల్పిస్తూ యీ బిల్లులో ఒక క్లాజు పొందుపర్చారు. అది ఒక విధంగా చూస్తే బాగానే ఉంది. కాని పంచాయితీ అధ్యక్షుడిని ఆ గ్రామంలో ఉన్న వోటర్స్ అందరూ కలిసి ఎన్నుకొనే పద్ధతి పెట్టినట్లయితే, యీ విశ్వాసరాహిత్య తీర్మానానికి యీ బిల్లులో ప్రొవిజన్ చూపించవలసిన అవసరం లేకుండాపోతుంది. గ్రామ ప్రజలందరి సమ్మతితో అధ్యక్షుడు ఎన్నుకోబడితే, విశ్వాసరాహిత్యతీర్మానానికి అవకాశం లేకుండా పోతుంది పంచాయితీబోర్డు మెంబర్స్ అధ్యక్షుణ్ణి ఎన్నుకొనే పద్ధతి పెట్టినట్లయితే వచ్చే ప్రమాదం ఏమిటంటే—పాపులర్ మేన్ అయినా కాకపోయినా, బాగా డబ్బు ఉన్నవాడైనట్లయితే, కేరక్టర్ లేని మెంబర్స్‌ను తన డబ్బుతో లొంగదీసుకొని అతడు ప్రెసిడెంట్ అవటానికి అవకాశాలు ఉన్నవి. అందుచేత పంచాయితీబోర్డు ప్రెసిడెంట్ సక్రమంగా పరిపాలనచేయక, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినపుడు నో-కాన్‌ఫిడెన్స్ మోషన్ ద్వారా ఆ అధ్యక్షుణ్ణి తొలగించటానికి అవకాశం ఉండవలసినదే. సమయం లేనందువల్ల ఇంతటితో నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— అధ్యక్షా, ఆంధ్ర, హైదరాబాద్ ప్రాంతాలలో ఉన్నటువంటి పంచాయితీ చట్టాలను సమన్వయం చేస్తూ, కొత్తగా ఒక సమగ్రమైన పంచాయితీ బిల్లును యీనాడు ప్రభుత్వం ఇక్కడ ప్రవేశపెట్టింది. ఇదివరకు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమాలు సాగిస్తూ గ్రామాలలో పంచాయితీలు ఏర్పడినపుడు, వాటిని ఎదుర్కొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం 1920 లో పంచాయితీశాసనాన్ని చేసింది. ఈనాడు డి-సెంట్రలైజేషన్ ఆఫ్ డెమాక్రసీ అన్న పేరుతో సమగ్రమైన పంచాయితీబిల్లులు తీసుకురావటం సంతోషకరమైన విషయము. గ్రామాలకు సార్వభౌమాధికారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అధికారవికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అమలుజరపటానికి పూనుకొంటున్నాము. అయితే యీనాడు వికేంద్రీకరణ పేరుతో అధికార కేంద్రీకరణ జరగటము దురదృష్టకరము. ఇప్పుడు తీసుకురాబడిన బిల్లులో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఉన్న పంచాయితీ చట్టాలలోని మంచిని తీసుకోవటం జరిగిందని చెబుతున్నారు. వసుపు నున్నము కలిపితే ఇంకోరంగు—ఎరుపురంగు—తయారవుతుంది. అట్లాగే యీ రెండు ప్రాంతాలలో ఉన్న చట్టాలను కలిపితే—అధికారవికేంద్రీకరణపోయి అధికారకేంద్రీకరణ వచ్చింది ఈ బిల్లులోని ప్రొవిజన్స్ చూసినపుడు—కమీషనర్‌కు ఎక్కువ అధికారాలు ఇచ్చినట్లు కనుపిస్తుంది సీక్రెట్ బేలట్ పద్ధతి తీసుకువచ్చారు. అది అందరూ హర్షిస్తారు. వోటర్స్

లిస్టు—కాన్‌స్టిట్యూయన్సీస్ నిర్ణయించేటప్పుడు ప్రపోర్షనేట్‌గా డివైడ్ చేస్తామన్నారు ఇదిపరకు ఉన్న బేసిస్‌లో మార్పురావటం హర్షించతగిన విషయం గ్రామసభ అని ఒకటి పెట్టారు. దానికి ఎక్కువ అధికారాలు లేవు. అది చెట్టు క్రింద మీటింగ్‌గా మాత్రమే పనికివస్తుంది. ఆ సభకు ఎక్కువ అధికారాలు ఇచ్చినట్లు కనుపించదు. రిఫరెండమ్ తీసుకొని మెంబర్స్‌ను, ప్రెసిడెంట్‌ను దింపగలిగిన స్థాయి ఆ గ్రామసభకు కల్పించినపుడే అది నిజమైన గ్రామసభ అవుతుంది. లేకపోతే అది వట్టి సభమాత్రమే—బహిరంగసభమాత్రమే అవుతుంది. టౌన్ షిప్స్ ఏర్పాటుచేశారు. టౌన్‌షిప్స్ దంట్లో పెట్టినపుడు అర్బన్ ఏరియా డెవలప్‌మెంట్ మునిసిపాలిటీస్‌లోకి వస్తుందా? లేక రూరల్ డెవలప్‌మెంట్‌లోకి వస్తుందా? అన్న సమస్యకూడ లేకపోలేదు. మద్రాసు గవర్నమెంట్ మునిసిపాలిటీల్లో ఇవి ఏర్పాటుచేయటానికి ఉద్దేశించింది. ఇక్కడ పంచాయితీలలో ఏర్పాటుచేయటానికి ఉద్దేశించామంటున్నారు. ఇప్పుడు పంచాయితీ ని పర్పరిచాము అంటున్నారు. నరసింహంగారు మద్రాసు గవర్నమెంటులో అ[illegible]లేమి అన్నారు. నేను చదివాను ఆ resolution Madras Government Municipality Act amend చేసి townships ఏర్పరచడానికి అవకాశం [illegible]లిగించింది. భవాని నగర్, కొత్వాలీ అని రెండింటికి townships ఏర్పడిన తరువాత, ప్రతి తడవ townships ఏర్పరచడం యిబ్బంది అవుతున్నదని Municipality Act లోనే amendment తీసుకువచ్చారు. Madras Government చేసినటువంటి Municipality Act లో definite గా ఉన్నది. అయినా దానిలో తెచ్చా [illegible] దీనిలో తెచ్చారా అనేది సమస్యకాదు. మొత్తానికి తీసుకొని వచ్చినందుకు సంతోషం. దానిని ఏ విధంగా నిర్వహించాలి అనేవిషయం గవర్న మెంటు Act లో నిర్ణయిస్తారు చేస్తాము అన్నది అది నాకు నచ్చలేదు. అయితే దాని rules అన్నీ శాసనసభ ఒప్పుకోవాలని చెప్పారు. కొంతవరకు శాసనసభను గౌరవించినందుకు సంతోషంగా ఉన్నది వీటిని extend చేసే పద్ధతి కూడ ఉండాలి. Audit fees ఎవరు వసూలు చేయాలనే సమస్య వచ్చేటప్పటికి, యిది వరకు ఉన్నది మార్పు చేసి యించేదో చేయాలని ఆలోచిస్తున్నట్లు ఉన్నది ఎంత చదివినా అది నాకు కనబడలేదు. Finance memorandum లో clause 79 లో cost of the audit పంచాయితీ భరించుకోవాలని చెప్పాము అన్నారు. తెలంగాణాలో పంచాయితీ ఆఫీసర్లు audit చేస్తున్నట్లు ఉన్నది. మొత్తానికి audit పద్ధతి ఏది పెడతారో తేలాలి. దానికి డబ్బు పంచాయితీని అడగడం న్యాయంకాదు. Audit వాళ్ళు చేసుకొనేట్లయితే వాళ్ళనే చేసుకోమనండి. అలా కాకుండా గవర్నమెంటు తీసుకొనేటప్పుడు, వాళ్ళకు యిచ్చే డబ్బులో తగ్గించుకోవచ్చు, Cost of the audit కూడ గవర్నమెంటే భరించుకోవాలి. Powers centralise చేసుకొనేటందులు audit centralise చేయండి. ఉపయోగం ఉంటుంది. Powers centalise చేసుకొని audit decentralise చేయడం correct కాదని చెపుతున్నాను.

No confidence motion ఉన్నది ఇది పెట్టినా పెట్టకపోయినా ఒకటే. Ineffective no confidence motion, simple majority తో ఉండే అది no confidence motion అవుతుంది. ఎందుకు కొరగానటువంటి President ఎవరైన ఉండాలి. 2/3rd కూడ సంపాదించుకోలేకపోతే ఆయన ఉండి పీకి పీస్తాడు. దీనిలో contents చూస్తే no confidence motion కు అవకాశం ఉంది. లోపలికి వెళ్ళి చూస్తే mere majority రావలసిన అవసరం ఉంది. ఇది సంచాయితీ సమితులలో తీసుకువచ్చినటువంటి pattern నే దీనిలో కూడ imbibe చేస్తున్నాము అది correct కాదు.

న్యాయ పంచాయితీలు పెట్టారు. చాల సంతోషం conciliation బాగా ఉన్నది. Confirement కూడ దీనిలో తీసుకురావడం అంత correct కాదేమో ననుకుంటాను. Conciliation తీసుకురావలసిందే. ఆ విధంగా గ్రామాలలో సన్నిహితం తీసుకురావడానికి వీలు అవుతుంది కాని ఈ నాడు social base దేని మీద ఆధారపడి ఉన్నదో ఆలోచించకుండా న్యాయ విచారణ పంచాయితీలు యిచ్చేటట్లయితే చాల ప్రమాదం వస్తుంది. మనం democracy లో ఉన్నప్పటికి social base మాత్రం feudal set up లో ఉన్నది. భూస్వామి ఎవరు ఉన్నారో వాడి చేతిలో ఊరి పెత్తనం అంతా ఉంటుంది. పంచాయితీలో అతనే ఉండవచ్చు, అతని మనిషి ఉండవచ్చు. మొత్తానికి అతని hold మాత్రం ఉంటుంది. అటువంటి సందర్భంలో కార్మికులకు న్యాయం జరగదు. Down-trodden people కు అసలే న్యాయం జరగదు. ఊళ్ళో పలుకుబడులకు వీళ్ళకు తగాదావస్తే ఎవరి తరపున తీర్పుయిస్తారు? తప్పకుండా ఉన్నత కులాలకు అనుకూలంగా తీర్పువస్తుంది. నేను ఖచ్చితంగా చెప్పగలను. అనేక సందర్భాలలో న్యాయంఅంతా వాళ్ళవైపు ఉన్నాకూడ యిచ్చారు. ఒక చిన్న ఉదాహరణ చెపుతాను మాలవాళ్ళు, మాదిగవాళ్ళు ఎరం పొలంఉంటే అందులో అతను మిరపకాయలు వేసుకున్నాడు. ఆ ప్రక్కన వున్న పెద్ద రైతు మిరపకాయలు బాగా ఉన్నాయని ఎత్తుకొస్తున్నాడు. దీనినిఎట్లాసహించడం? పట్టుకోవటం కాకపోతే ఒకరోజు చాళ్ళలో పడుకున్నాడు. ఆ ఆసామి పోయికోసుకుంటూ యితని కాలికితగిలాడు. అతనులేచి అయ్యా, తమరు మా పొలంలోకివచ్చారు ఏమిటి అని అడిగాడు. he caught him red-handed -మిరపకాయలు కోస్తున్నాడు, చేతిలో మిరపకాయలు ఉన్నాయి ఆ ఆసామి ఊళ్ళోకిపోయి వీడు నామీద దొంగతనం పెడతాడట 'అని ఊళ్ళోతీర్పుచేయిస్తే' వాడిపొలం మీద 50 రూపాయలు జరిమానా వేయమన్నారు ఇదే యిక్కముందు జరగబోతుంది అని చెప్పుతున్నాను. అందువల్ల Social set up లో మార్పురానంత కాలం మాల, మాదగలకు, చిన్న వాళ్ళకు న్యాయం జరుగుతుంది అనుకోను. తమచేతిలో అధికారంఉన్నది కనుక వీళ్ళకు punishment యివ్వమని అంటారు. అందువల్ల అది avoid చెయ్యాల్సిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఊళ్ళల్లో party politics, group politics ఉన్నాయి. Group politics, party politics ఉండేటప్పుడు application

పెట్టుకుంటే time అయిపోయిన తరువాత జము వ్రాసుకుంటాడు, లేదా వాడికి చెప్పకుండా judgement చెప్పుతాడు. పంచాయితీకి న్యాయపాయిక్కులు యివ్వాలనేదానికి వ్యతిరేకినికాను. ఇచ్చేటప్పుడు slow coachలో పోతేబాగుంటుంది. Conciliation మంచిదేగాని confinement యివ్వడం సరైనది కాదని అభిప్రాయపడుతున్నాను. Surpunch అనిపెడుతున్నారు. అది ఎక్కడి పేరోనాకు తెలియదు ఎందువల్ల ఈ హిందీ mentality వచ్చినదో అర్థంకావడంలేదు. పల్లెటూళ్ళలో తెలియక అవస్థపడతారు. ఈ పేరుమార్చి అధ్యక్షులు అనిపెట్టినా, సభాపతి అనిపెట్టినా, గ్రామపెద్ద అనిపెట్టినా ఫరవాలేదు. ఏదైనాపెట్టండి. Surpunch అనేది తీసివేయమని చెపుతున్నాను. పంచాయితీ కమీషనర్ మళ్ళీ దీనిలో ప్రవర్శనం అయినాడు. ఆయనను తీసివేసినారు కాని పుస్తకంలో మాత్రం ఏ clauseలో చూసినా పంచాయితీ కమీషనర్ అనిఉన్నది. దానిని కొట్టివేస్తారేమోనానుకుంటాను. Decision రాకపూర్వం అచ్చువేశారేమో ఆ సంగతినాకు తెలియదు. Highwaysలో encroachmentsఉంటే ఎవరుచేయాలి? Highways encroachments వీళ్ళుముట్టుకోకూడదు, తక్కినవి ముట్టుకోవచ్చునన్నారు. మళ్ళీచదివితే అవికూడ touch చేయవచ్చునన్నారు. రెండుక్లాజులలో వ్రాశారు. clauses లో repitionగా, redundantగా అవుపడుతున్నది spirit ఒకటే అవుతున్నది. రెండింటిలోను అధికారం యివ్వబడలేదు దీనిని. గురించి తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. Taxes వేయడానికి సంబంధించి ఒక clause పెట్టారు Blankగా Government permission యిచ్చేశారు. ఇందులో ఒకటిచేశారు, సంతోషం గవర్నమెంటు notification యివ్వాలని, ఆ notification Assembly ఒప్పుకున్న తరువాతనే అమలుజరపాలిఅన్నారు. ఇవ్వాళఉన్నటువంటి Parliamentary democracy ఉన్నది. పార్టీసమావేశంలో Minister ఒప్పుకున్నతరువాత joint responsibilityలో cabinet ఒప్పుకుంటేదానినే notify చేస్తారు. దానినే యిక్కడ తీసుకువచ్చిపెడతారు. ఇకమాకు freedom ఎక్కడ ఉన్నది? కనుక ఏ ఏ పన్నులు వేనిమీద వేస్తారో ముందుగా difine చేస్తే, అప్పుడు దేనిమీద వేయవచ్చునో దేనిమీద వేయకూడదో శాసనసభ చెప్పడానికి అవకాశం ఉంటుంది కనుక దేనిమీద వేయబోతున్నారో ముందుగా define చేయాలి. "మేము దేవుళ్ళమా" రాబోయే పరిస్థితులను ఊహించి list తయారు చేయడానికి అంటే-ఏదైనా ఒకటి residue పెట్టుకోండి. దానికేమి అభ్యంతరం లేదు. కాని మొత్తం blank గా పెట్టుకోమంటే ఎట్లా? కాబట్టి blankగా లేకుండా అవి ఏవో ముందుగా చెప్పమని కోరుతున్నాను.

Executive Officer ను ఒకరిని వేశారు. ఆయన execute చేసేది పంచాయితీ బోర్డులమీద కాదు. పంచాయితీ ప్రెసిడెంట్సుమీద execute చేస్తాడు. అతడుకొన్ని పనులుచేస్తూ ఉంటే కాదని చెప్పడానికి వాళ్ళకు అధికారంలేదు. ఇందాక వెంకన్నగారు చెప్పారు. పంచాయితీ సమితిలో కాగితాలు చూపించమన్నారు. ఇతను కాగితాలు చూపించనక్కరలేదు. ఏమిలేదు కావాలంటే చూసుకోమంటాడు. పన్నులు వేసే అధికారం ఆయనకు యివ్వలేదు, పంచా

యితీకి యివ్వలేరు. ఎవరినో ఆఫీసర్ ను వేస్తారు. ఆయన ఆ పూట పుడ తాడు, ఆ పూట అంతర్ధానమై పోతాడు. ఆయన వేసినదానికి absolute అధి కారం లేదు అక్కడ ఉన్నటువంటి local conditions ను అర్థం చేసుకోకుండా ఉండేటటువంటి Executive Officer ఆయన. ఇవ్వాళ్టి రోజున ఉన్నటువంటి political life ను కూడ ఆలోచించాలి ఈ executive officer ఎవరు అంటే గవర్న మెంటులో కూర్చున్న వాళ్ళు ఎవరిని పంపిస్తే వాళ్ళు అవుతారు అతనికి సర్వ అధికారాలు యిచ్చేటప్పటికి అతను చాల misuse చేస్తున్నాడు. ఒక చోట తను పోయి పగలగొట్టాడు గోడలు రోడ్లు ఎందుకు పగలగొట్టావయ్యా అంటే నేను ఎఱగను contractor చేశాడు అన్నాడు. contractor ఉండగా నీవు ఉన్నావా అంటే contractor ను కోప్పడ్డాను అంటాడు అయితే యిప్పుడు దీనికి ఏమి చేస్తావు అంటే contractor కు వ్రాశాను అంటాడు. ఇన్ని అబద్ధాలు ఆడే Executive Officer ఉంటే ఎట్లా కుదురుతుంది? Democracy లో అధికారం Executive Officer కు యిస్తున్నారా? పంచాయితీకి యిస్తున్నారా? పంచాయితీకి యిచ్చేటట్లయితే Executive officer must be a subordinate to the President of the panchayat Board ఆ విధంగా కొంత మార్పు తీసుకువస్తే సంతోషిస్తాము.

(శ్రీ దామోదర రెడ్డి (షాద్‌నగర్) — అధ్యక్షా, పూర్వం హైదరాబాదు ప్రభుత్వములో చేయబడి తెలంగాణా ప్రాంతములో అమలులో వుండిన చట్టము లోని మంచి విషయాలను, ఆంధ్రప్రాంతములో అమలునందున్న చట్టములోని మంచి విషయములను తీసుకుని ఇంటిగ్రేటెడ్ బిల్లు తీసుకువచ్చినందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లులో 230 సెక్షన్లు వున్నాయి. ఇప్పుడు సెక్షను తరువాత సెక్షనుగా వెనువెంటనే స్క్రూటినీ చేసే అవకాశం లేదు. ఇది జాయింట్ సెలెక్టుకమిటీముందుకు వెళ్లనున్నది. ఈ సమయములో ఒక విషయ మును తమద్వారా ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకురాదలచుకుంటున్నాను. మనం వికేంద్రీకరణ విధానాన్ని అమలుజరుపుకొనడం మొదలుపెట్టి మూడు సంవత్సరములయినది. కాని, అప్పటినుండి ఇప్పటివరకు సమన్వయ విధానాన్ని అమలు పరచడానికి తగు రూల్సు చేయబడలేదు. ఇక యిప్పటినుండి ఆ కార్య క్రమాన్ని జయప్రదముగా నిర్వహించడానికి అవకాశముంటుంది. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులయొక్క కార్యక్రమమంతా 50, 60 పేజీలు గల చట్టముపై ఆధారపడియున్నది. దీనితో యింత పెద్ద రాజ్యాంగ విధానాన్ని నడిపించబూనుకున్నాం. అవసరాన్నిబట్టి ప్లానింగు డిపార్టుమెంటువారు, ఫీగల్ డిపార్టుమెంటువారు సవరణలు పంపిస్తూనే వున్నారు. ఇప్పటివరకు యీ కార్య క్రమము సక్రమముగానే నడుస్తున్నది. అందుకు వారిని అభినందించవలయును. అయితే, యీ సమయములో గ్రామ పంచాయితీలను మరింత బలమైన సంస్థలుగా చేయుటకు ప్రభుత్వం ప్రయత్నించవలయునని నేను ప్రభుత్వమునకు చెప్పదలచు కున్నాను. వికేంద్రీకరణ విధానములో ప్రజలే తమ అవసరాలను గుర్తెరింగి తమ కార్యక్రమములను తామే నిర్వహించుకొనడానికి అవకాశమున్నది. అందుకు వారు తమ వాటాను తాము భరించవలసి ఉంటుంది. ఇది మూలసూత్రము.

అయితే మన దేశములో ప్రజలు ఆవిధముగా ముందుకువచ్చి శ్రమదానం చేయటానికి చెల్లించగల పరిస్థితిలో వున్నారా? అను విషయముకూడా మనము యీ సందర్భములో ఆలోచించవలసిన అవసరమున్నది. అంతేగాక, యీ పాటను వారు ఏ రూపములో చెల్లించాలి? వస్తురూపములోనా, కాయకష్ట రూపములోనా, ధన రూపములోనా? కాని ప్రజలు ఏ రూపములోనూ అనసరమైనంతగా తమ పాటను చెల్లించగల స్థితిలో యీనాడు లేరు. అందువలననే అభివృద్ధి కార్యక్రమాలు అంత త్వరగా కొనసాగడంలేదు. ఈనాడు గ్రామ పంచాయితీలకు మనం అనేక అధికారాలను, కార్యక్రమాలను అప్పగించుతున్నాము. అయితే వాటికి చాలినంత ఆర్థికస్థోమతు లేదు. దానిని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలి. ఇప్పుడు పంచాయితీలకు జనాభా నిష్పత్తిపై 25 నయాపైసలవరకు మాత్రం గ్రాంటు రూపములో యిస్తున్నారు. ఈ మొత్తంతో ఆ సంస్థ ఎంతమాత్రం నడవలేదు. అదనంగా యింకా ప్రభుత్వం సహాయం చేయవలసిన అవసరమున్నది. గ్రామీణ ప్రాంతములోని చెట్ల ఫలపుష్పములు, చేపలు మొదలగువాటి ఆదాయం పంచాయితీలకు లభించేట్లు చేయాలి. ఈనాడు అవి పంచాయితీలకు లభించడంలేదు. ఇప్పుడు వాటిని తహశీల్ ఉద్యోగులు వేలం వేస్తున్నారు. వాటిని వంశపారంపర్యంగా అక్కడి వతకదార్లు అయిదారు రూపాయిలకు తీసుకొనడం జరుగుతున్నది. దీనివలన అటు ప్రభుత్వానికిగాని, ఇటు పంచాయితీలకు గాని లాభం కలగడంలేదు. ఇది అక్కడ వంశపారంపర్యంగా వస్తున్న విధానం. ఈ ఫలపుష్పాలు, చేపలు మొదలగువాటి ఆదాయమంతా గ్రామపంచాయితీకి వచ్చేట్లు చేయవలసిందిగా నా మనవి. వీరు వేలం వేసుకొనడానికి అవకాశం కలిగించాలి. మైనర్ ఇరిగేషన్ సోర్సులనుండి చేపలు పట్టి వేలం వేసుకొనే అవకాశం వీరికి ఉండాలి. అంతేగాక, ఇప్పుడు హక్కేమాలిఖానా పట్టాభూములలోనున్నవారు ఈతచెట్లను కొట్టడానికి ప్రయత్నిస్తున్నారు ఈ విధంగా గాకుండా సర్కారు భూములలోని ఈతచెట్లను కొట్టుకునే అధికారం పంచాయితీలకు యివ్వాలి. తద్భలితంగా ఎంత వారికి కొంత ఆదాయం చేకూరడానికి అవకాశముంటుంది. ఒక గ్రామములో ఎవరైనా కల్లు తీసుకువచ్చి, దుకాణము పెట్టుకొనడానికి లైసెన్సు యిచ్చే అధికారం పంచాయితీకి వుంది కాని వాని ఆదాయమంతాకూడ ఎక్సయిజ్ డిపార్టుమెంటుకు పోతున్నది. దానిలోకూడ కొంత శాతం పంచాయితీలకు యిస్తే బాగుంటుంది నేను యీ సందర్భములో ఒక విషయము చాల విచారముతో చెప్పవలసి వస్తున్నది. ప్రజాప్రతినిధులు యింతవరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే ఆ కార్యక్రమాలన్నీ ఫెయిల్ అయినాయని చెప్పవలసి వస్తున్నది. మన అనుభవములో కో-ఆపరేటివ్ ఉద్యమం చూశాము. బెల్లం గోదాములు, పరపతి సహకార సంఘాలు, రూరల్ బ్యాంకులు, ఖాదీబోర్డులు యివన్నీ ఫెయిల్ అయినాయి. ఇవి ఎక్కువగా నాన్‌ఫిషియల్స్ చేతులలో పెట్టడంవలన వస్తున్నదేమో. అంతర్ప్రాంత విషయము నాకు తెలియదుకాని, తెలంగాణా ప్రాంతములో ప్రజల ఆర్థిక స్థోమతు సరిగా లేకపోవడంవలన యివి ఫెయిల్ అయినవి. ఇటు వంటి పరిస్థితి గ్రామ పంచాయితీలకు పట్టకుండా చూడాలని నా మనవి.

తగు కట్టుదిట్టములు ఇప్పటినుండీ చేసుకోవాలి. ఇప్పుడు చెక్ ఇస్యూయింగ్ పవర్ సర్ పంచ్‌కు వుంది అతనితోబాటు మరొక సభ్యుడు కూడ దానిపై సంతకం పెట్టే ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. లేకపోతే, ఆ సర్ పంచ్‌కు సరియైన ఆర్థికస్థోమతు లేకపోతే ఇందులోనుండి కాజేసే ప్రమాదమున్నది. దీనిని ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. వికేంద్రీకరణ విధానమునకు సంబంధించి నేను ముందివరకు ఒక సూచన చేసి వున్నాను. లాండ్ అసెస్‌మెంటు ఫిక్స్‌చేసి తహసిల్‌దారును అందుకు నియమించి జమాబందీ కార్యక్రమాన్ని నిర్వహింపవచ్చును. అలాగే గ్రామపట్వారీని అకౌంటెంట్ కమ్ మేనేజర్‌గాను, పోలీసు పటేల్‌ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గాను నియమించి బాధ్యతలు అప్పగిస్తే యీ గ్రామపంచాయితీ యొక్క కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి అవకాశముంటుందని ఆశిస్తున్నాను. విశ్వాసరాహిత్య తీర్మానమునకు సంబంధించి బి. డి ఓ. కు అవకాశమిచ్చారు. బి. డి. ఓ. ప్రెసిడెంటుకు సబార్డినేట్‌గా వుంటాడు కాబట్టి ఆచరణలో యిందులో చిక్కులు వస్తున్నాయి తహసిల్‌దారు వెళ్ళి పరిశీలనచేసి, చేసే విధానం బాగుంటుందని నేను అనుకుంటున్నాను బడ్జెటు ప్రెజెంటేషన్‌లో కూడ కొన్ని చిక్కులు వస్తున్నాయి అక్కడి అవసరములను, వెల్ఫేర్ అండ్ శానిటేషన్‌కు సంబంధించి ఎక్కువగా వారు కేటాయించుకుని పనులుచేసుకునే అవకాశంవుంటుంది.

*శ్రీ పి. వి. శివయ్య (వినుకొండ):— అధ్యక్షా, ఈ కొత్త బిల్లులో ఇది వరకు మాదిరిగా కాకుండా సీక్రెట్ పద్ధతిని ఎన్నికలు జరగడానికి ఉద్దేశించినందుకు నా సంతోషమును తెలుపుతున్నాను. Population ను బట్టి electoral rolls ను బట్టి మెంబర్లను నిర్ణయించి సాధ్యమైనంత వరకు ఓటర్సు లిస్టులను సమానంగా చేసి constituencies ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. Secret ballot తో పాటు గ్రామాన్నంతటినీ ఒకే ఒక constituency గా ఏర్పాటు చేసి proportional representation ప్రకారం ఎన్నికలు జరిగి వుండేట్లయితే బాగుండేది దేశంలో body politic introduce చేసి, గ్రామ పంచాయతీ ఎన్నికలలో పార్టీ సిస్టం పెట్టినతరువాత పార్టీలద్వారానే ఎన్నికలు జరగక తప్పదు. Proportional representation ప్రకారం అయితే ఎవరికి ఎంత మెజారిటీ ఓట్లు వచ్చినా, ఆయాగ్రూపులకు సంబంధించిన సభ్యులంతా అందులో సభ్యులుగా వుండడానికి వీలవుతుంది. ఒకనికి 49 ఓట్లు వస్తే, ఆ 49 మందికి రిప్రజెంటేషను లేకుండాపోవడం, 51 ఓట్లు వచ్చిన వారితరపువారికి అన్ని seats రావడం అనేది న్యాయమైన పద్ధతికాదు. సమితులలో యిదేవిధంగా జరుగుతోంది. సమితులలో Standing Committees వున్నాయి. చట్టం ప్రకారం యివి General Administration Committees గా వుంటున్నాయి. సమితిలో వుండే మెంబర్సంతాకూడ ఏదో ఒక proportion లో Standing Committees లో members గా రావడం సమితి పరిపాలనలో భాగస్వాములుకావడం, మెజారిటీ పార్టీగా వుండేవారు వారిని హస్తగతం చేసుకోవడం, సమితిలో ఏకొంచం

మైనారిటీగలవారైనా, వారికి పరిపాలనలో చోటు లేకపోవడం, అనేక విధాలైన చిక్కులొచ్చి, మైనారిటీగావుండేవారు నిస్సహాయంగా, నిష్ప్రయోజకులుగా, నిర్లక్ష్యంగా వుండడం జరుగుతోంది. అందువల్ల ఎన్నికలలో proportional representation introduce చేస్తే మంచిది. పంచాయతీలలో Executive Officers ను వేసినప్పుడు వారు పంచాయతీలకు లోబడకుండా సెక్రటరీగా పనిచేయడం జరిగింది. అతను పంచాయతీ తీర్మానాలన్నిటినీ అమలుజరిపే అధికారిగా మాత్రమే వుండాలిగాని, పంచాయతీకి మించిన అధికారాలు అతనికి వుండడానికి వీలుకాదు. పంచాయతీ ఒక తీర్మానం pass చేస్తే అతను దానిని అమలుపరిచే ఉద్యోగస్థుడుగానే వుండాలి. ఆ ప్రవేశ పెట్టిన తీర్మానం చట్టంప్రకారం వ్యతిరేకంగా వున్నట్లయితే, ప్రాత మూలకంగాగాని, యితర విధంగాగాని సలహాయిచ్చి అది చట్టానికి వ్యతిరేకంగా pass కాకుండా జాగ్రత్త పుచ్చుకోవచ్చు. కాని ఒకసారి తీర్మానం pass అయిన తరువాత అతను దాని నమలుపరిచే ఉద్యోగస్తుడుగామాత్రమే వుండాలి. గ్రామాలలో పోరంబోకుల వ్యవహారం వున్నది. గ్రామాలలో అనేక రకాల పోరంబోకులుంటున్నాయి. రోడ్డు మార్జిన్ ప్రక్కనున్న పోరంబోకు, కుంట పోరంబోకు, village side porambokes యిలాంటివన్నీ వుంటున్నాయి. వీటి Administration అంతా సంపూర్ణంగా పంచాయతీలకివ్వాలి. Town side Porambokes వున్నాయి. అక్కడి బీదలు 80, 40, 100 పళ్లనుంచీకూడ ఆక్రమించుకొని యిళ్లు వేసుకొని వుంటున్నారు. వాటిని assign చేసి కబేళాలకు యివ్వడానికి రెవెన్యూ అధికార్లకు తప్ప పంచాయతీకి అధికారంలేదు. Formal గా పంచాయతీని అడుగుతారు, వారు సరేఅనవచ్చు. గాని అమలు చేయడంలో రెవెన్యూ అధికార్లు పెట్టే మడతపేచీలవల్ల మనుమల, మునిమనుమలతరాలు దాటిపోయినా కబేళాలు రాకుండా వుండిపోతున్నాయి. Town side Porambokes మీద, Road margin Porambokes మీద, చెరువు, కుంట పోరంబోకులమీద పంచాయతీలకు Control వుండాలి వాటిని పంచాయతీయే administer చేయాలి. వాటిపైన రెవెన్యూ డిపార్టుమెంటుకు ఏ విధమైన అధికారం లేకుండా చేయాలి Town లో యిళ్లు వేసుకున్న స్థలాలు అభ్యంతరకరమైనవి కాకపోతే ఆ యిల్లు వేసుకున్న వారుండడానికి కబేళా గ్రాంటు చేసే అధికారం పంచాయతీకి యివ్వడం మంచిది. ఇప్పటివలె యిట్టి అధికారాలు రెవిన్యూ అధికారుల చేతిలో అట్టేపెట్టవలసిన అవసరం ఏమీలేదు. Land acquisition కు సంబంధించి procedural troublers వుంటున్నాయి. ఆఫీసుకట్టుకోడానికో, లేక community purpose కు బిల్డింగు కట్టాలనో procedural troubles వుంటున్నాయి. వాటిని simplify చేసి నేరుగా పంచాయతీయే acquisition జరిపేటట్టు చేస్తే మంచిది. ఇక, Inspecting Officers కు సంబంధించి వున్నది. ఇప్పుడు ఉన్న set up లో మధ్యవుండే Inspecting Officers పని post office పనిలా వుంటుంది. Divisional Panchayat Officer అని ఒక పేరుపెట్టారు. వారికి ఏవిధమైన అధికారాలుకూడ లేవు. అప్పుడప్పుడు రావడం, చూడడం, అంతే. పంచాయతీ బోర్డు పంపించే కాగితాలను ఆయన దగ్గర వారంరోజులో, 10 రోజులో, నెలరోజులో అట్టేపెట్టుకొని సంతకంపెట్టి submitted అని పైకి పంపించడం తప్ప యిక వేరే అధికారం

లేదు. అందువల్ల ఆ Inspecting Officers post తీసేసి, red-tapism ను తగ్గిస్తే మంచిది. పంచాయతీకి engineering services అని ఒకటి ఏర్పాటుచేశారు. వాటి మీద పంచాయతీ బోర్డుకు ఏవిధమైన కంట్రోలుగాని, అధికారంగాని లేదు. వారు independent officers గా యిష్టంవచ్చినట్లు వ్యవహారం నడుపుతున్నారు. ఇప్పుడు major panchayats కు, లేక group of panchayats ఒక Executive Officer ను వేస్తామంటున్నారు. వారికి ఇంజనీరింగు వారికి సరిపోయేలా సూపర్ వైజర్ కేడరు లోనో, ఓవర్సీరు కేడరులోనో ఒకరిని appoint చేసి వారు group of panchayats క్రింద Subordinates గా function చేసేటట్లు చేస్తేమంచిది. ఇప్పుడు వారికోసం ప్రభుత్వం చాలపెద్ద మొత్తాలు తీసుకుంటోంది మా పంచాయతీకి పంచాయతీ సర్వీసెస్ కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం 3 వేల రూపాయలు తీసుకుంటోంది. ఆ 3 వేల రూపాయలతో మేము ఒక సూపర్వైజరును, ఒక ఓవర్సీరును వేసుకోవచ్చు. అట్లా అయితే, మా పనులు సక్రమంగా ready గా సాగడానికి అవకాశం వుంటుంది. అట్లా చేస్తే మంచిది ఇప్పుడు ఒక సూపర్ వైజరును, ఒక ఓవర్సీరును 40, 50 పంచాయతీలకు incharge గా పెట్టడం, వారు ఎప్పుడూ ఏదో పనిచేస్తున్నట్లు అగుపడడం తప్ప, ఏ పని లేకుండా వుండడం జరుగుతోంది. ఇటువంటి పద్ధతి పనికిరాదు.

డా॥ యం. చెన్నారెడ్డి —అధ్యక్షా, మొదటి reading లో చాలా మంది గౌరవ సభ్యులు వారికిఉండే అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అమూల్యమైన సలహాలు ఇచ్చారు. అన్నింటిని గురించి ఇప్పుడు చెప్పడం సాధ్యంకాదు. భావ్యం కూడాకాదు జాయింట్ సెలక్టు కమిటీ అనేదానిని పెట్టుకుని అందులో బాగా వివరాలు చర్చించుకొనే అవకాశం కలిగించుకోవాలనే ఉద్దేశ్యం ఉంది కాబట్టి నేను గౌరవసభ్యులు లేవదీసిన సమస్యలపైన, అభిప్రాయాలపైన ప్రభుత్వధోరణి కాని నిర్ణయాలలో మార్పులు కాని చెప్పడం సాధ్యంకాదని మనవి చేస్తున్నాను. కొన్ని స్థూలమైన విషయాలపై వీలైనంత క్లుప్తంగా కొన్ని విషయాలు మాత్రం మనవి చేస్తున్నాను. ఈ బిల్లులో వుండే కొన్ని అంశాలపైన గౌరవ సభ్యులు కొందరు హర్షాన్ని, ఆమోదాన్ని ప్రకటించినందుకు వారికి నా కృతజ్ఞతలు. Secret ballot పెట్టడం, పంచాయితీబోర్డు ప్రశిడెంటుపైన vote of no confidence పెట్టడానికి అవకాశం ఉండడం, బంజరు భూములు, unreserved forests సంబంధించి అధికారాలు అదనంగా ఇవ్వడం మొదలైన వాటికి వారు తమ ఆమోదాన్ని, సంతోషాన్ని ప్రకటించారు ఈ vote of no confidence ను గురించి విమర్శ చేస్తూ ఇది ఇచ్చారని సంతోషపడడానికే ఉపయోగ పడుతుంది, కాని మరేమీ ప్రయోజనంలేదు అన్నారు వావిలాల గోపాలకృష్ణయ్య గారు 2/3 అన్నారు. అసలు ఉన్న 3/5 కొంచెం, 1/15 తక్కువ అనుకోండి. ఈ విధంగా restriction పెట్టడం మంచిదికాదు, bare majority తో vote of no confidence పెడితే సరిపోతుంది అన్నారు స్థూలంగా ఆలోచనచేస్తే ఇది చాలా సమంజసంగా కన్పిస్తుంది. అంగీకరించాలనే డెమాక్రసీమీద విశ్వాసం ఉండే ప్రతి మనిషికి అనిపిస్తుంది. కాని democratic practiesలో బాగా ముందుకుపోయి democratic

tradition ను ఆచరణలో అలవాటు చేసుకొనిన దేశాలలో కూడా కొన్ని కొన్ని సందర్భాలలో 2/3, 3/5 ఈ రకంగా పెట్టుకోడం కన్పడుతోంది. ప్రతి విషయం simple majority తోనే చేయడంలేదు. నాకు సంతోషమే అనిపించినా, practical difficulties కలుగజేస్తుందనే, ధోరణితప్ప, నిజానికి మెజార్టీలేకుండా పనిచేసే ప్రెసిడెంటును చూస్తే గౌరవించడానికి ఏమనిపికీ ఒప్పదు. ఏవిధంగా నిలబెట్టుకొంటున్నాడనేదిలేదు. బలంగా పని చేస్తాడనే విశ్వాసం కూడా కనిపించదు. ఒకటి, రెండు మెజార్టీ కొరకు తన్నులాడుకుంటూండే మనిషి చేసేది ఉండదు. ఇంత న్యాయమైనదిగా కనబడ్డా, ఆచరణలోఉన్న వ్యవహారాలలో దానిని ప్రత్యేకించి ఒక్కసారి మార్చాలని ఆలోచన చేయడం కష్టం అనిపిస్తుంది. గ్రామ సభలను గురించి కూడా చెప్పారు. చాల మంచిదే. గ్రామంలోని జనసామాన్యం నుండి అందరి ఓటర్ల నుండి ఏ విషయాలపై ఆమోదం పొందాలో చెప్పబడ్డది. Administrative report ను పెట్టడం, క్రొత్త taxation వారిముందు పెట్టడం, కార్య క్రమాలమీద వారి అభిప్రాయాలు తెలుసుకోవడం, ఆ ఊరిలోని internal రోడ్లు కాని డయినేజి మొదలైన పనులు వారి ముందు పెట్టడం ఇవన్నీ ఉన్నాయి. బాగా అభివృద్ధి పొంది మంచి చైతన్యంతో పనిచేసే సంఘాయితీ కమిటీలు మన రాష్ట్రంలో ఉన్నాయి. ఏమి ప్రయత్నం చేయకుండా, ఏమిటి, ఎందుకు చేస్తున్నారో కూడా అర్థం చేసుకోలేని పంచాయితీలు కూడా ఉన్నాయి. ఇటువంటి రెండు రకాలు ఒకే ప్రాంతంలో, ఒకే జిల్లాలో, ఒకే తాలుకాలో కూడా పనిచేసే సందర్భాలున్నాయి. వీటి నన్నింటిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సభలకు ఏ పనులు అప్పగించామో ఆలోచించవలసిఉంది. ఉభయ ప్రాంతాలలోను చాలా చైతన్యంతో పనిచేసే చోట్ల గ్రామ సభలను బహిరంగ సభలుగాచేసి సంతృప్తిపడితే చాలదనే వ్యాఖ్యానం సరిపోవచ్చును. ఒక గౌరవ సభ్యులు చెప్పినట్లు వారి అంగీకారంతోనే tax వేయాలని స్థూలంగా చెబితే మంచిదే మరొక గౌరవ సభ్యుడు కావాలంటే అధ్యక్షుని తీసివేసే అధికారం వారికి ఉండాలని, direct elections వల్ల అతనికి ప్రతిపత్తి, status పెరుగుతుందని, recall చేసే అధికారం ఉంటే మిగతా మెంబర్లతో ప్రమేయం లేకుండా, ఆచరణలో ఇబ్బంది లేకుండా ప్రెసిడెంటు వ్యవహారం చేయ వానికి వీలుంటుందని చెప్పారు. ఇనరల్ బాడీలో vote of no confidence తీసుకువచ్చి ప్రెసిడెంటును తీసివేసే అధికారం, recall చేసే అధికారం చూస్తూంటే చాలా progressive గాను, ఆ చరణలో పెట్టడానికి సాధించుకోవలసిన goals, ideals, ధ్యేయాలుగా ఉన్నాయని నేను అనుకుంటున్నాను. అందులో నా కేమీ శేషాభిప్రాయం కనబడడం లేదు. కాని మనం మొదలు పెడుతున్న experiment లో ఈ stage లో general body గా గ్రామ సభ ఇవన్నీ చేయాలంటే కష్టమైన పని. తానుతాను మన అనుభవాన్ని బట్టి కొంత interest కలిగినట్లు అయితే వచ్చే చైతన్యాన్ని బట్టి ముందుముందు ఈ విషయాన్ని ఆలోచిస్తే ఆలోచించవచ్చును. కాని ప్రస్తుతం ఉన్నస్థాయిలో అనుభవం దృష్ట్యా కొంత కష్ట సాధ్యంగా కనబడుతోందని మనవిచేస్తున్నాను. నిజమే—మనం risks తీసుకోవాలి. క్రొత్త experiment చేస్తున్నపుడు వారికి అదనంగా అధికారాలు ఇచ్చి

వ్యవహారాలు చేయాలనుకొంటున్నపుడు కొంత risk తీసుకోవడం అవసరం. దానివల్ల ఎక్కువ తప్పులుపడినా ఎక్కువ ప్రమాదాలుండక పోవచ్చునని ఊహించడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను. వెంకటరావుగారు చెప్పారు పంచాయతీ కంట్రాక్టరు కాకుండా ఉంటే చాలదు, ఎక్కడ కంట్రాక్టరుగా ఉన్నా పెట్ట వద్దని అన్నారు. శాసన సభ్యుడుగా ఇక్కడ ఉన్నవారికి సెంట్రల్ గవర్నమెంటులో కంట్రాక్టు ఉంటే పరవాలేదు. రాష్ట్ర ప్రభుత్వంలో మాత్రం కంట్రాక్టు ఉండకూడదనేది general convention-people's representative Act లో కూడా ప్రొవిజన్ వుంది. దుర్వినియోగం జరుగకుండా స్వలాభానికి ఉపయోగపరచకుండా ఇటువంటి ప్రొవిజన్ చేశారు. Contractors as a class ఎక్కడ వున్నా ఒకటే, పంచాయితీబోర్డు మెంబరు జిల్లా పరిషత్తు కంట్రాక్టులలో యిష్టంవచ్చినట్లు చేయడానికి వీలుంటుందనేది దూరమైన విషయంగా కనిపిస్తుంది. అది కాదని నేను అనడంలేదు కాని remote possibility అనిమాత్రం చెబుతున్నాను పైన వుండే జిల్లాపరిషత్తు మెంబర్లు క్రింద పంచాయితీ కంట్రాక్టర్లు కాకూడదంటే ఎక్కువ ఉపయోగం ఉంటుందేమో అనుకుంటాను. పంచాయతీ మెంబరు జిల్లాపరిషత్తు Executive Engineer ను దబాయిస్తాడనడంకంటె జిల్లాపరిషత్తు మెంబరుగా వుంటే దబాయిస్తాడేమో! రోడ్లలో material సరిగా వాడకుండా వుండడానికి చూస్తాడేమో! ఈ విధంగా ఊహించడానికి నాకు వీలు కనిపిసోంది. నిజానికి ఈ integration bill ను చేయడం చాలా కష్టమైన పని. సున్నం, పసుపు కలిస్తే ఎరుపు అయిందనే విషయం గౌరవ సభ్యులు విచక్షణా దృష్టితో చెప్పవలసిన విషయం. లోపాలుంటే ఉండవచ్చును. ఆంధ్రలోను తెలంగాణాలోను ఉండే రెండు ప్రొవిజన్సు కలిపి వీలైనంతవరకు ఐందులో వీర్వాటు చేశారు. ఈ process లో కొంత centralization of powers, కమిషనర్లకు, కలెక్టర్లకు చాలా powers వచ్చాయి. ప్రత్యేకించి పంచాయితీ Executive Officer over and above the head of the Panchayat Committee or the President ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు పంచాయితీ ప్రెసిడెంటుపై Executive Officer కు సంపూర్ణమైన powers యిచ్చి పంచాయితీ కమిటీని over ride చేసి ignore చేసే పరిస్థితి కలుగకుండా వుండాలనే విషయం మాత్రం నేను అంగీకరిస్తున్నాను ఇపుడుండే arrangements లో రూల్సులో కాని యాక్టులోగాని మార్పులు చేసుకోడానికి వీలుంటుందేమో చూడవచ్చును. Executive Officer ఏమీ అన్యాయం చేయలేదని అనవసరంగా అతనిపై బాధ్యత పడవేస్తున్నారని కొందరు గౌరవ సభ్యుల అనుభవం వుంది. పేర్లు, ఉదాహరణలు చెప్పడంలేదుకాని Executive officer అన్యాయం చేయలేదు, పంచాయితీ ప్రెసిడెంటు వత్తిడివల్ల చిక్కులలోపడ్డాడు, demotion కూడా వచ్చిందని cases గౌరవ సభ్యులు తమ అనుభవంతో ప్రభుత్వంవద్దకు నావద్దకు representation చేయడం ఉంది. కాబట్టియిది cutting across both sides కనుకమనం జాగ్రత్తగా చేసుకోవలసివ అవసరముంది, దీనిగురించి సెలెక్టు కమిటీలో ఆలోచించితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. Townships గురించి institutional colonies గురించి

చెప్పారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు యూనివర్సిటీకి సంబంధించి చెప్పిన పరిస్థితులు ఎట్లా ఉన్నాయో వారి ఉపన్యాసమును సంపూర్ణముగా అర్థం చేసుకుని assimilate చేసుకొనడానికి సాధ్యము కాలేదని అంగీకరిస్తూ దీనిని ఎట్లా cover చేసుకోగలం. మదరాసులో వ్యవహారం ఎట్లా ఉంది అనే వివరాలు సెలెక్టుకమిటీ స్టేజిలో ఆలోచన చేసుకొనడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. న్యాయపంచాయితీలగురించి చెప్పారు. ఇప్పుడు మనం ఏర్పాటుచేస్తున్న న్యాయ పంచాయితీలకు అవకాశం యివ్వాలి. కాని న్యాయపంచాయితీలకు అధికారాలు యిస్తూ conciliation కు అవకాశం యిచ్చినప్పుడు confinement కూడా కలిగిస్తే hardships కు దారితీస్తాయి. Hard cases రాకుండానికి వీలుందని చెప్పారు. నాకు ఆ విధముగా ఏమీ అనిపించడంలేదు. కొన్నికొన్ని కేసులలో యీనాడు ఉండే సొసైటీయొక్క structure గాని political and democratic set up యొక్క వాతావరణంగాని గ్రూపులు పార్టీ పాలిటిక్సు వ్యవహారాలు గాని, ధనవంతులు-బీదవారు, ఈకులం, ఆకులం అనే తత్వములు వాటిని ఒకేసారి కాదని ముందుకు పోవడానికి వీలులేదు. ఎక్కడో ఒకచోట అనుభవం మొదలు పెట్టాలి. ఎక్కువ ప్రమాదంగా లేకుండా ఉండే పరిస్థితులలో చేశాము. ఇంక confinement ఎంతవరకు ఉండాలి, ఎంతవరకు తగ్గించాలి. Conciliation మొదలగు అంశాలలో యిప్పుడుగాని తరువాతగాని మార్పులు చేసుకొనడానికి వీలుంటుందేమో. ఇది ఒక beginning గా చిన్నచిన్న తగాదాలు ప్రతిదీ కోర్టులకు పోవడం న్యాయంకారు. న్యాయపంచాయితీలనుండి కోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి సంపూర్ణంగా వీలుందని మనవిచేస్తున్నాను. Act లోకూడా provision ఉంది. అది సరిపోదని చెబితే దానిగురించికూడా ఆలోచించడానికి వీలు కలుగజేసుకుందాము. గ్రామసభలగురించి ఒక విషయం చెప్పడంమరచాను గ్రామసభలు చేసేటప్పుడు యిక్కడే సంపూర్ణంగా బడ్జెటును approve చేయడం పంచాయితీ ప్రెసిడెంటును తీసివేసి మంచి extreme కి అధికారాలు యివ్వడం లేదు. నిజమేకాని క్లాజులోనే clear గా views పైన due consideration పంచాయితీ కమిటీవారు యివ్వాలి అని ఉంది. గ్రామ సభలో యీ కార్యక్రమాలు మంచివికావని చెప్పిన అభిప్రాయాలను పంచాయితీ కమిటీవారు దృష్టిలో పెట్టుకోవాలి. ఆచరణలో ఎవరు వింటారనవచ్చు. ఏదో callousness వలన indifference to democratic appreciation వలన కావలసినంత responsive గా లేకపోవడం, అదివేరు. కాని responsive గా ఉండడాన్ని leadership ను develop చేయడం అవసరం. ఆ step యిందులో ఉందని సభవారి దృష్టికి తేవడం అవసరంగా భావిస్తున్నాను. కాబట్టి యీ సందర్భంలో యింతకన్న అదనంగా చెప్పకుండా ఒక విషయం మాత్రం స్పష్టపరచి ముగిస్తున్నాను. సర్పంచ్ అనేపదం ఏమీ బాగాలేదన్నారు. అది ఇంగ్లీషు "సర్" కాదు. హిందీ "సర్", శ్రీగోపాలకృష్ణయ్యగారు సామ్రాజ్య వాదులకాలంలోని ఇంగ్లీషు పదమని శలవిచ్చారు అది హిందీ 'సర్' అనగా తల మాణిక్యం అన్ననూట. పంచాయతీ సభ్యులలో తలమాణిక్యంగా అధ్యక్షుడు అనడం తప్ప మరేమీకాదు. అది యిదివరకు తెలంగాణా ఆక్టులో ఉంది. ఆ పదం బాగు లేదని

చక్కని పదాన్ని సెలెక్టు కమిటీలో evolve చేసుకొనడానికి వీలున్నదని ఆ విధముగా evolve చేస్తే సంతోషిస్తాము. అది ఇంగ్లీషు 'సర్' కాదని స్పష్టపరుస్తున్నాను

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇంగ్లీషు 'సర్' కాదన్నారు. అది హిందీలోంచి ఇంగ్లీషుకి పోయి రెండూ కలిసిన అర్థంవస్తున్నది.

(శ్రీ డా. ఎం. చెన్నారెడ్డి:— సెలెక్టు కమిటీస్టేజీలో చక్కని పదాన్ని రూపొందించుకోగలమేమో చూద్దాం అదేకాక Executive Officers అనే పదం నాకు తృప్తిగాలేదు. పంచాయతీ కమిటీలకు సంబంధించిన మ్యునిసిపాలిటీలకు సంబంధించిన Executive Officer అనే పదాన్ని తీసివేసి చక్కని పదం తెలుగులో నిర్ణయించడానికి పండితులతో సమాలోచనలుజరిపి ఉల్లేఖకరమైన అర్థం కలిగించే పదాన్ని వెదుక గలిగితే దొరకితే తప్పకుండా ఉపయోగించు కొనవచ్చు ఆ తెలుగు పదాన్ని ఆక్టులో ప్రవేశపెట్టడానికి అభ్యంతరం ఉండదు. అటువంటి ఆలోచనలు అప్పుడు చేసుకోవచ్చు. Taxation గురించి క్రొత్తవి విధించాలంటే ప్రభుత్వం notification యిచ్చి రెండు Houses ఆమోదం పొందడానికి క్లాజులు పెట్టాం ఒకసారి మంత్రి కాదంటే Cabinet చెబితే వింటారు. మంత్రి చేసినది Cabinet అంగీకరిస్తారు. Cabinet వారు పార్టీ పెద్దలను సంప్రదించడం యిదంతా జరుగుతూ ఉంటుంది. రెండు సభల ముందు పెడితే sensitive గా responsive nature తో వీలయినంతవరకు విమర్శకు అవకాశం ఉంటుంది. వారి పరిభాషలో ప్రభుత్వం "మొండి"గా నోటిఫికేషను యిచ్చిందనుకోండి. ఇక్కడ రెండు సభల ఆమోదాన్ని ప్రవేశపెట్టడంలో strong criticism వస్తుంది దానిని ప్రభుత్వందృష్టిలో పెట్టుకొనడానికి మంచి వాతావరణం కలుగుతుందని విశ్వాసం ఉన్నవారిలో నేను ఒకడను నోటిఫికేషను రెండు సభల ఆమోదం పొందాలనే ప్రొవిజను అంతబాధాకరంగా పరణమించదనే విశ్వాసంతో మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ కొద్దిపాటి మాటలతో పంచాయితీ బిల్లు మొదటి రీడింగును సభవారు ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker —The question is.

"That the Andhra Pradesh Village Panchayats Bill, 1962 be read a first time."

The motion was adopted

Dr. M. Chenna Reddy —I beg to move.

"That the Andhra Pradesh Village Panchayats Bill, 1962 be referred to a Joint Select Committee consisting of 32 members, (* 24 members from this Assembly and 8 members from the Legislative Council); that this Assembly recommends to the Council that the

Council do join the said Joint Select Committee and communicate to the Assembbly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee.

*1 Dr M. Chenna Reddy, Minister for Planning and Panchayati Raj.

2. Sri L. Lakshmana Das.

3. Sri Raobhavana Seetharamaswamy.

4. Sri Yesupadam.

5. Sri T Saynasi Naidu (Gajapathinagar).

6. Sri Chinnappa Reddy.

7. Sri S Jaya Raju.

8. Sri M. Baga Reddy.

9. Sri P. Narsa Reddy.

10. Sri Goka Ramalingam.

11 Sri B. Ramulu.

12. Sri T. Hayagreevachary.

13. Sri J. Vengal Rao.

14. Sri A. Sanjeeva Reddy.

15 Sri T Nagi Reddy.

16. Sri P V. Ramana.

17. Sri Padala Syama Sundar Rao.

18. Sri N. Srinivasa Reddy.

19 Sri Vithal Reddy.

20. Sri Kudupudi Suryanarayana.

21. Sri Gowthu Latchanna

22. Sri Ramachandra Rao Deshpande.

23. Sri G. Narsi Reddy.

24. Sri J. Malla Reddy.

Mr. Deputy Speaker :—Motion moved.

Mr. Deputy Speaker :—The question is:

"That the Andhra Pradesh Village Panchayats Bill, 1962 be referred to a Joint Select Committee consisting of 32 members, (*24 members from this Assembly and 8 members from the Legislative

Council); that this Assembly recommends to the Council that the Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee

1. Dr M. Chenna Reddy, Minister for Planning and Panchayati Raj.
2. Sri L Lakshmana Das
3. Sri Raobhavana Seetharamaswamy
4. Sri Yesupada .
5. Sri T. Sanyasi Naidu (Gajapathinagar).
6 Sri Chinnapa Reddy.
7 Sri S Jaya Raju
8 Sri M Baga Reddy.
9 Sri P Narsa Reddy
10 Sri Goka Ramalingam
11. Sri B Ramulu.
12. Sri T. Hayagreevachary
13. Sri J Vengal Rao
14 Sri A. Sanjeeva Reddy.
15. Sri T Nagi Reddy.
16 Sri P. V Ramana
17. Sri Padala Syama Sundar Rao.
18 Sri N Srinivas Reddy.
19 Sri Vithal Reddy.
20 Sri Kudupudi Suryanarayana.
21 Sri Gowthu Latchanna
22. Sri Ramachandra Rao Deshpande.
23 Sri G Narsi Reddy.
24. Sri J. Malla Reddy.

The motion was adopted.

(*Mr. Speaker in the Chair*).

THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLAPARISHADS (AMENDMENT) BILL, 1962.

Dr M. Chenna Reddy:— I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill 1962 be read a first time."

Mr Speaker:— Motion moved.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— I raise apoint of Order Sir, ఈ బిల్లు మీద 21 వ తేది వేశారు. కాని నిన్న సాయంత్రము మాకు supply చేశారు.

Rule 103 (C) When a Bill is introduced or on some subsequent occasion, the member-in-charge may move that the Bill be read a first time

Provided that no such motion shall be made before the expiry of seven days from the despatch to each member of a copy of the Bill with the Statement of objects and Reasons unless the Speaker in exercise of his powers to suspend this provision, allows the motion to be made.

స్పీకరుగారికి సర్వఅధికారాలు వున్నవనుకోండి ఇది చాల important Bill. నిన్న అసెంబ్లీలో మాకు పంచిపెట్టారు. అసెంబ్లీ సభ్యులకు మాత్రము నిన్న circulate చేశారు తమకు నోటీసు ఇచ్చారు. మాకుకూడ నోటీసు ఇవ్వవలసిన అవసరము ఉన్నది. వారము రోజులు ముందుగానే ఫలానా బిల్లు ఇక్కడ ప్రవేశపెట్టబడుతుందని బిల్లుకాపీతోసహా నోటీసు ఇవ్వాలనివుంది. మొట్టమొదట Business Advisory Committee నిర్ణయించిన ప్రోగ్రాములో ఇది mention చేయలేదు. నిన్న Business Advisory Committee నిర్ణయించినదేమో నాకుతెలియదు. Pre-requisities పూర్తిచేసిన తర్వాత Business Advisory Committee పెట్టవలసివుంటుంది. మాకు నోటీసుఇవ్వకుండా Bussiness Advisory Committee కి నోటీసు ఇవ్వడము ఎన్నడూ స్వీకరించబడదు. With all respect to the Business Advisory Committee, I uphold the House. ఇప్పుడు ఈ బిల్లు తీసుకొని రావడానికి వీలులేదు. చర్చచేయడానికి అవకాశము లేదు తమరు ఒకవేళ waive చేసివుండవచ్చు. మా ఇబ్బందులు చెప్పుకోవాలి. ఇది చాల complicated Bill. Select Committee కి పోతున్నదని అంటున్నారు. సెలక్టు కమిటీలో కొందరు వుండవచ్చు. కొందరు వుండకపోవచ్చు. కాబట్టి ఇది సరియైన పద్ధతి కాదనిచెపుతూ ఈ point of order raise చేస్తున్నాను.

Mr. Speaker:- Personally, I am reluctant to use my discretion arbitrarily. In this particular case, the Business Advisory Committee met yesterday somewhere at about 1-45 P. M and all the leaders of the parties were there It was brought to their notice and it was discussed also. When the leaders of the parties agreed to have it placed before the House to-day itself, naturally I thought there would not be very serious objection in the House also for moving this Bill to-day. It is true, as Mr. Vavilala Gopalakrishnayya pointed out that sufficient notice was not given. But all the same since we are now only in the first reading, and this is also going to be referred to the Joint Select Committee at a later stage, there will be ample opportunity to discuss this important Bill There will be enough scope when the report of Joint Select Committee is received and when clause by clause is taken up. So I consider that I have been justified in waiving notice in this case.

డాక్టర్ యమ్. చెన్నారెడ్డి:— అధ్యక్షా, ఈ బిల్లును House ముందు సమర్పించడములో జరిగిన విలంబనానికి గౌరవసభ్యులు చెప్పిన అభిప్రాయము నేను బాధపడుతున్నాను అధ్యక్షులవారు, గౌరవసభ్యులు అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ, ఈ ఆలస్యానికి కారణము నేను వెనుక ఒకసారి మనవిచేశాను. బిలయినంత వరకు House కు బయట కూడ consult చేసి సలహా తీసుకొనడము అవసరము ఎక్కువవున్నదేమో అని మనవిచేశాను. అసెంబ్లీ సభ్యులలో 87 మంది సమితి అధ్యక్షులు, పరిషత్తు అధ్యక్షులుగానున్నారు. వారందరితోను సమాలోచన జరపడానికి ఇంతకాలము ఆపినాము. చివరినిముషములో కూడ బిలయినంత వరకు సలహాలు తీసుకొని ఇమడ్చడమే జరిగింది. ఈ House కు సమయము ఇవ్వకుండా చేయాలనే గురాలోచన లేదు. అయినా నాకు బాధగావుంది. తుమాపణ కోరుతున్నాను ప్రధాన మార్పులు ఏమైన చేయడానికి బిలుంటుందేమో చాల ప్రయత్నం చేశాము ఈ House లో సభ్యులు చాల పట్టుదలగా చెప్పుకొనే మాటలు పూర్తిగా ఈ బిల్లులో భాగముగా అంగీకరించడానికి బిలుపడనందుకు విచారము చెప్పవలసి వున్నది ముఖ్యముగా పంచాయితీసమితియొక్క స్వరూపము ఎట్లావుండాలి? ఇప్పుడు పంచాయితీలలో ఏ జనసంఖ్య వున్నప్పటికి పంచాయితీల ప్రెసిడెంట్సుగా ఎన్నికయి, వారందరుకలిసి సమితిగా constitute అయి వారిలో ఒకరిని సమితి ప్రెసిడెంటుగా ఎన్నుకొంటున్నారు. ఈ పద్ధతిలో పంచాయితీల అధ్యక్షులను కార్లలో తీసుకొనిపోయి ఓటింగువిషయములో చిక్కులు కలుగచేస్తున్నారు అని చాలమంది గౌరవసభ్యులు చెప్పారు దీనిని తొలగించడానికి సమితి ప్రెసిడెంటుకు డైరెక్టు ఎన్నికపెడితే బాగుంటుందని చెప్పారు. దీనిలోవున్న ఇబ్బందులను గురించి చాలమంది సభ్యులు చెప్పారు. పంచాయితీని unit గా పెట్టుకొన్నాము. ఆ basis మీద సమితి function చేయాలి కాబట్టి పంచాయితీ ప్రెసిడెంటుకు సమితిలో స్థానము వుండాలి అవిధముగా సమితులలో వారికి స్థానము ఇస్తే బాగుంటుంది. అవసరమైతే additional representation ఇవ్వవచ్చుననేమాట అన్నారు. పంచాయితీసమితి ప్రెసిడెంటు డైరెక్టుగా ఎన్నికయితే పంచాయితీల ప్రెసిడెంట్సుతో సంబంధము వుండదు. పంచాయితీసమితులు party basis మీద function చేస్తున్నవి ఆ పార్టీకి చెందినవారు వారి candidate ను పెట్టుకొనడము జరుగుతుంది ఇందులో looseness, weakness వున్నమాటనిజమే కాబట్టి డైరెక్టు ఎన్నికవల్ల ఉపయోగము వుండదని కొందరు చెప్పారు ఈ వివిధ అభిప్రాయాలను వేరు వేరు సందర్భాలలో ఆలోచన చేశాము. కాని యీ విషయాలు దీనిలో చేర్చజాలనందుకు నా విచారాన్ని ప్రకటిస్తున్నాను. పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల Standing Commitees లో M. L. A. లు, M Ps. వుండాలా వుండకూడదా అనే సమస్య వుంది. M. L. A. లు ఇందులో సభ్యులుగా వుండి office ను hold చేస్తే లాభము కలుగుతుందని, status వుంటుందని guidance బాగా వుంటుందని ఒకవాదము. వారు అట్లా వుండడమువల్ల democracy develop కావడానికి అడ్డు వస్తుంది. వీరు advice ఇస్తేనే బాగుం

టుంది, సభ్యులుగా వుండి vote చేసే right లేకుండా వుంటే బాగుంటుందనే మరొక అభిప్రాయము వుంది. ఈ అభిప్రాయములను చర్చించిన సంగతి చాలా మందికి తెలుసు. పంచాయితీ కమిటీలలో M. L. A. లు interfere కాకూడదు. వారిలో కూడ ఈ భావం బలంగా వుంది అని అనుకున్నాము. పంచాయితీ సమితి లెజిస్లేటివ్‌లో కూడ గతంలో వున్న provision ప్రకారము MLA లు సమితి మీటింగులలకు వెళ్ళవచ్చును. చర్చలలో పాల్గొనవచ్చు. కాని ఓటింగు అధికారము లేదు. పదవులు పెట్టుకోకూడదని స్పష్టముగా వున్నది. వీటిలో ఎసంబ్లీ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, లోక్‌సభ సభ్యులు మెంబర్స్‌గా వున్నారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు కూడా ఎంగుకు అనే అభిప్రాయమును కొందరు వెలిబుచ్చారు. వీరు ఎందుకూడ ఉండరాదు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై ఒక నిర్ణయం తీసుకోవటం కష్టం అనిపించింది. పోయిన 18వ తేదీన ఈ సమావేశంపై దేవాదాయమంత్రి శ్రీ ఎస్. కె. డే. గారు వచ్చినప్పుడు వారి అభిప్రాయం అడిగాను. దానికి ఇన్ ఫార్మల్ కన్సల్టేటివ్ కమిటీలో వున్న 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఛైర్మనులను పిలిచాము. ఎం.ఎల్.ఏస్ వుండాలనే అభిప్రాయం అధికంగా చెప్పినట్లు వుంది. వుండకూడదని చెప్పిన వారు కూడా వున్నారు. ఈ విషయం సెలక్ట్ కమిటి స్టేజ్‌లో వైనలైజ్ చేస్తే బాగుంటుందని, ఇప్పుడు గవర్నమెంటు ఒక ముద్ర వేయటం సమంజసంగా వుండదని దానిని అలా వుంచాము. దానిని సెలక్ట్ కమిటి స్టేజ్‌లో ఆలోచించుకోవచ్చును. ఇక, ఎక్స్ అఫిషియోస్ మీటింగ్ రైట్ వుంచండి, ఆఫీస్ హోల్డ్ చేయకూడదు, పంచాయితీ సమితి ప్రెసిడెంట్ అయి ఎసంబ్లీకి కూడ ఎన్నుకోబడితే రెండింటిలో ఏదో ఒకటి ఎన్నుకోవాలి, రెండూ వుండకూడదనే అభిప్రాయాలను కొందరు వెలిబుచ్చారు. అవన్నీ సెలక్ట్ కమిటీలో పరిశీలిస్తానని మనవిచేస్తున్నాను.

Mr Speaker -You are aware of the observations made by Pandit Nehru, recently in Hyderabad just a week before.

Dr. M Chenna Reddy.—I have put the same thing in a very mild form

Mr Speaker:—Recently he has made some observations at some meeting It appeared in the Press also.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—తరువాత, ఇంకో ప్రధానసమస్య జిల్లా పరిషత్తులలోని స్టాండింగ్ కమిటీలకు కలెక్టర్ ఛైర్‌మన్‌గా వుంచకుండా ఒక నాన్ ఆఫీషియల్ ఎన్నుకొనేటట్లు వుంచే మంచిదని కొందరు ఈ మొదట్లో ఈ సభ ముందుకు వచ్చినప్పుడే వ్యక్తం చేశారు మరికొందరు నాన్ ఆఫీషియల్ వుంచే న్యాయం కలుగదని కలెక్టర్ వుండాలని కూడా చెప్పటం జరిగింది. కలెక్టర్‌ను దానినుండి విత్‌డ్రా చేయటం అవసరం అనే ఆలోచన వేరే విషయా

లను బట్టి కల్పితే కల్గవచ్చు ఆగష్టు ఒకటవ తేది నుండి డిప్యూటి కమీషనర్ అనేవారు లేకుండా చేస్తున్నామని ఇదివరకే మనవిచేశాను అప్పుడు కలెక్టర్ చైర్‌మన్‌గా వుంటూ ఈ రెండుపనులు కలసి చేయటం సాధ్యం కాదు ఉపయోగపడదు, వీలుకాదు, అని ఉద్దేశం వుంది. అయినా ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా దానిని యథాతథంగానే బిల్లులో వుంచాము. కలెక్టర్లను వుంచాలా తీసేయాలా అనేది సెలక్ట్ కమిటీలో ఆలోచించుకొందాము. ఇక స్టాండింగ్ కమిటీలకు మూడు సంవత్సరములకు ఒకసారి ఎన్నిక లవ్వడంవల్ల కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి. దానిలోని సభ్యులు కొందరు మీటింగులకురారు, సరిగా పాల్గొనరు. ఒకసారి ఎన్నికయిన తరువాత వారు మీటింగులకు వచ్చినా రాకపోయినా, చూసినా చూడకపోయినా కోరంవున్నా వుండకపోయినా, ఇంటరెస్ట్ తీసుకొన్నా తీసుకోక పోయినా వారు చివరివరకూ సభ్యులుగా వుండటం బాగా లేదు. అందువల్ల దానిలో స్టాగ్నేషన్ కన్పిస్తున్నది అందుల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రతిసంవత్సరం స్టాండింగ్ కమిటీలను ఎన్నుకొంటే బాగుంటుందనే ఆలోచనతో ఆ సూచన దీనిలో చేయబడింది. ఇక మీటింగులకు వరుసగా సభ్యులు రాకపోతే వారి సభ్యత్వం పోయే ప్రమాదం ఒకటి వస్తున్నది. చాలామంది ఎం. ఎల్. ఏ. లు జిల్లా పరిషత్తులలో, పంచాయితీ సమితులలో సభ్యులుగా వున్నారు. వారు మూడుసార్లు అక్కడ సమావేశాలకు వెళ్లకపోతే తీసేస్తున్నారనే కారణంవల్ల రెండోసారి బిల్లుతెచ్చినప్పుడు మెంబర్ కోరితే జిల్లా పరిషత్ అంగీకరించవచ్చు అని వుంచారు. కాని ఆచరణలో అదికూడా ఇబ్బందికరంగా ఉన్నట్లు కన్పించింది. ఎప్పటిలోగా తెల్పాలి, కోర్టుకు పోవటానికి కాలపరిమితి ఎంత వుండాలి, అనే విషయాలలో ఇబ్బంది కలుగుతున్నది కొందరు ఇష్టంవచ్చినప్పుడు తెల్పటం జరుగుతున్నది కొన్ని చోట్ల జిల్లా పరిషత్తు అధ్యక్షులు, సెక్రెటరీలు సకాలంలో చెప్పక ఎప్పుడో క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడు నోటీసులిచ్చి మీరు అప్పీలు చేసుకోండని చెప్పటం జరుగుతున్నది. అందువల్ల వారికి కొన్ని రక్షణలు కలుగచేస్తే బాగుంటుందనిపించింది అవన్నీ వివరంగా బిల్లులో వున్నాయి కనుక ఆ వివరాలను తిరిగి చెప్పి ఎక్కువ సమయాన్ని తీసుకొనదలచుకోలేదు. అయినా చివరి విషయం ఒకటి ఈ సందర్భంలో మనవిచేయాలనుకొంటున్నాను. జనరల్ డిస్కషన్ టైమ్‌లో చెబుతానని మనవిచేసియున్నాను నల్లజర్ల విషయం చాలామందిని బాధ పెట్టించిందని చాలామంది చెప్పారు ఎసంబ్లీ సమావేశంలో వున్నది కనుక ఆ విషయాన్ని కూడా ఇక్కడ చెప్పటం ధర్మమని అనుకొంటున్నాను. నల్లజర్ల విషయములో అన్ని వివరాలను ఉన్నతాధికారులతో, నాన్ అఫిషియల్స్‌తో, అక్కడ పని చేస్తున్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌తో సమిష్టిగా, ఒక్కొక్కరితో దినమంతా కలిసి మాట్లాడిన పిదప ఒక చక్కని వాతావరణం కల్పించటానికి వీలు అయినది. ఆ ఇన్సిడెంట్‌పైన నేను తొందరపడి చేశాననే రిగ్రెట్ ఆ పంచాయితీ సమితి

జరుగుతూంటుంది సంవత్సరం సంవత్సరం తగాదాలు పెట్టటానికి మంత్రిగారు ఆస్కారం కల్పిస్తున్నారా అనిపిస్తోంది. ఏమయినప్పటికీ ప్రతి సంవత్సరం ఎలెక్షన్లు పెట్టటం వాంఛనీయంకాదు.

ఒక సమితి బడ్జెటు పాస్‌చేయలేక పోవచ్చును. ఈ బిల్లు ప్రకారం దానిని డిస్ట్రిక్ట్ కలెక్టరు శాంక్షనుచేసి జిల్లాపరిషత్తుకు పంపిస్తారు జిల్లాపరిషత్తు చేయవలసినదేమంటే "shall approve" అని ఇందులో వ్రాశారు. వారు కూర్చొని చర్చచేసి మంచి చెడ్డా తేల్చి దానిని మార్చడానికి అవకాశం ఉండదా అని అడుగుతున్నాను "Shall approve" అని అనటంవల్ల, కలెక్టరు చెప్పాడు కాబట్టి ఆమోదించవలసినదే అంటే ఎట్లా? "Shall approve" అంటే ఆ విధంగా చేయటం కాదని మంత్రిగారి అభిప్రాయం అయినట్లయితే ఆ పదాలు మార్చి మరొక విధంగా వ్రాయించాలి.

రూల్సు విషయంలో ఏ రూలు ఎప్పుడు వస్తుందో తెలియదు. ఈరూల్సు అన్నీ చేరి Volumes గా తయారవుతున్నాయి రోజూ మారుస్తూంటే ఎట్లాగ? సంవత్సరానికో, ఆరు నెలలకో అసెంబ్లీ ముందు పెట్టి అటువంటి రూల్సు communicate చేయటమనేదికూడ జరుగుటలేదు చట్టములో లేని విషయాలు రూల్సుగా తీసుకురావటం జరుగుతోంది; చట్టానికి భిన్నమైన రూల్సు, ఆర్డరు communicate అవుతున్నాయి పంచాయితీ సమితికి పంపిన ఒక సర్క్యులర్ చదివాను Targets కూడ Director of Agriculture Office నుంచి పోయి, District Agriculture Officer నిర్ణయిస్తే పంచాయితీ సమితి వారు అవివిని pass చేయాలి. ఈ విధంగా చేయుటవలన పంచాయితీ సమితి యొక్క purpose ఏ విధంగా defeat అవుతుందో ఆలోచించమని చెబుతున్నాను. ఇదేనా decentralisation అంటే—అని అడుగుతున్నాను. Targets fix చేసుకొనుటకు సమితులకు వీలులేకుండ ఉన్నది. టెక్నికల్ విషయాలకు సంబంధించి ఏదైనా proposals సమితులకు పంపవచ్చును దానిమీద చర్చించి సమితి నిర్ణయం తీసుకొంటుంది. అంతేగాని ఒక హుకుమ్‌గా పైనుంచి ఆర్డర్సు జారీ చేయకూడదు. ఆ విధంగాచేస్తే purpose of the Samithi, defeat అయిపోతుంది D.A.O కుగాని ఎవరికైనాగాని సమితులకు, జిల్లా పరిషత్తులకు dictate చేసే అధికారం చట్టంలో యివ్వలేదు Dictate చేసేవిధంగా ఆర్డర్సు పంపితే చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని చెప్పవలసి వస్తుంది పైనుంచి ఏదైనా ప్రపోజల్సు పంపవచ్చునుగాని, అది హుకుమ్‌గా ఉండకూడదని మనవిచేస్తున్నాను. పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు సిబ్బందిని సెలెక్షన్ చేయటమనేది అధికారుల చేతులలో ఉంటే రాజబంధువులకు మాత్రమే ఉద్యోగాలు వస్తున్నాయి. ఈ పని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు వప్పజెప్పితే ఏదో వ్రాతపూర్వకమైన examination, select చేయుటకు ఒక సిస్టము ఉంటుంది. ఈ పరిషత్తులకు, సమితులకు సెలెక్టివ్ చేయటలో అటువంటిదేమి కనపడుటలేదు. ఈ పనంతా

పబ్లిక్ సర్వీసు కమీషన్ వారికి వప్పజెప్పటం భారమయితే అటువంటి పద్ధతులలో ఇంకొక సర్వీసు కమీషన్ పెట్టి సిబ్బందిని సెలెక్ట్ చేసుకుంటే బాగుంటుంది. లేకపోతే రాబందులులా తయారవుతోంది. వేసే staff ఎక్కువ; అక్కడ వని తక్కువ. అక్కడ work evaluate చేసేందుకు ఒక కమిటీనివేసి పరిసీలిస్తే నేను చెప్పిన విషయాలు బోధపడుతాయి. దానినిగురించి ఆలోచించాలని చెబుతున్నాను.

ఎలిమెంటరీ స్కూలు టీచర్సు ఉన్నారు. పంచాయితీ సమితులకు వీరిని transfer చేయుటకు అధికారం ఉన్నది. ఆ టీచర్సు ఏదో తప్పో బిప్పోచేసి punish చేయబడితే second appeal చేసుకునేందుకు వారికి హక్కులేదు. చాల చోట్ల ప్రెసిడెంటుమాట జవదాటే పరిస్థితి B D.O. కు ఉన్నదని అనుకోను. ఆ పరిస్థితులలో ఎలిమెంటరీ స్కూలు టీచర్సుకు second appeal చేసుకొనుటకు ఈ ఈ బిల్లులో అవకాశం కల్పించాలని, నేను చెప్పిన విషయాలన్నీ ఆలోచించి తగు విధంగా మార్పు చేయాలని కోరుతూ ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలనే ప్రతిపాదనను బలపరుస్తున్నాను—

Sri P Narasa Reddy (Nirmal):—Mr. Speaker, Sir, if the Bill moved by the hon Minister for Planning is persued, prima facie it looks as if the burning topics of the day, namely, whether Collectors should be the Chairman of the Standing Committees or not, whether members of the Legislative Assembly should have the right to vote at the Zilla Parishad meetings—have not been included in the Bill, but nevertheless, the assurance of the hon Minister on these aspects that they could be considered at the stage of the Select ommittee and then at the stage of further discussion on the Bill in the House, would be sufficient. At this stage, without going into the merits and demerits of those two aspects, I would invite the attention of the House to a few suggestions which I would submit to the Bill as presented.

So far as the elections to the Presidentship of Panchayat Samithis or Chairmanship of Zilla Parishads is concerned, there is a view that there should be direct elections It is easier said than done. it is easy to say that there should be direct elections and that direct elections would be better; but when the question of implementation comes, it has to be seen whether a directly elected President or Chairman can command the respect and confidence of other members of the Samithi or Parishad. If the President or Chairman directly elected cannot command the respect of the other members and if he is not taken into confidence by them, the President or the Chairman, as the case may be, cannot function well and he cannot enforce the resolutions passed or implement other things that he wants to. We cannot have the luxury of the American type of President with a reluctant Congress Even if the Congress does not approve of the President's measures there, he can still keep quiet for five years But here so far as the Samithi or the Parishad is concerned,—its day to day administration and day to day problems have to be dealt with effectively

by the President, who has got control over the B.D.O.'s he is also responsible to see that all things that are contemplated under the Act are implemented.

On the question of the tenure of the office of the President for five years, I would suggest that it is a good amendment. There have been suggestions that the tenure should be only for three years, and a five-year tenure was unnecessary. On this point, sufficient discussion had been raised during the debate on the Gram Panchayat Bill, and the same applies to the Samithi President's and Zilla Parishad Chairmen also Unlike the Municipalities or the Town Committees, the Samithi President will have to remain in office for five years; and the activities to be undertaken or functions to be discharged by him are varying in nature They cannot be discharged by him, under any policy or programme approved, within a short span of three years· the reason is that all the members are aware that once a member or a body is elected, it takes half a year or an year for that person or body to get into the programme. When the term comes to an end, another six months in advance are wasted for preparation for the incoming elections Thus a year is wasted for preliminaries in the beginning and another six months or so at the end for the coming elections. In these circumstances, the term of five years would be quite sufficient and the body or person elected could function well if the tenure is fixed for five years

The other point which has been suggested by the Bill is about the cessation of membership. There is an amendment suggested in the present Bill that the B.D.O. should be satisfied that a person has ex-facie ceased to be a member. Then only he can issue a notice, and on such intimation only the member concerned, will be deemed to be disqualified Under Section 11, the member concerned has got the right to approach a Court of Law for determination of the question whether he has ceased to be a member or not This small amendment is most welcome, inasmuchas the B.D.O. is a responsible officer and when the Legislature puts a duty on him that he should be satisfied as to whether a member has, ex-facie, ceased to be a member as such or not, he cannot arbitrarily or as a matter of course intimate the member that he has ceased to be a member. This also safeguards victimisation Supposing a Samithi President wants to victimise a member, hurriedly a meeting of the Samithi could be arranged and then without proper service of notice and without proper determination as to whether a particular member has or has not attended the meeting, he could be victimised There is thus scope for the Samithi President to victimise. But under the amended clause, that lucuna is mitigated to some extent.

Now, regarding the proposal to amend Section 14 I have to point out that if a Member who has been nominated to a Standing Committee of the Panchayat Samithi refuses to work or resigns to work on the Standing Committee it would be harsh to say that he would cease to be a Member of the Panchayat Samithi Now if any Member is unwilling to serve on the Committee, he will have to incur the displeasure

of being out of the Panchayat Samithi If he does not want to serve on the Standing Committee and yet is made to serve on the Committee, it would be merely waste of the money of the Panchayat Samithis by way of T.As. and other expenditure. If he does not want to serve the Standing Committee, a provision may be made that he may serve as Panchayat Samithi President Anyone, inspite of being a Member on the Standing Committee may be coopted as Member of the other Committees.

So far as the Election to Standing Committee is concerned, it is most welcome. In most of the Panchayat Samithis, un-wittingly members had been nominated and elected to various Standing Committees and most of them are not interested in their work For instance, there is a Standing Committee for Budget and various other subjects. Most of the persons who are not interested in the work have been nominated and they have little knowledge and they are unaware of the actual duties of those Standing Committees. Subsequently they find that they cannot effectively serve on the committee and there is no provision for resignation in that event in the Act and as such if the Standing Committees are allowed to run for five long years in which the Members so elected have no intention to serve, then the provision may be impracticable In my opinion it would be better if persons who are best fitted to serve the Committees are nominated instead of persons who do not take any keen interest in the work and which result in utter turmoil or dissatisfaction or members coming to loggerheads with one another

Coming to Sections 15 and 16, it has been provided that the Panchayat Samithis or Standing Committees thereof can have a right to invite persons having special knowledge in the subject to attend the Standing Committee meetings. In this case, I would suggest that there is no provision enabling the Chairman of the Zilla Parishad to attend the meetings of the Panchayat Samithis or the Standing Committees. The Collector, as a matter of right, can attend the meetings of the Panchayat Samithis and take part in the deliberations and other District Officers and other persons who are invited to attend, can also take part in the deliberations. But the Chairman of the Zilla Parishad who is the head of the entire unit of the District has no right whatever to attend the meetings. Now, supposing if a Samithi President is at loggerheads and belongs to a different party other than that of the Chairman, then it would be difficult for the Chairman of the Zilla Parishad even if he wants to take part in the deliberations or give this advice or to see to the smooth running of the Samithi work, to take part in the meetings. The Rajasthan Act has provided that the Chairman of the Zilla Parishad, as a matter of right without having the right to vote, can take part in the deliberations Therefore, I would suggest that this provision may be incorporated in our Bill namely, that the Chairman of the Zilla Parishad should have a right to take part in the deliberations of the Panchayat Samithis and Standing Committees. So far as elections to the Standing Committee for Education is concerned, in Panchayat Samithis or in Zilla Parishads, a member of the teaching staff may be elected, from among themselves,

to serve on the Committee, as we elect in the Council, because with the new experience of decentralisation, there are various problems confronting the teachers and the taught and they would be giving their valuable opinions, being members of the Standing Committees, Panchayat Samithis and Zilla Parishads.

There is another anomaly under Section 37 of the Act and that is the moment the Chairman of the Zilla Parishad is elected, he vacates his office as Samithi President, but nevertheless remains as a Member of the Samithi and Zilla Parishad. But if a Sar Panch of the Gram Panchayat is elected to the Zilla Parishad, he does not vacate that office. The entire concept of decentralisation is that the Gram Panchayat has to be nursed into a self-governing unit. If the Sar Panch of gram panchayat is elevated through the Panchayat Samithi to the position of Chairmanship then it would be quite obnoxious for that person to serve as Gram Panchavat President as well as Chairman of the Zilla Parishad There was a provision in the Hyderabad District Board Act to the effect that the moment the Chairman, of a Gram Panchayat was elected as President of a District Board he could remain as a Member of the Gram Panchayat.

(శ్రీ ఎన్. జగన్నాధం (నరసన్నపేట) — అధ్యక్షా, జిల్లాపరిషత్, పంచాయితీ సమితులు, అధికార వికేంద్రీకరణ అని చట్టంలో pass చేసినారు. కాని ఈ అధికార వికేంద్రీకరణ ఎంతవరకు అమలు జరుగుతున్నది అంటే— అది చెప్పుకోవడమే చాల శోచనీయమని మనవిచేస్తున్నాను. సమితులు జిల్లా పరిషత్‌లు స్వతంత్రించి ఏవైనా పనులు చేసుకోడానికి అవకాశం లేకుండా ఉన్నది. ఆ details అన్నీ చెప్పడానికి time చాలకుండా ఉన్నది కనుక ఒకటి రెండు విషయాలు చెప్పి ముగిస్తాను. ఒక్కొక్క పద్దుక్రింద వెయ్యి రూపాయలు 10 వేల రూపాయలు allot చేయడం జరిగింది. ఏ పద్దుక్రిందనైన డబ్బు ఖర్చుకాకపోతే మరొక పద్దుక్రింద ఖర్చుచేయడానికి, గవర్నమెంటు permission ఉంటే నేగాని divert చేయడానికి వీలులేదని ఉన్నది. అలాంటప్పుడు అధికార వికేంద్రీకరణ ఎంతవరకు పనిచేస్తుంది? Funds divert చేయడానికి సమితి తీర్మానం పెట్టుకున్నప్పుడు, గవర్నమెంటు permission అక్కరలేకుండా ఖర్చుపెట్టుకోడానికి అవకాశం యివ్వవలెనని మనవిచేస్తున్నాను. స్థానిక పరిస్థితులనుబట్టి కొన్ని కొన్ని సందర్భాలలో untrained teachers ను వేయడం జరుగుతుంది. Trained teachers తగినంతమంది లేకపోవడంవల్లనో, లేక School final pass అయిన తరువాత 4 సంవత్సరములు, 5 సంవత్సరములు ఉద్యోగం లేకుండా తిరుగుతూ ఉంటేటప్పుడు కనికరించి వారినివేయడం జరుగుతుంది. untrained teachers ను వేసిన తరువాత, D. E. O. Exemption యిస్తే నేగాని వారికి జీతం pay చేయడానికి వీలులేకుండా ఉన్నది. ఏదో కారణంచేత appoint చేసేటప్పుడు D. E. O. గారి exemption కావాలని అంటే అధికార వికేంద్రీకరణ ఎంత వరకు పనిచేస్తున్నదో ఆలోచించాలి Primary Health Centres ఉన్నాయి. అక్కడ మందులులేవు. Madras Medical Stores నుంచి మందులు కొనవలెనని

ఉన్నది. ఇంచుమించు 6 మాసాలు అయింది. 9 వేల రూపాయలు నరసన్నపేట పంచాయితీసమితినుంచి deposit చేసి ఉన్నాము. మందులు ఉన్నాయి, లేవు అనే జవాబు ఈనాటికికూడ రాలేదు. స్థానిక పరిస్థితులనుబట్టి మందులు లేకపోతే ఆస్పత్రులలో పనిచేయడం చాల కష్టంగా ఉన్నది. సమితులు వచ్చినతరువాత డబ్బు అయితే ఉన్నదిగాని, మందులు దొరకకుండా ఉన్నాయని విమర్శలు చాల ఎక్కువగా ఉన్నాయి. ఏవో quotations call for చేసి అవసరాలనుబట్టి మందులు కొనుక్కోడానికి అవకాశం ఉంచేతప్ప, Madras Stores నుంచి వచ్చేవరకు వేచి ఉండడం కష్టంగా ఉంటుంది అది మంత్రిగారు ఆలోచించవలెనని మనవి చేస్తున్నాను. ఇప్పుడు బిల్లులో president election కాకముందు Co-option of members కు provision ఉన్నది. దీనివల్ల చాల యిబ్బంది కలుగుతుందని మనవి చేస్తున్నాను. Co-option of members ఉండకూడదని కాదు. ఎక్కడెక్కడైతే representation ఉండదో అక్కడ repesentation కావాలని పెట్టినటువంటి provision అది. President election కు ముందు పెట్టేదానికంటె president election అయిన తరువాత Selction of Co-opted Member's పెట్టుకుంటే బాగుంటుందేమోనని మనవిచేస్తున్నాను President election అయిపోయిన తరువాత అయితే women కు గాని, Harijans కు గాని, Schedule tribes కు గాని ఏవిధంగా representation ఉండాలో చూచుకొని తనయిష్టంవచ్చినవారిని nominate చేసుకోడానికి వీలుఉంటుంది. ఈ elections ఏవిధంగా జరుగుతున్నాయో మంత్రిగారికి తెలుసు క్రిందటిదఫా planning ను గురించి వారు చెప్పినప్పుడు ఒక్కొక్క president కొన్నివేల రూపాయలు ఈ election క్రింద ఖర్చుపెడుతున్నారని వారే అన్నారు. Co-option ఒకసారి, president election ఒకసారి అంటే రెండుసార్లు president, election face చేయవలసివస్తుంది. అందుచేత president election ముందుగాజరిపి తరువాత co-option of members జరిపితే చాల బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఒక member మూడుసార్లు రాకుండా cease అయితే restoration వీలులేదని provision ఉన్నది. శ్రీ వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు యిది చాల యిబ్బంది అయిన provision ముందు ప్రజలచేత ఎన్నుకోబడతాడు ఏవో కారణాలచేత రాకపోవడంవల్ల membership cease అయిపోవడం అంత మంచివని కాదు. Cease అయిపోవడానికి ముందు leave apply చేస్తే, leave apply చేయనవసరంలేదు అంటున్నారు. Leave apply చేయవలసిన అవసరంలేనప్పుడు, restoration కు అవకాశం లేనప్పుడు ఆ member పరిస్థితి ఏమిటి? మళ్ళీ ఎన్నికలు జరిపినట్లయితే కొన్ని కొన్ని అవకాశాలనుబట్టి ఆయనే ఎన్నికకావడం జరుగుతూ ఉంటుంది. అతనికి ఏదైన penalty వేయాలని ఉద్దేశ్యం ఉన్నట్లయితే 3 సార్లు meeting కు రాకుండా cease అయిపోతే మళ్ళీ ఎన్నికకావడానికి, ఎన్నికలలో నిలబడడానికి వీలులేదు అని penal provision పెట్టడం చాలమంచిది. Meeting లకు హాజరుకావాలి, శ్రద్ధతీసుకోవాలి, పనిచేయాలనే ఉద్దేశ్యంతో పెట్టిన provision అది. Restoration అక్కరలేదు అనుకుంటే ఆవిధంగా పెట్టడం మంచిదేమోనని మంత్రిగారిదృష్టికి

తీసుకువస్తున్నాను No confidence motion కు provision ఉన్నది. President election అయిన తరువాత 6 మాసాలనరకు No confidence motion తీసుకురావడానికి వీలులేదని 6 మాసాలు అయినతరువాత కావలసివస్తే No confidence motion తీసుకురావచ్చునని ఉన్నది 6 మాసాలు చాల తక్కువ వ్యవధి అనుకుంటాను. ఒకసారి No confidence motion fail అయి పోతే అతను ఉన్న term అంతా మళ్ళీ No confidence motion రాకుండా ఉంచేటట్లుచేస్తే మంచిదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. అతనిమీద ఒకసారి No confidence motion fail అయినదని, కొంచెం నిరంకుశత్వంగా ప్రవర్తిస్తాడేమోననే ఉద్దేశ్యంఉంటే ఉండవచ్చు. Government ఒక provision పెట్టుకున్నది. ఆ provision 99 against గా పోయినా, నిరంకుశత్వంగా పోయినా తీసివేయడానికి తగిన అవకాశం గవర్న్ మెంటు చట్టంలో పెట్టుకున్నారు కనుక కనీసం ఒకసారి No confidence motion fail అయిన తరువాత రెండోసారి పెట్టకుండా ఉండడం మంచిదేమో! No confidence motion కు వ్యవధి 6 మాసాలు అని కాకుండా సంవత్సరం అని పెడితే బాగుంటుందేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. Standing committees కు ప్రతి సంవత్సరం ఎన్నిక జరిగితే బాగా ఉంటుందేమోనని మంత్రి గారు ఒక క్రొత్త amendment తీసుకు వస్తున్నారు. అది సబబుగా లేదనుకుంటున్నాను Standing committees మొట్ట మొదట అనుభవం సంపాదించడమే చాల కష్టమైపోతుంది. అటువంటప్పుడు సంవత్సరం అయిన తరువాత రెండో సంవత్సరం standing committee ఎన్నిక జరిపితే మళ్ళీ క్రొత్త సభ్యులు రావడం, వారు అనుభవం సంపాదించేటప్పటికి మళ్ళీ ఎన్నికలు రావడం జరుగుతుంది. మూడు సంవత్సరాలు period చాలదని 5 సంవత్సరాలు చేస్తున్నాము. అటువంటప్పుడు standing committees ను సంవత్సరం సంవత్సరం మార్చినట్లైతే తగిన అనుభవం సంపాదించలేకుండా ఉంటారు. అందుచేత 5 సంవత్సరాలు standing committees కి ఎన్నికలేకుండా ఉంటే బాగా ఉంటుందేమోనని మనవిచేస్తున్నాను.

కొన్ని సమితులలో నిరంకుశత్వం అధికంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో ఒక సమితిలో standing committee ఎన్నిక అయిన తరువాత ఆ standing committee ని రద్దుచేస్తూ notice యిచ్చి, మళ్ళీ standing committee ఎన్నిక పెట్టినది. మొట్టమొదట standing committee లో ఎన్నికైన members, ప్రభుత్వానికి ప్రాణి యించుమించుగా 8 సంవత్సరాలు కావస్తున్నది. Statutory rules ప్రకారం ఒకసారి standing committee ఎన్నిక జరిగితే అది రద్దు చేయడానికి President కు ఎట్టి అధికారం లేదు. అలాంటిది అతను అధికారం దుర్వినియోగం పరచి standing committees ను రద్దు చేస్తూ notice పంపించి, re-election పెట్టి standing committees లో తన యిష్టంవచ్చిన వారిని తీసుకువచ్చాడు. అది ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే

President కు explanation call for చేస్తూ యింతవరకు తగిన చర్య తీసుకోక పోవడం చాల శోచనీయమైన విషయం. ఇది మందసా సమితిలో జరిగినది. ఇంతవరకు దానిపైన చర్య తీసుకోలేదు. వారు పెట్టిన petition ఏమైనది? 5 సంవత్సరాలు extension చేయకపోతే ఈ 3 సంవత్సరాలతో term అయి పోయింది. Standing committees కు యిటువంటి అన్యాయం జరిగినప్పుడు ఇంతవరకు ప్రభుత్వం దానిపై చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటో నాకు అర్థం కాలేదు.

* శ్రీ జె. వెంగళరావు (వేమ్‌సూర్)·— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన Amending Bill ను నేను బలపరుస్తున్నాను దానిలో పెద్దగా చర్చించ వలసిన విషయాలు కూడ లేవు. ఈ Amending Bill పెట్టక పూర్వమే మంత్రి గారు consultative committee లో, యితర సమావేశాలలో చర్చించారు. చర్చించిన దాని మీదే యిది ప్రవేశపెట్టారు. దీనిలో క్రొత్త విషయం ఒక్కటి మాత్రమే ఉన్నది. మిగతా అన్నీ ఈ రెండున్నర సంవత్సరాలలో వచ్చిన practical difficulties ను, legal difficulties ను దృష్టిలో పెట్టుకొని తెచ్చిన amendments తప్ప క్రొత్తగా వచ్చినవి ఏమీ లేవు. ఆ కొత్త విషయం మూడు సంవత్సరాల కాలాన్ని అయిదు సంవత్సరాలకు పెంచడం మాత్రమే. అంతకంటే ఏమీ లేదు దీని విషయములో ఏ రాజకీయ పార్టీ కూడ వ్యతిరేకిస్తున్నట్లుగాలేదు. అందరూ ఏకీభావంతో వున్నట్లుగా చర్చలవల్ల తెలుస్తున్నది. తరువాత ముఖ్యమైన విషయం—స్టాండింగ్ కమిటీలకు ఎన్నికలు ప్రతి సంవత్సరం జరగాలా; లేదా? అనేది. జరగాలని ఇందులోవుంది. ప్రస్తుతం దీనిలో కొంత రక్షణ కల్పిస్తున్నారు ఇది 1964 జులై తేది తరువాత అమలులోనికి వస్తుందన్నారు. ఇదివరకు ఎన్నిక లైనవాటికి ప్రమాదమేమీలేదని హామీ కూడ యివ్వబడింది దీనివలన కొంత మంచి జరుగుతుందని నేను అను కుంటున్నాను. ఎందుకంటే—సభ్యులు ఎప్పుడూ ఒకచోటనేపడివుండకుండా, వివిధ స్టాండింగ్ కమిటీలలోవుండి తమ అనుభవాన్ని వివిధ రంగాలలో వుపయో గించడానికి అవకాశముంటుంది వివిధ రంగాలలోని విషయాలను ఎప్పటి కప్పుడు తెలుసుకొనడానికి కూడ అవకాశముంటుంది. ఇంకొక విషయం కూడ ఇందులో యిమిడి వున్నది. మీటింగులకు గనుక రాకపోయినట్లయితే వారి సభ్యత్వం సీజ్ అయిపోతుందా? అవకూడదని వుంది. మా అనుభవం ప్రకారం యీ విధమైన భయం వుండడం అవసరంగా కనిపిస్తున్నది అసలు ఎప్పుడూ కోరం వుండడంలేదు అనేకసార్లు కోరం లేక బిజినెస్ ఆగిపోవలసి వస్తున్నది. అందుచేత ఇది తప్పకుండా వుండాలని నా అనుభవముతో చెబుతున్నాను. నిజంగా, ఇంటరెస్టు లేనివారు యింక యిందులలోవుండి దేనికి? అలంకారానికా యిది? కా— కూస్తో పని చేయడానికేగద వారిని ఎన్నుకొనేది. ఇది వుండడం అవసర మని నేను మరొకసారి చెబుతున్నాను ఇంకొక విషయము కూడ యిందులో చేర్చితే బాగుండేది. ఎందువలన చేర్చలేదో నాకు తెలియదు. ఎం. ఎల్. ఏస్.

ఎం. ఎల్. సీస్, పార్లమెంటు మెంబర్సు, రాజ్యసభ మెంబర్సు నాన్ సమితి నుండి మళ్లీ సమితికి ఎలెక్టు అయితే వారి మెంబర్‌షిప్ సీట్ అవుతుందా; లేదా అనేది కాంట్రొవర్షియల్ ఇస్యూ గా వుంది దానికి సంబంధించిన సవరణలు యిందులో ఏమీలేవు ఎందువలన తీసుకురాలేదో నాకు అర్థంకావడంలేదు. కాసేపు ప్లానింగ్ డిపార్టుమెంటువారిని, లీగల్ డిపార్టుమెంటును అడిగితే 'ఒకదానిలో అవుతుందని' ఒక దానిలో కాదని అంటున్నారు. ఈ కాంట్రొవర్షియల్‌గా వున్న విషయాన్ని క్లియర్ చేయడం అవసరం. దీనికి సంబంధించి కొన్ని కేసులు కోర్టువరకు వెళ్లాయి. మన ప్లానింగ్ డిపార్టుమెంటు వారు దీనిని ఇందులో ఎందుకు చేర్చలేదో నాకు అర్థం కావడంలేదు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. దీనిని సవరించడం అవసరం ఇంక బిల్లుకు సంబంధంలేని విషయాలు కొన్ని చెప్పారు. సెలెక్షన్ కమిటీస్ గూర్చి చెప్పారు. అన్యాయంచేసే వారువుంటే ఎక్కడ వున్నా ఏ రూపంలోనైనా చేయడానికి ప్రయత్నిస్తారు. అయితే బిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు తక్కువ, కొద్ది కాలపు, అనుభవముపొందినప్పటికి, చాల తక్కువ తప్పులతో పనిచేస్తున్నవని నేను మనవిజేస్తున్నాను. ఈ సవరణ కూడ ప్రాక్టికల్‌గా చాల ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను. దినం దినం ఎదుర్కొనవలసివచ్చే కొన్ని ఇబ్బందులను యిది తొలగిస్తుందని గమనిస్తున్నాను. అవసరమైనప్పుడు ఆరు నెలలు పొడిగించే అధికారం ప్రభుత్వానికి వుండాలి. అది అవసరం కూడ. ఆ విధంగా వుండితీరాలని మనవిజేస్తున్నాను. ఇంకా కొన్ని పార్టిక్యులర్ డిఫికల్టీస్ వున్నాయి వాటి విషయంలో కూడ సవరణలు తీసుకు వస్తే బాగుంటుంది. ఈ సందర్భములో యింతకంటే అధికంగా చర్చించవలసిన అవసరంలేదు. ఈ బిల్లు సెలెక్టు కమిటీముందుకు వెడుతుంది. ఇందాక వారు చెప్పినట్లుగా "shall approve" అని గాని "shall approve with modifications" అనిగాని ఆ వర్డింగ్ అక్కడ సరిచేసుకొనడానికి వీలు వుంటుంది. ఈ విషయాన్ని అప్పుడు ఆలోచించుకొనవచ్చునని మనవి జేస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ — శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య గారూ మీ ఉపన్యాసాన్ని అయిదు నిముషాల్లో పూర్తిచేయండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, సమయం తక్కువగా వున్నదనే విషయం నాకు తెలుసు. అయితే అయిదు నిముషాల్లో పూర్తిచేయమంటే మాత్రం ఊరికే వేలుముద్ర వేయడంవలె అవుతుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ — సెలెక్టు కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత మీరు ఎంత సేపయినా మాట్లాడవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అప్పుడేమంటారో తెలుసాండి. సెలెక్టు కమిటీలో అన్ని విషయాలూ చర్చించడం అయిపోయింది యిప్పుడు మళ్లీ చర్చించ వలసిన అవసరం లేదు మీరు అప్రూవ్ చేయవచ్చు అంటారు. ఇది టి బి పేషెంటు లాగా తయారైంది 'లోపలకు వచ్చేంతవరకు నువ్వు సర్వైవ్ అవుతావు' అంటారు. లోపలకు వచ్చాక చచ్చిపోతాడు. ఆ తరువాత ఏమీ వుండదు, పూడ్చిపెట్టడం తప్ప. అదే విధంగా అభిప్రాయాలు కూడ ఆతరువాత తయారవుతాయి. వికేంద్రీకరణ వచ్చినతరువాత మీ ఆఫీసియల్స్ విషయం చాలా కష్టంగా తయారైందండి. మీకు మనవిచేస్తాను - వికేంద్రీకరణలో జరుగుతున్న కొన్ని విషయాలు. నాన్-బ్లాక్ ఏరియాస్ జిల్లాపరిషత్తులలో క్రిందకు వెళ్లినప్పుడు వారి అధికారాన్ని వుపయోగించి, మొన్న ఎల్వన్‌లో జరిగినవాటిని గుర్తు పెట్టుకుని అక్కడవున్న టీచర్సు అందరినీ నూరు, నూటయాభైమైళ్ల, దూరంవరకు ట్రాన్స్‌ఫర్ చేసి వేశారు ఇప్పుడు బ్లాక్సు ఏర్పడినప్పటికి వారిని తిరిగి స్వస్థానము లకు తీసుకురావడంలేదు. ఇది చాలా అన్యాయమైన విషయం. దీనిపై ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోవడం లేదు నేను ఇంతకుముందు ఎన్నోసార్లు యీవిషయాన్ని చెప్పాను బహుశః నేచెప్పడం గోడలకి అవుతున్నదేమో అనుకుంటాను. మూడు సంవత్సరాలకు యింకా యీ కాలపరిమితిని పెంచడాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. స్టాండింగ్ కమిటీల సమావేశాలకు సభ్యులు ఎంగుకు రావడంలేదో తెలుసా? ఎక్కడయితే అపోజిషన్ స్ట్రెన్త్ ఎక్కువగా వుంటుందో అక్కడ తప్పకుండా వస్తున్నారు. అపోజిషన్ స్ట్రెన్త్ తక్కువగావున్నచోట రాకపోయినా ఫర్వాలేదులే అని రావడంలేదు. అందువలన కోరం వుండకుండా పోతున్నది. అందువలన ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్‌పై పీటిని ఏర్పాటు చేయడం అవసరమని చెబుతున్నాను. తరువాత ప్రశ్నలు వేయవచ్చునంటున్నారు. మాగుంటూరు జిల్లా పరిషత్తుగూర్చి చెబుతాను. ఇప్పటికి ఒక్క మీటింగుకూడా జరగలేదు. ఒక్క స్పెషల్ మీటింగు జరిగింది ఒక్క నిముషం కూర్చున్నారు. అంతా అయిపోయిందన్నారు. ఎన్నాళ్ల కొకసారి యీ సమావేశాలు జరగాలని వుందో మాకు తెలియడం లేదు. అసలు మేము సభ్యులం అవునా, కాదా అనే అనుమానం కూడా అప్పుడప్పుడు వస్తున్నది. మీటింగులు జరగకపోతే జరిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదా, లేదా? అని అడుగుతున్నాను. ఫండ్సు పంపకం చాలా అస్తవ్యస్తంగా వుంది. ఎప్పుడువస్తాయో, తెలియదు. జీతాలు యివ్వరు. కారణమడిగితే పైనుండి ఫండ్సురావడం లేదంటారు. పైన అడిగితే పంపించామంటారు. ఈ బాటిల్ నెక్ ఎక్కడవుందో అర్థం కావడంలేదు. ప్లానింగ్, వెల్‌ఫేర్ డిపార్టుమెంట్సులో డిస్ట్రిక్ట్‌బోర్డ్సు కలిసిపోయాయి. ఒక కెమికల్ ప్రాసెస్‌గా యిది కనబడుతున్నది. ఇందులో ఇద్దరు కొట్టుకుచస్తుంటే మధ్యవారు అనవసరంగా బాధపడవలసి వస్తున్నది తరువాత, సెలెక్షన్ కమిటీలను వేస్తున్నారు. ఉద్యోగులు 'మేము పేర్లు పంపించాము వారిని వేసుకోండి' అంటారు. దానితో అంతకుముందు నుండిఉన్న వారిని తీసివేస్తారు. ఆ పేర్లనూ లెక్కతోకి తీసుకోరు.

తిరిగి ఎక్ చేంజి నుండి తీసుకోమంటారు. ఈ లోపల పై నుండి మరొక లిస్టు వస్తుంది వారిని తీసుకోమంటారు. ఈ విధంగా ఉద్యోగులు అసలు వుంటారో, పోతారో తెలియని పరిస్థితి ఉంది. పై నుండి లిస్టు పంపిస్తున్నామని తెలియగానే ఉన్న వారిని తీసివేయడం చెంపొరరీగా అధ్యక్షులవారి అభ్యర్థులనో ఉపాధ్యక్షుల వారి అభ్యర్థులనో వేసుకోవడం జరుగుతున్నది. ఈ విధంగా ఇది సెపోటిజం విచ్చలవిడిగా పెరిగిపోవడానికి దారితీస్తున్నది. దీనివలన వికేంద్రీకరణయొక్క మూలసిద్ధాంతముయొక్క స్పిరిట్ దెబ్బ తింటున్నది. ఇంతకుముందు వెంగళరావు గారు మాట్లాడుతూ ఒక ప్రధానమైన విషయాన్ని చెప్పారు వారి పార్లమెంటు మెంబరు పిప్పు, అసెంబ్లీ మెంబరు పిప్పు, రాజ్య సభ మెంబరు పిప్ పోతుందని పెడితే బాగుంటుందేమో. వెంగళరావు గారు చెప్పినట్లు ఇష్టం వారిని ఎందుకు వేస్తారు ? అనేది కరక్టే. అంతేగాక, ఈ నాడున్న రాజకీయ వాతావరణాన్ని కూడా ఒకసారి గమనించండి. అందులో ఆయాసంస్థలలో కాంగ్రెసు వారు గనుక లేకపోతే కాంగ్రెసు వారిని తీసుకురావడానికే ఈ 'ఒక సంవత్సరం' అనేది ఇందులో పెట్టారేమో తెలియదు. అయితే ఇది నేను ఎవరికి ఆపాదించడం లేదు. దీనివలన యిబ్బందిని తొలగించడం కంటె అందువల్ల తగాదాలు పడడానికి అవకాశం వుంటుంది. ఇది సెలెక్టుకమిటీకి పోతుంది అంటున్నారు. రేపు మళ్లీ తెచ్చి ఒప్పుకోమంటారు. రాష్ట్రంలో decentralization లో వున్న లోపాలను సరిదిద్దడానికి యిది ప్రధానంగా వున్నది. కాని, చర్చించడానికి వీలులేకపోయినందుకు విచారపడుతున్నాను.

శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్).—అధ్యక్షా, ఈ పంచాయితీ సమితుల జిల్లా పరిషత్తుల బిల్లును బలపరుస్తున్నాను. పంచాయితీ సమితి ఎన్నికలు జరిగే టప్పుడు పంచిల అందరి ఓట్లుకూడ తీసుకోవాలనేది నా ఉద్దేశం. సర్పంచిలు మాత్రమేసమితి ప్రెసిడెంటును ఎన్నుకోవడంవల్ల కొన్నిచోట్ల సరిగా జరగడంలేదు. సర్పంచి అవ్వడానికిగాని, పంచి అవ్వడానికిగాని వతందారుగాని, కార్గుజారీగాని అయివుండడానికి వీలులేదు. పంచాయితీ సమితిలో co-option లో వతందారు రావడానికి వీలున్నది. సర్పంచి అవ్వడానికి వున్న నిబంధనలే co-option లో కూడ వుండాలి ప్రజలచే ఎన్నుకోబడేవారికి కట్టుబాట్లు వుంచినారు. వంతదార్లు co-option లో దొంగదోవన రావడానికి వీలుంటోంది. పటేల్ గాని, పట్వారీగాని వంచిగా రావడానికి వీలులేదు. Standing Committees లో రావడానికి వీలున్నది. ఇది ఒకచేత అధికారం యిచ్చి యింకొకచేత గుంజుకొన్నట్లున్నది. పంచిలకువున్న నిబంధనలే co-option లో వచ్చేవారికీ, స్టాండింగు కమిటీలలో వచ్చేవారికీ కూడ వుంచాలని చెబుతూ, నేను విరమిస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :—అధ్యక్షా, ఈబిల్లులో కొత్త విషయాలేమీలేవని చాలమంది చెప్పారు. ఈ బిల్లులో ఏ సంవత్సరాలు చేయడం తప్ప మరో కొత్త విషయం ఏమీలేదని వెంగళరావుగారు చాల స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం యిచ్చిన G. O 's day-to-day administration లో యిచ్చిన

రూల్సు, అమెండుమెంట్సు- అన్నీ ఈ బిల్లులో incorporate చేయడం జరుగు తోందన్నారు గత 3 సంవత్సరాలలో వచ్చిన అనుభవాల దృష్ట్యా ఏవిధంగా మార్చాలనే విషయం మంత్రిగారు సెలెక్టుకమిటీలో ఆలోచిస్తామని త్రోసివేశారే గాని యీబిల్లులో మాత్రం ఏమీచెప్పలేదు. ప్రజాస్వామిక వికేంద్రీకరణను భారత దేశంలో మనరాష్ట్రంలో ముందుగా ప్రవేశపెట్టాము. Indirect elections తెచ్చాము. అన్నిరాష్ట్రాలలోను మనతరువాత direct elections తీసుకువస్తూవుంటే మనం indirect electionsలో ఉన్నాము. దీనిని ఇప్పుడు మార్చడానికి అవకాశం ఉన్నదా? జిల్లాపరిషత్తు చైర్మనులతో, పంచాయతీ సమితి అధ్యక్షులతోకూడిన సమావేవంలో చర్చించామని మంత్రిగారు చెప్పారు. Direct elections వుండేలా తేవాలని మేము amendments యిచ్చాము. గత 2-3 సంవత్సరాల అనుభవం దృష్ట్యామార్పవలసినఅవసరంవున్నది. ఇదిబిల్లులోలేకపోవడంబాధకరమైనవిషయం. ఈనాడు పంచాయతీ సమితులకున్న అధికారాలేమిటి? ఎలిమెంటరీ స్కూలు టీచర్లమీద పెత్తనంతప్ప మరొకటి లేదు సిస్టమిజ్డ్‌గా వుంటుంది. మూసలో పోస్తే వచ్చినట్లుగా ఏ బాపతు ఎంతడబ్బు ఎట్లా వాడాలో పైనుంచి క్రిందికి ఉత్తరువులు వస్తాయి ఇప్పుడు ఒక కొత్తస్కూలు పెట్టాలంటే పంచాయతీ సమితికి అధికారం వుందా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. కొత్తగా ఒకస్కూలు కావాలంటే డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషనునుంచి శాంక్షను రావాలి. జిల్లా పరిషత్తుకు అధికారాలున్నాయంటారు. ఒక హైస్కూలులో ఒక క్రొత్త సెక్షను ప్రారంభించాలంటే డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి వస్తేనే ప్రారంభించగలదు. టీచర్సును అక్కడకు, యిక్కడకు మార్చడంతప్ప పంచాయతీ సమితికిగాని, జిల్లా పరిషత్తుకుగాని కొత్తగా స్కూలుగాని, ఒక సెక్షనుగాని ప్రారంభించుకొనే అవకాశం లేదు. ఇటువంటిది ప్రజాస్వామ్య విధానం అంటే ఎట్లా నమ్మాలో అర్థంకాకుండా వుంది. పంచాయతీ సమితులకు ప్రయిమరీ హెల్తు సెంటర్సుకోసం డబ్బు యిస్తున్నారు ఏ పంచాయతీ సమితి అయినా మేము బిల్డింగుమీద వేస్ట్ చేయడానికి సిద్ధంగా లేము, మాకు డాక్టర్లు కావాలి, మందులు కావాలి అంటే, సిస్టమిజ్డ్ బడ్జట్ వుంది. ఆ కోటాలప్రకారమే ఖర్చు చేయాలి అని చెబుతారు. అనేక విషయాలలో, సీడ్‌ఫారమ్స్ విషయంలో, స్టోర్సు విషయంలో—పైనించి క్రిందకు వచ్చే తాఖీదులే అమలు చేయాలి. మైనరు ఇరిగేషను పంచాయతీ సమితులకు యిచ్చామన్నారు. నిజమే, కాని యిచ్చిన అధికారం ఎంత? ఒక పంచాయతీ సమితి తన ఏరియాలో వుండే మైనరు ఇరిగేషను కార్యక్రమం తీసుకోవాలంటే జిల్లా పరిషత్తు పర్మిషను పొందాలి. పర్మిషను వస్తేనే చేయడానికి వీలుంటుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరైనా, ఏ విషయంగురించి అయినా ఔననో కాదనో చెప్పకుండా విడిచిపెట్టేస్తే యిక దాని సంగతి పట్టించుకునేవారెవ్వరూ లేరు. మా ఏరియాలో చెరువులు, కట్టడాలు వున్నాయి. మైనరు ఇరిగేషనూ లేదు, మేజరు ఇరిగేషనూ లేదు. జిల్లాపరిషత్తు వారు శాంక్షను చేసి, కలెక్టరు పంచాయతీసమితికి అప్పగిస్తేనే దానినిగురించి

ఆలోచిస్తారు. దీనిని మరింత ప్రజాస్వామికంగా ఎట్లా చేయాలో మంత్రిగారు యీ అమెండింగ బిల్లులో తెస్తారని ఆశించాము. ఎల్లనుల పిటిషన్ సెలెక్టు కమిటీలో ఆలోచిస్తామన్నారు. ఇక్కడే ఆలోచిస్తే బాగుండేది. పంచాయతీ సమితి ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయిన ప్రతిపక్ష పార్టీలకు ఒక్క సమితిలోకూడ ప్రాతినిధ్యం యివ్వలేదు. స్టాండింగు కమిటీలలో—ఒక్క ఓటుతో గెల్చిన పంచాయతీ సమితి అధ్యక్షులు చాలమంది వున్నారు. మిగిలినవారికి స్టాండింగు కమిటీలలో ఎట్టి అవకాశమూ యివ్వలేదు. గ్రామస్థాయిలో పార్టీలు వుండకూడదని, ప్రపోర్షనల్ రిప్రెజెంటేషను వుండి, ప్రజాసీ ం అంతా ఫలితాలు పొందాలని ఆదర్శం కాంగ్రెసువారుకూడ తీర్మానాలు చేశారు. కాని, ఆచరణలో కాంగ్రెసు పార్టీవారే పంచాయతీ సమితులకు అధ్యక్షులుగా సృష్టింపబడడం జరుగుతోంది పార్టీలున్నప్పుడు సృష్టించవచ్చు, కాని ప్రతిపక్షాలవారికి స్టాండింగు కమిటీలోఅయినా ప్రాతినిధ్యం యిచ్చారా అంటే లేదు. నేను కృష్ణాజిల్లాసంగతి చెప్పగలను. అక్కడ ఓడిపోయిన ప్రతిపక్షంవారికి ఒక్క స్టాండింగు కమిటీలో కూడ ప్రాతినిధ్యం యివ్వలేదు. అక్కడ వున్న పార్టీల ప్రాతినిధ్యం వాటిలో వుంటేనే అవి చక్కగా పని చేయడానికి అవకాశం వుంటుంది. పంచాయతీ సమితులలోని స్టాండింగు కమిటీలకు ఎక్కువ పవర్స్ వున్నాయి. పంచాయతీ సమితులకున్న పవర్స్ కేవలం టాకింగ్ పవర్స్ తప్ప అంతకంటే ఏమీలేదని చెబుతున్నందుకు ఉమించాలి. అక్కడ కూర్చుని ఏవో కొన్ని ప్రశ్నలు అధ్యక్షుని వేసి, లేక తమలో తాము వేసుకొని లేచిపోవడంతప్ప సరిగా చర్చించే అవకాశమే లేదు పదివేల రూపాయలవరకు శాంక్షనుచేసే అధికారం వున్నది. అంతకు మించిన పని ఏస్టాండింగు కమిటీకూడ తీసుకోదనే నేననుకుంటున్నాను. ప్రజాస్వామ్యమనే పేరుతో కొద్దిమంది చేతులలో—స్టాండింగ్ కమిటీల చేతులలో—అధికారాలు పెట్టి, వాటినితమపక్షీయులతో నింపడం జరుగుతోందేగాని అంతకంటే ఏమీలేదు ఇకపోతే బిల్లునుప్రెసిడెంటు విషయంలో కాని చైర్మన్ విషయంలోకాని శాసనసభ్యులకు ఎటువంటి సంబంధాలుండాలనే విషయంలోకాని సెలెక్టు కమిటీలో ఆలోచిస్తామని చెబుతున్నారు. అక్కడకు వాయిదా, ఎందుకు అవసరమో నాకు అర్థం కాదు. ఇందులోనే పెట్టి ఉంటే బాగుండేది, పంచాయితీ సమితి అధ్యక్షులకు బి. డి. వోలకు ఉండే relationship గురించి ఆలోచించవలసి ఉంది. బి. డి. వోలను టీచర్లను మార్చే అధికారం ఉంది. ప్రెసిడెంట్లకు మాత్రం బి. డి. వోలను మార్చే అధికారం లేదు. అప్పీలు లేదని పిల్లల మళ్ళి వెంకటేశ్వర్లు చాలా చక్కగా చెప్పారు అయితే ప్రసిడెంటును కాదని నిలబడగలిగే బి. డి. వోలు ఎవరైనా ఉన్నారా అని అడుగుతున్నాను. ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. చింతలపూడి ఖ్లాకులో బి. డి. వో, ప్రతి ఉపాధ్యాయుని దగ్గరనుంచి రు. 10 లు తీసుకుని రు. 5 లు national savings క్రింద కట్టి మిగిలిన రు 5 లు కట్టకుండా మాని వేశారు. టీచర్స్ యూనియన్ తరపున కలెక్టరు గారి దృష్టికి తెస్తే enquiry చేసి రు 5 లు తిరిగి ఇచ్చి

వేయాలని చెప్పారు. దాని ఫలితంగా, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి నందుకు కార్యదర్శిగా ఉన్న ఉపాధ్యాయుణ్ణి 7, 8 బ్లాకులు మార్చి చింతలపూడి నుంచి సముద్రం ఒడ్డుకు వేశారు. సాక్ష్యం ఇచ్చిన వారిని అరణ్యం ప్రక్క గ్రామాలకు వేశారు. వారికి ఇటువంటి అధికారం ఉండడంవల్ల అప్పీలు చేసుకునే అవకాశం లేనందువల్ల, అన్యాయాన్ని బైటపెట్టిన ఫలితంగా మరొక రూపంలో ఈ ఫలితాన్ని పొందవలసి వచ్చింది. అనేక సందర్భాలలో జరుగు తోంది. బి. డి. వో. పై Confidential sheet పంచాయితీ సమితి ప్రెసిడెంటు వ్రాస్తాడు. రివెన్యూ ఆఫీసులనుంచి కొంత మంది ఉద్యోగులను జిల్లా పరిషత్తులలోనికి తెచ్చారు. ఇదివరకు జిల్లా బోర్డులలోని staff కొంత ఉంది వారికి వీరికి అనేక వైరుధ్యాలున్నాయి. స్కేల్సులోను ప్రమోషన్లలోను అనేక తేడాలు కనపడుతున్నాయి. Smooth administration కావాలంటే services లో సమన్వయం చేయవలసి ఉంటుంది. రివెన్యూ నుంచి వచ్చిన వారికి ప్రత్యేక allowance కూడా ఇవ్వడం జరుగుతున్నదేమో, కొంత ill feelings create అవుతున్నాయి. వాటివల్ల smooth administration సాధ్యం కావడం లేదని మనవిచేస్తున్నాను

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి —అధ్యక్షా, చాలా కొద్ది సమయంలోనైనా ఎందరో గౌరవసభ్యులు మాట్లాడి చాలా విషయాలపై తమ అభిప్రాయాలు చెప్పారు. కొందరు కోపంగా, కొందరు అసంతృప్తికరంగా ఉందని చెప్పి చాలా విషయాలపై ఆలోచనలు చెప్పినా, అన్నింటిపై సమగ్రంగా చెప్పాలంటే కొద్ది సమయంలో వీలుకాదు. Day to day administrative problems గురించి కొందరు గౌరవసభ్యులు చెప్పారు. వాటినిగురించి నేను చెప్పడానికి పూనుకుంటే చాలా సమయం అవుతుంది. ఈ బిల్లుకు సంబంధించి ముఖ్య విషయాలపై మాత్రం మనవిచేసుకుని తొందరలో నా ఉపన్యాసాన్ని ముగిస్తాను. డైరక్షన్ ఎలక్షన్సుగురించి నేను మొదలే మనవిచేశాను. కాని తిరిగి గౌరవసభ్యులు చెప్పారు. ఎన్నిసార్లు సమాలోచనలు చేసినా ఇదమిద్ధంగా ఇది మంచిదనే అభిప్రాయం అందరూ చెప్పడంకాలేదు ఇందులోవుండే సాధకబాధకాలు, practical functioning లో ఉండే difficulties విషయమై చాలామంది అభిప్రాయాలు చెప్పారు. ఇప్పటి పరిస్థితులలో ఈ బిల్లులో ఇది స్పష్టంగా చెప్పడం సాధ్యం కాలేదని మొదలే మనవిచేశాను. Term ను 6 నెలలు extent చేసినందుకు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు దీర్ఘంగా వ్యాఖ్యానించారు. చాలా బాధగా కోపంగా చెప్పారు. ఆరు మాసాలు పెట్టి గవర్నమెంటు discretionary power పెట్టుకుని పార్టీ, గ్రూపు ప్రయోజనాలకొరకు చేస్తోందని బాధగా చెప్పారు. ఆరు మాసాలకొరకు చేసిన క్లాజువల్లనే ఇంత ప్రమాదం వస్తుందంటే, పంచాయితీ సమితుల సూపర్ సెషన్లూ, ప్రసిడెంటుల removals ఇదివరకు ఎన్ని జరిగాయని చూచుకుంటే, మొత్తం రాష్ట్ర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకుని, గత 2½, 3 సంవత్సరాలుగా అనుభవంబట్టి ఎన్ని జరిగాయనిచూస్తే, ఏదో దుర్వినియోగపరచ

డానికి కాదని, ఏదో ప్రమాదకరమైన పరిస్థితివచ్చి అనివార్యమైనపుడు తప్ప రాజకీయ ప్రయోజనాలకొరకు ఉపయోగించేది కాదని చెప్పవచ్చును. నేనే ఎల్లప్పుడూ ఉండను, ఉండదలచుకోలేనుకూడా నేను మంత్రిగా అంతవరకు హామీ ఇస్తాను; దాని ఉద్దేశం అదిమాత్రంకాదు, ఏ ప్రభుత్వంవచ్చినా, ఎవరు మంత్రులుగా ఉన్నా, ఆరు మాసాలకు దుర్వినియోగంచేసుకుని ఎన్నికలు జరుపకుండా ఏదైనా బండబారిన ప్రభుత్వం ఉండవచ్చును. కాని దానివల్ల ఏ ప్రమాదం లేదని మనవిచేస్తున్నాను. Elections to the standing committees for every year పెట్టడం ప్రమాదమని చెప్పారు. నేను. మొదలేమనవిచేశాను ఒకసారి standing committee కి ఎన్నిక అయిన తరువాత వారే ఉండిపోతారు, దానివల్ల చిక్కు వస్తుంది. fresh eliments కు enthuseasm ఉన్నవారికి chance లేకుండా పోతుందనే బాధతో పెట్టాం కాని సిమ్మా జగన్నాధంగారు, వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు ఏదో ప్రమాదం ఉంచని కొంప మునుగుతుంచని కాదని మనవి చేస్తున్నాను. అనుభవం సంపాదించిన వారిని తీసిపారవేద్దామని కాదు. Re-election పెడితే మొదటిసారి వచ్చినవారినందరిని తీసి పారేయాలని లేదు. It is not necessary. తొమ్మిదిమంది సభ్యులుంటే వారిలో అయిదుగురు interest తీసుకుంటే మిగతావారు తీసుకోకపోవచ్చు. అందుకు అనేక కారణాలుండవచ్చు. Temperamental గా కాని physical గా కాని ఇబ్బందులుండవచ్చును. అందువల్ల, ఉంటున్నవారిని బాగా పని చేస్తున్నవారిని ఊడపెరకాలనే ఉద్దేశం ఇందులో లేదు. ఆ విధంగా ఆలోచనచేస్తే న్యాయంకాదు. ఒక healthy, new element ను ఆకర్షించి పని చేసుకోడానికి ఇది అవసరమని అనుకొన్నాము, విశ్వేశ్వరరావుగారు ఈ స్టాండింగ్ కమిటీలలో ప్రతిపక్షాలవారికి chance లేకుండా పోతోంది అని ఉదాహరణగా కృష్ణా జిల్లాను పేర్కొన్నారు. జిల్లా పరిషత్తులో opposition వారికి స్థానం ఉందికాని పంచాయితీ సమితులలోని స్టాండింగ్ కమిటీలలో వ్యతిరేకించినవారికి chance లేదని చెప్పారు. పంచాయితీ సమితులలో ఈ విధంగా జరగడానికి, అందులో కృష్ణాజిల్లావంటి జిల్లాలలో, ఆస్కారంలేదేమో అనిపిస్తుంది. వారు చెప్పింది correct కాదని నేను అనడం లేదు కృష్ణాజిల్లావంటిచోట ఒక్కొక్క స్టాండింగ్ కమిటీలో కంటె ఏ పంచాయితీ సమితి సభ్యుడు మెంబరు కాకూడదన్నపుడు అందరికి chance దొరుకుతుందనే నేను presume చేస్తున్నాను. అయినా కృష్ణాజిల్లాలో position ఎట్లాఉందో examine చేయిస్తాను. బడ్జెటు విషయంలో the zilla Parishad shall pass అన్నారు నేను వ్యాఖ్యానం చేయడానికి legal పండితుణ్ణి కాను. Shall pass అన్నపుడు అవసరమైన modification చేసే అవకాశం కూడా ఉందనే అర్థంచేసుకుంటున్నాను. అంతేకాని కలెక్టరు చెప్పినది కళ్లు మూసుకుని అంగీకరించాలనికాదు. 'Shall' పదంలో అటువంటిది imply అయి వుందనే అనుకుంటాను. కలెక్టరు కొన్ని మార్పులు జిల్లాపరిషత్తుముందు పెడతాడు. జిల్లాపరిషత్తు కళ్లుమూసుకుని pass చేయనక్కరలేదు. అవసరమైన

మైన మార్పులు చేసే అధికారం ఉంటుంది. సంతృప్తికరంగా పరిస్థితిని meet చేయకపోతే change చేయడానికి వీలుంటుంది.

Mr Speaker:—The question is:

That the Andhra Pradesh Panchyat Samithis and Zilla Parishads (Amendment Bill) 1962 be read a first time.

The motion was adopted.

Dr. M. Chenna Reddy:—I beg to move:

That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment Bill) 1962 be referred to a Joint Select Committee consisting of 32 members, 24 members from this Assembly and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that the Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee

(1) Dr M Chenna Reddy, Minister for Planning and Panchayat Raj.
(2) Sri I Satyanarayana
(3) Sri Kanduru Veeranna.
(4) Sri T Veera Raghavulu
(5) Sri Kakani Venkataratnam.
(6) Sri Ch. Hanumaiah.
(7) Sri D V Ramana Reddy.
(8) Sri V. Ramaswamy Reddy
(9) Sri H Narasappa
(10) Sri K. Obula Reddy.
(11) Sri P Mahendranath.
(12) Sri A. Ramwsamy.
(13) Sri B. Ranga Reddy.
(14) Sri Vasudeva Rao
(15) Sri T. Nagi Reddy.
(16) Sri P Yethi Raja Rao.
(17) Smt. A. Kamala Devi
(18) Sri Mande Pitchaiah.
(19) Sri N. Venkataswamy.
(20) Sri P Venkata Krishna Reddy.
(21) Sri Simma Jagannadham.
(22) Sri Vavilala Gopalakrishnayya.
(23) Sri K. V Narayana Reddy.
(24) Sri L N. Sanyasi Raju.

Mr. Speaker.—Motion moved (Pause)

Mr Speaker.—The question is :

That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment, Bill, 1962 be referred to a Joint Select Committee consisting of 32 members, 24* members from this Assembly and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that the Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of the Members to be appointed by the Council to the said Joint Select Committee.

1 Dr. M Chenna Reddy, Minister for Planning and Panchayat Raj.
2 Sri I Satyanarayana.
3. Sri Kanduru Veeranna.
4. Sri T. Veera Raghavulu.
5. Sri Kakani Venkataratnam.
6. Sri Ch. Hanumaiah.
7 Sri D. V. Ramana Reddy.
8. Sri V. Ramaswamy Reddy
9. Sri H. Narasappa.
10. Sri K. Obula Reddy.
11. Sri P. Mahendranath.
12. Sri A. Ramaswamy.
13 Sri B. Ranga Reddy
14. Sri Vasudeva Rao.
15. Sri T. Nagi Reddy.
16 Sri P Yethi Raja Rao
17. Smt. A Kamala Devi.
18. Sri Manda Pitchaiah.
19. Sri N. Venkataswamy.
20. Sri P. Venkata Krishna Reddy
21. Sri Simma Jagannadham.
22. Vavilala Gopalakrishnayya.
23. Sri K.V Narayana Reddy.
24. Sri B. N. Sanyasi Raju.

The motion was adopted.

1-30 p m.

The House then adjourned till half past eight of the clock on Saturday, the 28th July 1962.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.
OFFICIAL REPORT

Forty-seventh day of the First Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 27th July, 1962.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

HOUSE RENT CONTROL CASES.

681—

*1246 Q.—*Sri A. Sarveswara Rao (Eluru)*:—*Will the hon. Minister for Revenue be pleased to state :

whether there is any proposal to entrust the work connected with the Andhra Tenancy Act and the house rent control cases to the Civil Courts as in Madras State ?

The Minister for Revenue (*Sri N. Ramachandra Reddy*)*:—*

No, Sir.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, R. D. O. లు తహశీలుదారులు ఇతర బాధ్యతలతో పాటు ఈ tenancy, rent control work ను చూడడము కష్టమని ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి —సక్రమముగా జరుగుతోందని ప్రభుత్వము భావిస్తున్నది.